LGTV
RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,240 | పేజీలు -12 | శుక్రవారం - 25 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-



## పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు నీటిని తీసుకువెళ్తుంటే... రేవంత్‌రెడ్డి సొంత జిల్లాను ఎండబెడుతున్నారు

- "ఆంధ్రాలో క్రావ్‌హాలిడే లేదు. తెలంగాణలో మాత్రమే ఉంది
- ఎల్‌నినో వల్ల కాదు... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రాష్ట్రంలో కరవు
- కాంగ్రెస్ వైఫల్యంతోనే రాష్ట్రంలో కరవు
- కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకొంటూ, కమీషన్ మేనేజ్‌మెంట్‌లో ఆరితేరింది

# విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలి

## రాష్ట్రంలో ప్రస్తుత అవసరాలకు తగినట్లు విద్యుత్ కొనుగోలు చేయాలి

- పిట్ హెడ్ (బొగ్గు గనుల పైనే విద్యుత్ కేంద్ర నిర్మాణం) కాకుండా, యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని ఎందుకు దూరంగా నిర్మించారు
- సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయి
- రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్ ఫీల్డ్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలి
- యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి అవసరమైన జీ-9 గ్రేడ్ బొగ్గు విషయంలో తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తో చర్చించాలి




దసరా లోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి అవసరమైన జీ-9 గ్రేడ్ బొగ్గు విషయంలో తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి సూచించారు. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో కలిసి ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తి స్థాయి మిగతా 2 లో

## 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- గ్లోబల్ సమిట్‌పై అంతర్జాతీయ రోడ్‌షోలు
- డిసెంబరు 7-9 తేదీల్లో గ్లోబల్ సమిట్‌కు ప్రచారం
- సదస్సు నిర్వహణ పర్యవేక్షణకు దాదాపు 10 ప్రత్యేక అధికారుల కమిటీలను ఏర్పాటు చేశాం
- సమిట్‌పై ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు డిజిటల్, సోషల్ మీడియా వేదికలను పూర్తిస్థాయిలో యోగించుకోవాలి

## వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు పేర్లు ఖరారు



- వరంగల్ విమానాశ్రయానికి 'రాణి రుద్రమ'.. ఆదిలాబాద్‌కు 'కొమరం భీం' పేర్లు!
- ప్రభుత్వ నిర్ణయానికి త్వరలో కేబినెట్ ఆమోదముద్ర
- ఎయిర్‌పోర్టుల డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి

# ఫార్మా నుంచి ఫిన్‌టెక్ వరకు.. ఢిల్లీలో నారా లోకేశ్ పెట్టుబడుల వేట

## ఏపీలో పెట్టుబడుల కోసం ఢిల్లీలో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు

- కాకినాడలో గ్రీన్ అమ్మోనియా కేంద్రం ఏర్పాటుకు యూరాకు ఆహ్వానం
- విశాఖలో టెక్నాలజీ, ఇంజనీరింగ్ సెంటర్ల ఏర్పాటుకు సిస్కో, శాప్‌లకు విజ్ఞప్తి
- తిరుపతిలో ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ తయారీ పార్క్ ఏర్పాటు చేయాలని వివోకు సూచన
- వైద్య పరికరాలు, ఆగ్రో కెమికల్ యూనిట్ల ఏర్పాటుకు అబాట్, గోద్రెజ్‌లకు ప్రతిపాదనలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన వ్యవసాయం, ఆగ్రో కెమికల్స్, ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, మౌలిక సదుపాయాల రంగాలకు చెందిన పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు మిగతా 2 లో

# భారీ వర్షాలు.. జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసిన చంద్రబాబు

## డిసెంబరు 7-9 తేదీల్లో గ్లోబల్ సమిట్‌కు ప్రచారం

- వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు ఏ అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదన్న చంద్రబాబు
- లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం
- ఆహారం, మంచినీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్న సీఎం



అమరావతి: ఏపీలో తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన అత్యవసర మిగతా 2 లో

## విశాఖను ముంచెత్తిన భారీ వర్షం.. 24 సెం.మీ. వర్షపాతం



- కళింగపట్నం వద్ద తీరందాటిన వాయుగుండం
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో దంచికొడుతున్న వర్షాలు
- విశాఖలో ప్రధాన రహదారుల జలమయం



## కాకినాడ జిల్లాలో కుండపోత వర్షాలు.. అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

- కాకినాడ జిల్లాలో భారీ వర్షాలపై కలెక్టర్‌తో ఫోన్‌లో సమీక్షించిన పవన్ కల్యాణ్
- వర్షాలు తగ్గే వరకు యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- జిల్లాలో 1,885 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా
- పిఠాపురం సుద్దగడ్డ వాగు, ఉప్పాడ తీర ప్రాంత పరిస్థితిపై ప్రత్యేకంగా ఆరా
- నష్టపోయిన వారికి తక్షణం పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచన

## ఉపాధ్యాయులపై దాడి చేసిన వారితో జగన్.. మీరెవరి వైపు?: లోకేశ్



- టీచర్లపై దాడి చేసిన వారు జగన్‌తో ఉన్నారన్న లోకేశ్
- నిందితుల ఫోటోలను సోషల్ మీడియాలో విడుదల చేసిన మంత్రి
- పలువురు రౌడీషీటర్ల పేర్లు బహిర్గతం
- తాను టీచర్ల వైపు, జగన్ రౌడీల వైపు అని వ్యాఖ్య



## స్థానిక సంస్థల ఎన్నికలు.. అభ్యర్థుల ఎంపికపై జగన్ కీలక సూచనలు

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిగా సిద్ధం కావాలన్న జగన్

ఎన్నికలపై పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

ప్రజాదరణ కలిగిన మంచి అభ్యర్థులను గుర్తించాలని ఆదేశం

## బెంగాల్‌పై గౌతమ్ అదానీ వరాల జల్లు.. లక్ష కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు

### బెంగాల్‌ను తమ కర్మభూమిగా భావిస్తున్నట్లు అదానీ వ్యాఖ్య

- 2035 నాటికి వివిధ రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ వెల్లడి
- కోల్‌కతా సమీపంలో రూ. 4,000 కోట్లతో 'అదానీ ఆరోగ్య మందిర్' ఆసుపత్రికి శంకుస్థాపన
- ఆసుపత్రిలో 50% పడకలు పేదలకు కేటాయించి ఉచిత వైద్యం అందిస్తామని హామీ




ఢిల్లీ: ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. 2035 నాటికి రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టనున్నట్టు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ గురువారం ప్రకటించారు. ప్రధానంగా మౌలిక వసతుల మిగతా 2 లో

### బెంగాల్‌పై గౌతమ్ అదానీ వరాల జల్లు..
## లక్ష కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు

ఢిల్లీ: ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. 2035 నాటికి రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ గురువారం ప్రకటించారు. ప్రధానంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఈ పెట్టుబడులు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కోల్‌కతా సమీపంలోని న్యూ టౌన్‌లో 2,000 పడకల సామర్థ్యంతో నిర్మించ తలపెట్టిన 'అదానీ ఆరోగ్య మందిర్' ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమంలో గౌతమ్ అదానీ ఈ కీలక ప్రకటన చేశారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి హాజరయ్యారు. రాష్ట్రంలో అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ అదానీ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌ను తూర్పు భారతదేశంలో తమ 'కర్మభూమి'గా అభివర్ణించారు. ఈ రాష్ట్రాన్ని కేవలం ఒక పెట్టుబడి కేంద్రంగానే కాకుండా, తాము సేవ చేయాలనుకుంటున్న, భాగం కావాలనుకుంటున్న ప్రదేశంగా చూస్తున్నామని అన్నారు. పోర్టులు, లాజిస్టిక్స్, విద్యుత్‌ఉత్పత్తి, పంపిణీ, జాతీయ రహదారులు, రోడ్లు, వంతెనల నిర్మాణం, డేటా సెంటర్ల ఏర్పాటు వంటి కీలక రంగాల్లో ఈ లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్టు వివరించారు. ఇక 'అదానీ ఆరోగ్య మందిర్' ఆసుపత్రి ప్రాజెక్టు కోసం సుమారు రూ. 4,000 కోట్లు వెచ్చించనున్నారు. ఇది పూర్తిగా లాభాపేక్ష లేని సంస్థగా పనిచేస్తుందని అదానీ స్పష్టం చేశారు. ఆసుపత్రిలోని మొత్తం 2,000 పడకల్లో 50 శాతం, అంటే 1,000 పడకలను ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోసం కేటాయిస్తామని, వారికి పూర్తిగా ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇదే ప్రాంగణంలో ఒక మెడికల్ కాలేజీ, రీసెర్చ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయాలనే ప్రణాళిక ఉందని ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయం రాష్ట్ర ఆరోగ్య రంగంలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

### అభివృద్ధి ఒక మానవ హక్కు..
## సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఐరాసలో భారత్

ఢిల్లీ: అభివృద్ధి అనేది ప్రతి మనిషికి ఉన్న విడదీయరాని మానవ హక్కు అని, దాన్ని సాధించేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఐక్యరాజ్యసమితి (ఐరాస) వేదికగా భారత్ మరోసారి స్పష్టం చేసింది. సమ్మిళిత అభివృద్ధి, అంతర్జాతీయ సహకారం, బహుపాక్షిక సంస్కరణల పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ మేరకు 'అభివృద్ధి హక్కుపై ఒప్పందాన్ని' వీలైనంత త్వరగా ఆమోదించాలని భారత్ మద్దతు తెలిపింది. ఐరాస సర్వప్రతినిధి సభలో 'అభివృద్ధి హక్కు ప్రకటన' 40వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో భారత విదేశాంగ శాఖ కార్యదర్శి (పశ్చిమ దేశాలు) సిబి జార్జ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన భారత జాతీయ ప్రకటనను వినిపిస్తూ, దేశం వైఖరిని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ధ్రువీకరించారు. ఐక్యరాజ్యసమితి ప్రకారం.. ఈ అభివృద్ధి హక్కు అనేది ప్రతి వ్యక్తి, ప్రజలందరూ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అభివృద్ధిలో పాలుపంచుకోవడానికి, తోడ్పడటానికి, ఆ ఫలాలను ఆస్వాదించడానికి అధికారం కల్పిస్తుంది. దీని ద్వారానే అన్ని మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛలు పూర్తిగా సాకారం అవుతాయి. గత 40 ఏళ్లలో ఈ ప్రకటన స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా సుస్థిర అభివృద్ధి, పేదరిక నిర్మూలన, విద్య, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో గణనీయమైన పురోగతి నమోదైంది. కోట్లాది మంది ప్రజలు తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారు. అయినప్పటికీ, ఈ అభివృద్ధిలో చాలా అసమానతలు ఉన్నాయని, పురోగతి అందరికీ సమానంగా చేరలేదని ఐక్యరాజ్యసమితి ఒక ప్రకటనలో పేర్కొంది. అనేక దేశాలు తమ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వ్యవస్థాగత అడ్డంకులను, నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో 40వ వార్షికోత్సవం ప్రస్తుత ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి, అందరికీ మరింత సమ్మిళిత, సమానమైన భవిష్యత్తును అందించడానికి ఒక ముఖ్యమైన అవకాశమని ఐరాస అభిప్రాయపడింది.

## భారీ వర్షాలు.. జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసిన చంద్రబాబు

అమరావతి: ఏపీలో తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన అత్యవసర టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సహాయక చర్యలు, ముందస్తు ప్రాణ నష్ట నివారణ చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. వాతావరణం పూర్తిగా అనుకూలించి వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఏ ఒక్క అధికారి కూడా అశ్రద్ధ వహించకూడదని సూచించారు. జలాశయాలు, నదుల్లో పెరుగుతున్న నీటిమట్టాలను, ఇన్-ఫ్లోలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదేనని తేల్చి చెప్పారు. వరద ముంపునకు గురైన బాధితులకు నాణ్యమైన ఆహారం, మంచినీరు, అత్యవసర వైద్య సదుపాయాలు మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా, వర్షాలు తగ్గిన వెంటనే పంట నష్టంపై కచ్చితమైన అంచనాలు రూపొందించి నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకం కలిగించాలని కలెక్టర్లకు తేల్చి చెప్పారు.

## విశాఖను ముంచెత్తిన భారీ వర్షం.. 24 సెం.మీ. వర్షపాతం

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కళింగపట్నం వద్ద తీరం దాటింది. దాని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వేకువజాము నుంచి పడుతున్న వర్షాలకు విశాఖపట్నం నగరం జలదిగ్బంధంలో చిక్కుకోగా, రికార్డు స్థాయిలో 24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. విశాఖ ఎయిర్‌పోర్టు రన్‌వే పరిసరాల్లో 18 సెం.మీ, కాకినాడ, విజయనగరంలో 13 సెం.మీ, కళింగపట్నం, తునిల్లో 5 సెం.మీ మేర వర్షపాతం రికార్డయింది. విశాఖలోని ప్రధాన రహదారులు జలమయం కావడంతో ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించింది. డ్రైనేజీలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. వాయుగుండం తీరం దాటినప్పటికీ భూభాగంపై ప్రభావం కొనసాగుతుండటంతో రాగల కొన్ని గంటల్లో ఉత్తరాంధ్రలో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. జీవీఎంసీ, విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపడుతుండగా, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

## వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు పేర్లు ఖరారు

హైదరాబాద్: వరంగల్‌లోని మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లు ఖరారు చేసింది. మామునూరు ఎయిర్‌పోర్టుకు కాకతీయ రాణి రుద్రమదేవి పేరు, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఆదివాసీ యోధుడు కొమురం భీం పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఈ మేరకు ఫైలును కేబినెట్ సమావేశం ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ పేర్లపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త విమానాశ్రయాలకు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు పెట్టిన తరహాలోనే, తెలంగాణ చారిత్రక వైభవాన్ని, వీరుల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే, ఈ పేర్లను ఖరారు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ పంపనున్నారు. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అయితే, మామునూరు ఎయిర్‌పోర్టుకు సమ్మక్క-సారలమ్మ పేరు కూడా పరిశీలనలో ఉందని, దీనిపై త్వరలోనే స్పష్టత రానుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

డిజైన్లపై సీఎం అసంతృప్తి

ఇదే సమీక్షలో విమానాశ్రయాల డిజైన్లపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. అధికారులు చూపిన డిజైన్లను చూసి "ఇవి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) డిజైన్లా? లేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో చేసినవా?" అని ప్రశ్నించినట్లు తెలిసింది. విమానాశ్రయాల నిర్మాణం అద్భుతంగా, తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఉట్టిపడేలా ఉండాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎం సూచనల మేరకు అధికారులు ఇప్పుడు కొత్త డిజైన్లను సిద్ధం చేసే పనిలో పడ్డారు. త్వరలోనే తుది డిజైన్లను మళ్లీ సీఎంకు సమర్పించనున్నారు.

### ఉపాధ్యాయులపై దాడి చేసిన వారితో జగన్..
## మీరెవరి వైపు?: లోకేశ్



అమరావతి: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, రౌడీషీటర్లకు మధ్య సంబంధాలు ఉన్నాయంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన పలువురు రౌడీషీటర్లు జగన్‌తో కలిసి ఉన్న ఫొటోలను ఆయన బుధవారం రాత్రి తన 'ఎక్స్' ఖాతాలో విడుదల చేశారు. వైసీపీ నిర్వహించిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న హింసకు సంబంధించిన వీడియోలను కూడా ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు. పణుగంటి చైతన్య, ఎస్. సందీప్, ఆవుటు శ్రీనివాసరెడ్డి, బంకా అరుణ్ సహా పలువురి పేర్లను లోకేశ్ ప్రస్తావించారు. దాడికి పాల్పడిన వారు జగన్‌తో కలిసి ఉన్న చిత్రాలను ఆయన సాక్ష్యాలుగా పోస్ట్ చేశారు. జగన్ రౌడీషీటర్ల పక్షాన నిలవగా, తాను మాత్రం ఉపాధ్యాయులు, క్రీడాకారుల పక్షాన నిలబడ్డానని లోకేశ్ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల వైపు ఉండాలో, రౌడీల వైపు ఉండాలో ప్రజలే తేల్చుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## కాకినాడ జిల్లాలో కుండపోత వర్షాలు.. అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

అమరావతి: తీవ్ర వాయుగుండం ప్రభావంతో కాకినాడ జిల్లావ్యాప్తంగా కురుస్తున్న అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో, అధికార యంత్రాంగం మరో రెండు రోజుల పాటు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ఆయన జిల్లా కలెక్టర్ హరిచందన్ ప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి సమీక్ష నిర్వహించారు.గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, జలాశయాల్లో నీటి మట్టాలు, విద్యుత్, తాగునీటి సరఫరా, పంట నష్టం, మత్స్యకారుల భద్రత వంటి పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన రెండు రోజుల్లో జిల్లావ్యాప్తంగా సగటున 117.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, 15 ప్రాంతాల్లో రహదారులపై చెట్లు కూలగా వాటిని తక్షణం తొలగించామని కలెక్టర్ వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం జిల్లాలో సుమారు 1,885 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని 24 గంటలూ సమీక్షిస్తున్నామని, ప్రస్తుతం అంతా అదుపులోనే ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, వరద ముప్పు, సహాయక చర్యలపై అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. "జిల్లాలో ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆకస్మిక వరదల ముప్పు పొంచి ఉందని హెచ్చరికలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, ముంపునకు గురయ్యే గ్రామాలు, కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అవసరమైన చోట తక్షణమే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి" అని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకం కలగకుండా, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోకుండా పంపుల సహాయంతో ఎప్పటికప్పుడు డీ-వాటరింగ్ చేయాలని ఆదేశించారు. ఈదురు గాలులకు కూలిన చెట్లను వెంటనే తొలగించి, రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలన్నారు. విద్యుత్, తాగునీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని సూచించారు. ఏలేరు, తాండవ, పంపా, సుబ్బారెడ్డి సాగర్ జలాశయాల్లో నీటి మట్టాలను నిరంతరం గమనిస్తూ, అవసరమైతే దిగువ ప్రాంతాల ప్రజలను ముందస్తుగా హెచ్చరించాలని చెప్పారు. వర్షాలు తగ్గిన వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయాలని, ఆ నివేదికను ప్రభుత్వానికి పంపి రైతులకు వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఆస్తి నష్టం జరిగిన బాధితులకు కూడా తక్షణ సహాయం అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. తన నియోజకవర్గమైన పిఠాపురం పరిధిలోని సుద్దగడ్డ వాగు ముంపు ప్రాంతాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కోరారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున, ఉప్పాడ తీర ప్రాంతంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వాయుగుండం ప్రభావం పూర్తిగా తొలగిపోయే వరకు మత్స్యకారులెవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన హెచ్చరికలు అమలు చేయాలన్నారు. జిల్లాలో పరిస్థితి తిరిగి సాధారణ స్థితికి వచ్చేంత వరకు యంత్రాంగం ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి ప్రజలకు అండగా నిలవాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

### 2047 నాటికి తెలంగాణను
## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

హైదరాబాద్: డిసెంబరు 7-9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమిట్‌కు ప్రచారం కోసం తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న దేశాల్లో అంతర్జాతీయ రోడ్‌షోలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఏ దేశంలో ఏ రంగం నుంచి పెట్టుబడులు రావడానికి అవకాశాలున్నాయో అధ్యయనం చేసి, దానికనుగుణంగా రోడ్‌షోల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సచివాలయంలో గ్లోబల్ సమిట్ సన్నాహక సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ... "ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండో ప్రపంచస్థాయి సదస్సు ఇది. దీని ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేయాలి. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. సదస్సు నిర్వహణ పర్యవేక్షణకు దాదాపు 10 ప్రత్యేక అధికారుల కమిటీలను ఏర్పాటు చేశాం. ప్రతి కమిటీకి ఒక సీనియర్ అధికారి నేతృత్వం వహిస్తారు. సమిట్‌పై ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు డిజిటల్, సోషల్ మీడియా వేదికలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. వార్‌రూం ద్వారా రోజూ సాయంత్రం పనుల పురోగతిని తనిఖీ చేయాలి" అని సూచించారు. బతుకమ్మ పండగ ప్రాశస్త్యం, తెలంగాణ సంప్రదాయాలు, ఇక్కడి ప్రత్యేక వంటకాలు తెలియజేసేలా ఏర్పాట్లు ఉండాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించడానికి ఇదొక అద్భుత అవకాశమని పేర్కొన్నారు.

### పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు
## నీటిని తీసుకువెళ్తుంటే...
### రేవంత్‌రెడ్డి సొంత జిల్లాను ఎండబెడుతున్నారు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమీషన్లు తీసుకొంటూ, కమీషన్ మేనేజ్‌మెంట్‌లో ఆరితేరిందని... వాటర్ మేనేజ్‌మెంట్‌లో విఫలమైందని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. ఎల్‌నినో వల్ల కాదు... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు వచ్చిన హరీశ్‌రావు భారాస జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. "ఆంధ్రాలో క్రాప్‌హాలిడే లేదు. తెలంగాణలో మాత్రమే ఉంది. శ్రీశైలంలో 96 టీఎంసీల నీరు ఉంది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌లో రోజుకు 4 వేల క్యూసెక్కుల నీటిని తీసుకునే అవకాశం ఉన్నా.. 3 మోటార్లతో రోజుకు 8 గంటలే నడుపుతున్నారు. దీంతో 800 క్యూసెక్కుల నీరు మాత్రమే వినియోగించుకునే పరిస్థితి ఏర్పడింది. పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు 800 కి.మీ. దూరాన ఉన్న కుప్పానికి నీటిని తీసుకువెళ్తుంటే... రేవంత్‌రెడ్డి సొంత జిల్లాను ఎండబెడుతున్నారు. 365 రోజులూ దేవాదుల మోటార్లు నడిపేలా భారాస ప్రభుత్వం సమ్మక్క బ్యారేజీని కట్టింది. అక్కడా రోజుకు 8 గంటలే నీటిని ఎత్తిపోస్తున్నారు.

నల్గొండను ముంచింది ఉత్తమ్‌కుమారే..

నల్గొండను ముంచి ఆంధ్రాకు మూడో పంట కోసం పులిచింతల కట్టింది ఉత్తమ్‌కుమార్‌రెడ్డే. కృష్ణా నీటిలో 34 శాతం వాటా వినియోగించుకునే అవకాశం ఉన్నా పూర్తిస్థాయిలో వాడుకోవడం లేదు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు క్రాప్ హాలిడే ఎందుకు ఇచ్చారు? నల్గొండ, ఖమ్మం, పాలమూరు జిల్లాలకు అన్యాయం చేస్తున్నారు. ఏడాదికి 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిస్తామని అసెంబ్లీలో చెప్పి...ఇప్పటికి 2 లక్షల ఎకరాలకైనా ఇచ్చారా? పాలమూరు ఎత్తిపోతల పథకంలో భారాస ప్రభుత్వం రూ.30 వేల కోట్లు ఖర్చుచేసి నార్లాపూర్, ఏదుల, కర్వెన, వట్టెం రిజర్వాయర్లను కట్టింది. ప్యాకేజీ-3లో సున్నపుతండా నుంచి తెల్లరాళ్లపల్లి వరకు ఉండే కాలువలో మిగిలిన 33 లక్షల క్యూబిక్ మీటర్ల పనిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేయలేదు. దీంతో రిజర్వాయర్లలో నీటిని నింపే పరిస్థితి లేకపోయింది" అని హరీశ్‌రావు వివరించారు. మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్: దసరా లోపు యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి అవసరమైన జీ-9 గ్రేడ్ బొగ్గు విషయంలో తక్షణమే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తో చర్చించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి సూచించారు. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో కలిసి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. యాదాద్రి థర్మల్ కేంద్రంలో పూర్తి స్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడంపై ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి జీ-9 గ్రేడ్ బొగ్గు అవసరమని అధికారులు వివరించారు. సింగరేణిలో జీ 9 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని, సమీప భవిష్యత్తులోనూ సింగరేణి నుంచి జీ 9 బొగ్గు ఉత్పత్తి అయ్యే అవకాశం లేదని అధికారులు తెలిపారు. జీ- 9 గ్రేడ్ బొగ్గు లభ్యత లేనప్పుడు ఆ సాంకేతికతపై ఆధారపడిన యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం ఎలా నిర్మించారని ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం గారు అధికారులను ప్రశ్నించారు. పిట్ హెడ్ (బొగ్గు గనుల పైనే విద్యుత్ కేంద్ర నిర్మాణం) కాకుండా, యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని ఎందుకు దూరంగా నిర్మించారని అడిగారు. ఈ కేంద్రానికి బొగ్గు సరఫరా చేయడం వల్ల రాష్ట్రంపై పడే అదనపు భారం ఎంత అని అధికారులను ప్రశ్నించారు. అప్పట్లో రాజకీయ కారణాలతోనే పిట్ హెడ్‌పై కాకుండా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం దూరంగా నిర్మించారని అధికారులు తెలిపారు. యాదాద్రికి బొగ్గు సరఫరాతో తెలంగాణ రాష్ట్రంపై రూ. 40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని చెప్పారు. సింగరేణి నుంచి జీ-9 గ్రేడ్ బొగ్గుకు ఉన్న అవకాశాలపై ముఖ్యమంత్రి గారు ఆరా తీశారు. గత ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడంతో జీ-9 గ్రేడ్ బొగ్గును సింగరేణి నుంచి సరఫరా చేయలేదని అధికారులు వివరణ ఇచ్చారు. సింగరేణిలో ఇప్పటికే 14 బొగ్గు బ్లాకులు మూతపడ్డాయని సమావేశంలో అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా మహానది కోల్ ఫీల్డ్స్, కోల్ ఇండియా నుంచి బొగ్గు కొనుగోలుకు చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఎత్తిపోతల పథకాల పంపులకు విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని సమావేశంలో ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. అన్ని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రోంలో ప్రస్తుత అవసరాలకు తగినట్లు విద్యుత్ కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి గారు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు కె. రామకృష్ణారావు గారితో పాటు ఇంధన శాఖ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సింగరేణి కాలరీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికలు.. అభ్యర్థుల ఎంపికపై జగన్ కీలక సూచనలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ శ్రేణులు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన రాబోయే ఎన్నికల కార్యాచరణపై విస్తృతంగా చర్చించి నేతలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలైనంత త్వరగా ప్రజాదరణ కలిగిన మంచి అభ్యర్థులను గుర్తించాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఏకపక్షంగా కాకుండా పార్టీలోని ప్రతి ఒక్కరి అభిప్రాయాలను సేకరించి, పలు దఫాలుగా విస్తృత చర్చలు జరిపిన తర్వాతే తుది జాబితాను ఖరారు చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఎంపిక చేసే అభ్యర్థులు రాబోయే సాధారణ ఎన్నికలకు బలమైన పునాదిగా నిలుస్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రెండున్నరేళ్ల పాలనలో ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల ప్రజలకు జరుగుతున్న కష్టాలు, మోసాలను ప్రతి గడప వద్దకూ వెళ్లి వివరించాలని కేడర్‌కు సూచించారు. వైసీపీ హయాంలో అందించిన సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేస్తూనే, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో గెలిచేందుకు ప్రభుత్వం అధికార బలంతో పాటు పోలీసు వ్యవస్థను ఉపయోగిస్తూ అనేక అడ్డదారులు తొక్కుతుందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఎలాంటి కుట్రలు ఎదురైనా తట్టుకునేలా పార్టీ శ్రేణులు ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, రీజినల్ కో-ఆర్డినేటర్లు ప్రత్యామ్నాయ ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఫార్మా నుంచి ఫిన్‌టెక్ వరకు.. ఢిల్లీలో నారా లోకేశ్ పెట్టుబడుల వేట



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా, ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన వ్యవసాయం, ఆగ్రో కెమికల్స్, ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, మౌలిక సదుపాయాల రంగాలకు చెందిన పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, ఏపీలో తమ కార్యకలాపాలను విస్తరించాల్సిందిగా వారిని ఆహ్వానిస్తున్నారు. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా కేంద్రం: యారాకు లోకేశ్ ఆహ్వానం

పర్యటనలో భాగంగా, నార్వేకు చెందిన ప్రముఖ ఎరువులు, అమ్మోనియా తయారీ సంస్థ యారా ఇంటర్నేషనల్ పబ్లిక్ ఎఫైర్స్ హెడ్ వైశాలి చోప్రాతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాకినాడలో గ్రీన్-అమ్మోనియా తయారీ, ఎగుమతి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెట్ అవసరాలను తీర్చడానికి ప్రత్యేక ఎరువుల మిశ్రమం, సూక్ష్మపోషకాల ప్లాంట్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. అంతేకాకుండా, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో పంట-పోషణ సాంకేతికత, డిజిటల్ వ్యవసాయ కేంద్రాన్ని నెలకొల్పాలని కోరారు. దీనిపై వైశాలి చోప్రా స్పందిస్తూ, యారా ఇండియా ఇప్పటికే 17 రాష్ట్రాల్లో 1500 అవుట్‌లెట్ల ద్వారా 5.5 మిలియన్ల రైతులకు డిజిటల్‌గా సేవలు అందిస్తోందని తెలిపారు. యూపీలోని బాబ్రాలా కాంప్లెక్స్ ద్వారా ఏటా 1.6 మిలియన్ టన్నుల యూరియా, 0.66 మిలియన్ టన్నుల అమ్మోనియా ఉత్పత్తి చేస్తున్నామని వివరించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

గోద్రెజ్ ఆగ్రో కెమికల్ యూనిట్‌కు ఏపీ అనువైనది

ప్రముఖ పారిశ్రామిక సంస్థ గోద్రెజ్ గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామితోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. గోద్రెజ్ అనుబంధ సంస్థ అజ్‌టెక్ లైఫ్‌సైన్సెస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆగ్రో కెమికల్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా లోకేశ్ కోరారు. రెడీ టు ఈట్ పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, సమాధాన్ కేంద్రాలను విస్తరించాలని సూచించారు.

దీనికి రాకేశ్ స్వామి స్పందిస్తూ, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఇప్పటికే భారతదేశంలో అతిపెద్ద ఆయిల్ పామ్ ప్రాసెసర్‌గా ఉందని గుర్తుచేశారు. గత ఏడాది నవంబర్‌లో ఏపీలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, సమాధాన్ కేంద్రాల ఏర్పాటు కోసం రూ.70 కోట్లతో అవగాహన ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. ద్వారకా తిరుమల మండలంలో రూ.210 కోట్ల పెట్టుబడితో మిఠాయి, కోకో బటర్ తయారీ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని స్వామి హామీ ఇచ్చారు.

ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్: శాప్ (ాఘ్శా)తో భేటీ

జర్మనీకి చెందిన ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సంస్థ శాప్ (ాఘ్శా) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లవ్‌నీష్ చనానాతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ గవర్నెన్స్, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ావీజు) డిజిటలైజేషన్, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా ఒక 'డిజిటల్ గవర్నెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులకు ాఘ్శా నైపుణ్యాలు, సర్టిఫికేషన్ అందించేందుకు ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్‌తో కలిసి పనిచేయాలని సూచించారు. దీనిపై చనానా స్పందిస్తూ, భారత్‌లో శాప్ ల్యాబ్స్ తమకు రెండవ అతిపెద్ద ఆర్‌డీ హబ్ అని, బెంగళూరులో 15 వేల సీట్లతో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులకు సాంకేతిక సేవలు అందిస్తున్నామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

స్టార్టప్‌ల ప్రోత్సాహానికి భాగస్వాములు కండి: మాస్టర్‌కార్డ్‌కు లోకేశ్ విజ్ఞప్తి

గ్లోబల్ పేమెంట్స్ టెక్నాలజీ దిగ్గజం మాస్టర్‌కార్డ్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ లాహిరితో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) లేదా టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ాౌఎ)లో ఫిన్‌టెక్ సలహాదారుగా చేరాలని ఆహ్వానించారు. ఇప్పటికే రాజమండ్రి, కోనసీమలో మాస్టర్‌కార్డ్ అమలు చేస్తున్న 'ప్రైస్‌లెస్ ఎక్స్‌పీరియన్స్' కార్యక్రమాన్ని ఇతర పర్యాటక ప్రాంతాలకు విస్తరించాలని సూచించారు. దీనికి అభిషేక్ లాహిరి స్పందిస్తూ, భారత్‌లో పూణేలో తమకు అతిపెద్ద టెక్ హబ్ ఉందని, ఏపీ టూరిజం అథారిటీతో ఇప్పటికే ఎంఓయూ ఉందని గుర్తుచేశారు. తాజా ప్రతిపాదనలను ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని తెలిపారు.

వైద్య పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి: అబాట్‌కు ఆహ్వానం

అమెరికాకు చెందిన ప్రముఖ మెడికల్ డివైసెస్, ఫార్మా సంస్థ అబాట్ ఇండియా ఎండీ ఇస్తేయాక్ అంజాద్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలోని మెడ్‌టెక్ జోన్ (ామ్గి) లేదా ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (జువీజ)లో వైద్య పరికరాలు లేదా డయాగ్నోస్టిక్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ఆహ్వానించారు. నక్కపల్లిలో రాబోయే బల్క్ డ్రగ్ పార్క్‌లో జెనరిక్ మందుల తయారీ కేంద్రాన్ని, విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని కోరారు. దీనిపై అంజాద్ స్పందిస్తూ, భారత్‌లో తమకు గోవా, గుజరాత్‌లలో తయారీ కేంద్రాలున్నాయని, స్థానిక ఫార్మా సంస్థల్లో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ఏపీలో ఇంజనీరింగ్ సెంటర్/జీసీసీ ఏర్పాటు చేయండి: సిస్కోతో లోకేశ్ భేటీ

గ్లోబల్ నెట్‌వర్కింగ్ దిగ్గజం సిస్కో సిస్టమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలో వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ల డిమాండ్‌కు అనుగుణంగా సర్వర్లు, స్విచ్‌లు, రౌటర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ సెంటర్ లేదా జీసీసీని ఏర్పాటు చేయాలని కోరారు. హరీశ్ కృష్ణన్ స్పందిస్తూ, ఏపీ ప్రభుత్వంతో తమకు ఇప్పటికే బలమైన అనుబంధం ఉందని గుర్తుచేశారు. 50 వేల మంది యువతకు నైపుణ్య శిక్షణ, విశాఖలో ఇన్నోవేషన్ సెంటర్, తిరుపతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ), ఏపీ ఫైబర్‌నెట్ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించామని తెలిపారు. చెన్నైలోని తయారీ ప్లాంట్ ద్వారా 1 బిలియన్ డాలర్ల ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని చెప్పారు.

వివో కాంపోనెంట్స్ తయారీ పార్క్ ఏర్పాటు చేయండి

చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ వివో ఇండియా ప్రెసిడెంట్ అర్జిత్ సేన్‌తోనూ లోకేశ్ సమావేశమయ్యారు. ఎలక్ట్రానిక్స్ హబ్‌గా ఎదుగుతున్న తిరుపతిలో వివో మొబైల్స్ కాంపోనెంట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వివో సరఫరాదారుల కోసం ప్రత్యేకంగా ఒక 'కాంపోనెంట్స్ తయారీ పార్క్' అభివృద్ధి చేయాలని, దీనికోసం ప్రభుత్వంతో కలిసి 'సప్లై చైన్ సమావేశం' నిర్వహించాలని సూచించారు. అర్జిత్ సేన్ స్పందిస్తూ, దేశంలో విక్రయించే ఫోన్లలో 99% పైగా గ్రేటర్ నోయిడాలోనే తయారు చేస్తున్నామని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. మొత్తం మీద, మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక ప్రగతికి బాటలు వేయడమే లక్ష్యంగా సాగింది. పలు దిగ్గజ సంస్థల నుంచి సానుకూల స్పందన రావడంతో, భవిష్యత్తులో ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# తుపాను ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి.

తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచన.




**తల్లాడ సెప్టెంబర్ 24, లోకల్ గైడ్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న కారణంగా ఈదురుగాలులు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో తల్లాడ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు వెళ్లవద్దని, వర్షాలు,గాలుల తీవ్రత ఉన్న సమయంలో చెరువులు,వాగులు, కాలువలు,నీటి ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని ఎస్సై సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.అదేవిధంగా వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు,విద్యుత్ తీగలు,ట్రాన్స్‌ఫార్మర్ల సమీపానికి వెళ్లవద్దని హెచ్చరించారు. అత్యవసరమైతేనే తప్ప ప్రజలు బయటకు రావద్దని, అవసరమైన వస్తువులను ముందుగానే సమకూర్చుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు.మండలంలోని మారుమూల ప్రాంతాల్లో ఎక్కడైనా వరదలు, రహదారులపై నీటి ప్రవాహం,చెట్లు విరిగిపడటం, విద్యుత్ సమస్యలు లేదా ఇతర విపత్తుకర పరిస్థితులు ఏమైనా ఎదురైతే ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే తల్లాడ పోలీస్ కు సమాచారం అందించాలని.ఎస్సై వెంకటకృష్ణ కోరారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా తల్లాడ పోలీస్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

# 25 ఏళ్ల సేవ--సమర్పణపై విద్యార్థులకు అవగాహన

బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24(నిర్మల్) :** నిర్మల్: గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 25 ఏళ్ల ప్రజా సేవ, సమర్పణను పురస్కరించుకుని “25 సంవత్సరాల సేవ మరియు సమర్పణ -- అభివృద్ధి చెందిన భారతదేశం” అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్మల్ పట్టణంలోని ఖ+దీఎ, సోఫినగర్ లో చిత్రలేఖన పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పోటీలో దేశ అభివృద్ధి, అభివృద్ధి చెందిన భారతదేశం, విద్య, సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, యువత పాత్ర, సామాజిక బాధ్యత వంటి అంశాలపై తమ సృజనాత్మక ఆలోచనలను చిత్రాల రూపంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు విద్యార్థుల చిత్రాలను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో దేశం పట్ల అవగాహన, సామాజిక బాధ్యత, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.“చిత్రలేఖన పోటీలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మెమెంటోలు, బహుమతులను అందజేసి అభినందించారు. విజేతలతో పాటు పోటీలో పాల్గొన్న విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సృజనాత్మక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.విద్యార్థులు తమ కలల భారతదేశాన్ని రంగుల ద్వారా ప్రతిబింబిస్తూ చూపించిన ప్రతిభ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకత, సామాజిక చైతన్యం మరియు దేశ నిర్మాణం పట్ల బాధ్యత పెంపొందించేందుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతుగా ధర్నాలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 (నిర్మల్) :** నిర్మల్: పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా భవిష్యత్తు, డిప్లొమా విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు విద్యార్థులకు మద్దతుగా పాల్గొన్నారు. పాలిటెక్నిక్ విద్యను ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థలో కొనసాగించాలని, నాదీజు స్వతంత్రతను కాపాడాలని విద్యార్థులు ధర్నా ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు విద్యార్థుల సమస్యలను విని, వారి డిమాండ్లకు మద్దతు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో స్పష్టతతో పాటు, వారి విద్యా ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.“నాూఎజు ాూూజుజఎచీ×జ జుణఖజాూ×ూచీ -- ాూఎజు ాఖ= ఖీఖుఖ=జు” అంటూ విద్యార్థులు నినదిస్తూ తమ గళాన్ని వినిపించారు.“ఱూచీఁ వీజు=+జు -- ఱూచీఁ ఱజుూ=ూ -- ాజు నాదీజు ాూూ ×చీఱఖూజుచీఱజుచీ” అంటూ విద్యార్థులు తమ డిమాండ్లను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రామనాథ్, దొడ్డికింది ముత్యంరెడ్డి, జమాల్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, కౌన్సిలర్లు గంజి రాజు, వొడుసెల అర్జున్, జింక సూరేందర్, ధార్మిక సెల్ కన్వీనర్ కందుల హరీష్, అలాగే బీజేపీ నాయకులు వెంకటేష్, గిల్లి విజయ్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ మంత్రి సునీల్ 57వ జయంతి వేడుకలు




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** బ్రాహ్మణ బంధువు, శ్రేయోభిలాషి నిరంతరం బ్రాహ్మణ అభ్యున్నతిని కోరుకునే స్వర్గీయ మంత్రి సునీల్ 57వ జయంతి నాగోల్ బండ్లగూడలోని వారి నివాసంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య, శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి మాతృమూర్తి సమక్షంలో నిర్వహించి, మంత్రి సునీల్ చేసిన సేవలను అందరూ కొనియాడి వారికి ఘన నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు, ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు, ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, కోశాధికారి ఊరే ప్రసాదరావు, సహకోశాధికారి గూడ రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, ప్రచార కార్యదర్శి గూడా జయరాం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంప రామారావు శర్మ, జిల్లా కార్యదర్శి రవికిరణ్, సునీల్ మాతృమూర్తి లీలాబాయి , సొంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ పోలీసుల వైఖరికి నిరసనగా కోర్టు వీధుల బహిష్కరణ

**నారాయణపేట సెప్టెంబర్ 24 :** అత్తాపూర్ పోలీసులు మహిళా న్యాయవాదులపై అనుచితంగా ప్రవర్తించదా న్ని నిరసిస్తూ గురువారం నారాయణపేట జిల్లా కోర్టు సముదాయంలో నీ అన్ని కోర్టులలో న్యాయవాదులు విధులనుబహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసో సియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్య క్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతు మహిళా న్యాయవాదులపై అను చితంగా ప్రవర్తించిన పోలీ సులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవా దులు పాల్గొన్నారు.

# 22-ఏ చిక్కుముడి.. సామాన్యుడికి సంకెళ్లెందుకు

సంఖ్యల వివాదం కాదు..

సర్వే నంబర్ స్థాయి పారదర్శకతే పరిష్కారం




ఏళ్ల కష్టంతో కొనుక్కున్న ఇల్లు.. పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న స్థలం.. అవసరానికి తనఖా పెట్టి రుణం తెచ్చుకోవాలనుకున్న భూమి. ఒక్కసారిగా 22-ఏ నిషేధిత జాబితాలో ఉందని తేలితే ఆ కుటుంబం పరిస్థితి ఏమిటి? అమ్మాలంటే రిజిస్ట్రేషన్‌కు అడ్డంకి.. తనఖా పెట్టాలంటే బ్యాంకు అభ్యంతరం.. పిల్లల చదువు, వైద్యం, వివాహం వంటి అత్యవసర అవసరాలకు సొంత ఆస్తిని వినియోగించుకోవాలన్నా చిక్కులే.తెలంగాణలో 22-ఏ వ్యవహారంపై ఇప్పుడు జరుగుతున్న చర్చలో అసలు ప్రశ్న జాబితాలో ఎన్ని ఎకరాలున్నాయన్నది కాదు.. అందులో చిక్కుకున్న నిజమైన భూయజమానికి పరిష్కారం ఎప్పుడు లభిస్తుందన్నదే.ప్రభుత్వ లెక్కలు.. ప్రజల సందేహాలురెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అసెంబ్లీలో వెల్లడించిన వివరాల ప్రకారం.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు 22-ఏ జాబితాలో మొత్తం 1,02,52,690 ఎకరాలు ఉన్నాయి. ఇందులో 96,61,026 ఎకరాలు ప్రభుత్వ భూములు, 3,95,852 ఎకరాలు ప్రైవేటు భూములుగా పేర్కొన్నారు.2026 ఆగస్టు 30 నాటికి మొత్తం విస్తీర్ణం 1,02,05,250 ఎకరాలకు తగ్గిందని ప్రభుత్వం తెలిపింది. ఇందులో 96,36,777 ఎకరాలు ప్రభుత్వ భూములు, 3,73,980 ఎకరాలు ప్రైవేటు భూములుగా పేర్కొంది. మొత్తంగా 47,440 ఎకరాల తగ్గుదల నమోదైనట్లు మంత్రి వివరించారు.అయితే మొత్తం విస్తీర్ణం తగ్గిందని చెప్పడం ఒక్కటే సరిపోదు. ప్రైవేటు ఆస్తులపై ఉన్న అభ్యంతరాలు ఎన్ని పరిష్కరించబడ్డాయి? ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? అనేదే ప్రజలకు ముఖ్యమైన విషయం. మొత్తం ఎకరాల లెక్క ఒకటి.. తప్పుగా జాబితాలో చేరిన వ్యక్తిగత ఆస్తుల లెక్క మరొకటి. రెండింటినీ కలిపి చూడటం వల్ల అసలు సమస్య మరుగునపడే ప్రమాదం ఉంది.అసలు లెక్క.. సర్వే నంబరేప్రజలకు కావాల్సింది భారీ సంఖ్యలు కాదు. తమ భూమి పరిస్థితి ఏమిటో తెలుసుకునే స్పష్టమైన సమాచారం.ఏ భూమి 22-ఏలో ఎందుకు చేరింది?ఏ రికార్డు ఆధారంగా చేర్చారు?ఎప్పుడు చేర్చారు?ఎవరూ ఆ నిర్ణయం తీసుకున్నారు?తర్వాత ఎప్పుడు సవరించారు?ప్రస్తుతం ఏ సర్వే నంబర్లు వివాదంలో ఉన్నాయి?ఎన్ని సర్వే నంబర్ల నుంచి నిషేధం తొలగించారు?ఈ ప్రశ్నలకు సమాధానాలు గ్రామం--సర్వే నంబర్ స్థాయిలో అందుబాటులో ఉంటేనే పారదర్శకత సాధ్యమవుతుంది.తెలంగాణ హైకోర్టు కూడా 22-ఏ కింద నిషేధిత భూముల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది.ఫిర్యాదు.. విచారణ.. పరిష్కారం22-ఏ జాబితాలో ప్రైవేటు ఆస్తులు చేరడంపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించింది. ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారన్న ఫిర్యాదులపై స్వతంత్ర విచారణ జరిపి నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. బాధిత యజమానులకు తక్షణ ఉపశమనం కల్పించే చర్యలను కూడా కమిషన్ కోరింది.అయితే ఫిర్యాదుల్లో పేర్కొన్న సంఖ్యలను తుది అధికారిక గణాంకాలుగా పరిగణించకూడదు. విచారణలో తేలే వాస్తవాలు, ఫిర్యాదుల్లోని ఆరోపణలు వేర్వేరు. ప్రజా చర్చ కూడా నిర్ధారిత లెక్కలపైనే సాగాలి.కమిటీకి గడువు.. ప్రజలకు జవాబు22-ఏ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. 12 అంశాలను పరిశీలించి నెలలో సిఫార్సులు చేయాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం తెలిపింది.కమిటీ ఏర్పాటు ఒక అడుగు మాత్రమే. దాని తర్వాతే అసలు పరీక్ష.ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి ఎన్ని పరిశీలించారు ఎన్ని పరిష్కరించారు ఎన్ని తిరస్కరించారు తిరస్కరణకు కారణాలేమిటి ఎన్ని కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి ఈ వివరాలను ప్రజలకు బహిరంగంగా తెలియజేయాలి.తప్పు రికార్డులో.. భారం యజమానిపై ఎందుకు రికార్డులో తప్పు జరిగితే దాన్ని సరిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వ వ్యవస్థదే. కానీ ఆ తప్పును నిరూపించుకోవడానికి పాత రిజిస్ట్రేషన్ పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్‌లు, పన్ను రశీదులు, అనుమతులు, పాత రికార్డులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరగాల్సింది మాత్రం బాధితుడే అవుతున్నాడు.తప్పు ప్రభుత్వ రికార్డులో జరిగితే.. దాని భారాన్ని భూయజమాని ఎందుకు మోయాలి?ఫిర్యాదు ఎక్కడ చేయాలి? ఎన్ని రోజుల్లో విచారణ పూర్తవుతుంది? ఏ పత్రాలు సమర్పించాలి? నిర్ణయం ఎవరు తీసుకుంటారు? తిరస్కరిస్తే కారణం ఏమిటి? అప్పీల్ ఎక్కడ చేయాలి? ఈ సమాచారం ప్రతి మండల, జిల్లా స్థాయిలో స్పష్టంగా కనిపించాలి.ప్రభుత్వం ఇప్పటికే ప్రతి 22-ఏ దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులకు త్వరగా ఉపశమనం కల్పించాలని అధికారులను ఆదేశించింది.రక్షణ.. హక్కు రెండూ ముఖ్యం22-ఏ నిబంధన అవసరమే. ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ తదితర రక్షిత భూములు అక్రమ లావాదేవీలకు గురికాకుండా కాపాడటం ప్రభుత్వ బాధ్యత. కానీ చట్టబద్ధమైన ప్రైవేటు ఆస్తి పొరపాటున ఆ జాబితాలోకి వెళ్తే.. ప్రజలను రక్షించాల్సిన నిబంధనే వారికి అడ్డంకిగా మారుతుంది.అందుకే పరిష్కారం సమతూకంగా ఉండాలి.ప్రభుత్వ భూమిని కాపాడాలి.. అదే సమయంలో నిజమైన భూయజమాని హక్కును కూడా కాపాడాలి.ఇప్పుడు కావాల్సింది ఎవరి లెక్క సరైందన్న రాజకీయ వాదన కాదు. ఒకే అధికారిక డేటా.. స్పష్టమైన నిర్వచనాలు.. గ్రామం--సర్వే నంబర్ స్థాయి వివరాలు.. నిర్ణీత గడువు.. జవాబుదారీ పరిష్కార వ్యవస్థ.గణాంకాలు రాజకీయ వాదనలకు ఆయుధాలైతే సందేహాలు పెరుగుతాయి. అవే గణాంకాలు ప్రజలకు బహిరంగంగా అందుబాటులో ఉంటే జవాబుదారీతనం పెరుగుతుంది.22-ఏ నిషేధం అక్రమ భూదందాలకు అడ్డుకట్ట కావాలి.. నిజమైన యజమానికి జీవితాంతం అడ్డంకి కాకూడదు.వనం రామకృష్ణ 9440724576మేడ్చల్ జిల్లా ప్రతినిధి,లోకల్ గైడ్ తెలుగు దినపత్రిక ఓ మీడియా.

# పేట జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులుగా యాద్గిర్ జనార్దన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**నారాయణపేట సెప్టెంబర్ 24:**నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్ లో జరిగినపిఆర్టియుటిఎస్ జిల్లా సర్వసభ్య కౌన్సిల్ సమావేశంలో నారాయణ పేట జిల్లా అధ్యక్షులుగా యాద్గిర్ జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పల్లె వెంకట్ రెడ్డి గౌరవ అధ్యక్షు లుగా ఏం రఘువీర్ ఏకగ్రీ వంగాఎన్నికయ్యారు.అలాగే జిల్లా కార్యవర్గంలో 20 మంది సభ్యులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి ఆర్టి యు టి ఎస్ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ ఎన్నికల అధికారులుగా వికారాబాద్ జిల్లా అధ్య క్షులు కడియాల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ పరిశీలకులుగా భీమప్ప, యాదయ్య హాజ రు అయ్యారు.ఈ కార్య క్రమంలో పాల్గొన్న జిల్లా లోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు కౌన్సిల్ సభ్యులు గత రెండు సంవత్సరాల కాలంలోయాద్గిర్ జనార్దన్ రెడ్డి పల్లె వెంకట్ రెడ్డి సంఘ నిర్మాణం కోసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేయ డం వలన వారిని మరల 2026- 28 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగిందనీ పేర్కొన్నా రు.నూతనంగా ఏర్పడిన జిల్లా కార్యవర్గం రాష్ట్ర ప్రభుత్వము దసరాకు కేవ లం రెండు డిఏలు ఇవ్వడా న్ని అసంతృప్తి వ్యక్తం చేశా రు. ప్రభుత్వము వెంటనే పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు . అదే విధంగా రాబోవు రెండు సంవత్సరాల కాలంలో 317 జీవో పరిష్కారం మీద పోరాటం చేస్తామని తీర్మా నం చేశారు. కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయకపోతే పెద్ద మొత్తం లో ఉద్యమం తీవ్రతరం చేస్తామని,అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నారాయణపేట జిల్లాకు విద్యా వాలంటీర్లను తీసు కురావడానికి త్వరితగతిన కార్యాచరణ జరుగుతుం దని పేర్కొన్నారు. ఉపాధ్యా యులు పాఠశాలలో నాణ్య మైన విద్యను అందించుట కు కృషి చేయాలని సంఘ ము ద్వారా సమస్యల పరి ష్కారం కోసము పనిచేస్తా మని తెలిపారు . ఈ సంద ర్భంగా పలు తీర్మానాలను చేయడం జరిగింది . జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జనర్దన్ రెడ్డి గత 24 సంవ త్సరాలుగా సంఘంలో అంకితభావంతో పనిచేస్తూ సంఘము కోసము ఉపా ధ్యాయుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేస్తూ కృషి చేస్తున్నారని రాష్ట్ర సంఘ ప్రధాన కార్య దర్శి సుంకరి బిక్షం గౌడ్ పేర్కొంటూ ఇలాంటి నాయ కుడిని ఏకగ్రీవంగా ఎన్నుకో వడం శుభసూచకమని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యులకు అభినందనలుతెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పి. నర సింహారెడ్డి,తాజా మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు సత్యనారాయణ రెడ్డి రమేష్ ఎం జనార్దన్ గోవ ర్ధన్ నరసింహారెడ్డి సూర్య ప్రకాష్ రాజు నాయక్ శ్రీకాం త్ రాజేంద్రరెడ్డి గోపాల్ రెడ్డి బాబు వెంకటేష్ హరీష్ శేఖర్ అనిల్ కుమార్ వాణి శ్రీ జరుద్దీన్ శ్రీనివాసరావు శ్రీనివాసులు నవీన్ కుమార్ ముస్తఫా కిష్టయ్య లక్ష్మణ్ వెంకటేష్ , భీమేష్ ప్రకాష్ గౌడ్ నరసింహులు తదిత రులు పాల్గొన్నారు.

# సెరికల్చర్ వైపు రైతులు మళ్లాలి

ప్రత్యామ్నాయ పంటలతో వాతావరణ ప్రతికూల పరిస్థితులను అధిగమించాలి.

సెరికల్చర్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం.

జిల్లా కలెక్టర్ ప్రియాంక.




**నారాయణపేట సెప్టెంబర్ 24 :** జిల్లాలోని రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా సెరికల్చర్ (పట్టుపురుగుల పెంపకం) వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. గురువారం నారాయణ పేట జిల్లా, కొడంగల్ నియోజక వర్గం గుండుమల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వ ర్యంలో మల్బరీ సాగుకు ప్రోత్సాహకాలు పట్టు రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకప్పుడు కొడంగల్, కోస్గి, గుండుమల్ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో రైతులు మల్బరీ సాగు, టస్సర్ తదితర సెరికల్చర్ కార్యకలాపాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించారని, ప్రస్తుతం వివిధ కారణాల వల్ల రైతులు ఎక్కువగా వరి సాగువైపు మళ్లారని తెలిపారు.వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యత వంటి అంశాల నేపథ్యంలో వరి సాగుతో ఎదురయ్యే ఇబ్బందులను రైతులకు వివరిస్తూ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో అవగాహన కల్పిస్తు న్నామని కలెక్టర్ పేర్కొన్నా రు. ఇప్పటికే జిల్లాలో పలు చోట్ల రైతులు మిల్లెట్స్ తదితర ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లుతున్నా రని తెలిపారు.సెరికల్చర్‌కు అనుకూలమైన వాతావ రణం, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో మల్బరీ తోటల ను తిరిగి అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉందన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సెరికల్చర్‌ను ప్రోత్సహించ డంపై ప్రత్యేక దృష్టి సారిం చిందని, ఈ దిశగా రైతుల ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు.కోస్గి ప్రాంతానికి హైద రాబాద్ నుంచి రేడియల్ రోడ్ అందుబాటులోకి రానున్న నేపథ్యంలో సెరిక ల్చర్ సాగును విస్తరించి, రీలింగ్ యూనిట్లను ఏర్పా టు చేసి ఉత్పత్తిని పెంచితే రైతులకు విస్తృత మార్కెట్ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. నాణ్యమై న పట్టుకు మార్కెట్‌లో డిమాండ్ ఉందని, రైతులు ఉత్పత్తిని పెంచే దిశగా ముందుకు సాగాలని కోరా రు.ఇప్పటికే సెరికల్చర్‌పై ఆసక్తి చూపుతున్న రైతు లతో సమావేశాలు నిర్వ హించగా సుమారు 100 మంది రైతులు ముందుకు వచ్చి, ప్రభుత్వం నుంచి అవసరమైన సబ్సిడీలు, సహకారం అందిస్తే వచ్చే సీజన్‌లో మల్బరీ మొక్కల సాగు చేపట్టి ఉత్పత్తిని ప్రారంభిస్తామని తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు.సెరికల్చర్‌కు సంబంధించి డ్రిప్ సౌకర్యం, మల్బరీ మొక్కలు, ఇతర అవస రమైన సామగ్రిని సంబం ధిత శాఖలతో సమన్వ యం చేసుకుని రైతులకు అందించేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు. రైతులు ఈ సీజన్‌లోనే సెరికల్చర్ వైపు అడుగులు వేయాలని కోరారు.అలాగే అహింసా సిల్కు మార్కెట్ లో ప్రత్యేక డిమాండ్ ఉంద ని, పట్టుపురుగులకు హాని కలిగించకుండా తయారు చేసే ఈ రకమైన పట్టుకు హైదరాబాద్‌తో పాటు ఇత ర ప్రాంతాల్లోనూ వినియో గదారులు ఉన్నారని తెలి పారు. ఇంటర్నెట్, ఈ-కామ ర్స్ వంటి సౌకర్యాల ద్వారా దేశవ్యాప్తంగా, అంతర్జాతీ య స్థాయిలో కూడా ఉత్ప త్తులను మార్కెటింగ్ చేసు కునే అవకాశం ప్రస్తుతం అందుబాటులో ఉందన్నా రు.సెరికల్చర్‌లో విజయ వంతంగా సాగు చేస్తున్న రంగారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు రైతులను అధ్యయన పర్యటనకు తీసుకెళ్లి, అక్కడి సాగు విధానాలు, సాంకేతికత, మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.చాకీ సెంటర్ల ఏర్పాటుకు మహి ళా సంఘాల సభ్యులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నా రు. ఆసక్తి ఉన్న మహిళ లకు స్థానికంగా శిక్షణ ఇవ్వ డంతో పాటు, అవసరమైతే మైసూరులో మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ అందిం చేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు.చాకీ సెంట ర్ల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్య లు ముందుకు రావాలని కోరారు.సెరికల్చర్‌కు అవ సరమైన డ్రిప్ సదుపా యాలు, అదనపు సబ్సి డీలు, మొక్కల సరఫరా, ఇతర అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో సమ న్వయం చేసుకుని జిల్లాకు అవసరమైన సహకారాన్ని తీసుకువస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం రైతులకు పూర్తి సహకారం అందించేం దుకు సిద్ధంగా ఉందని, రైతులు ముందుకు రావడ మే ప్రధాన అవసరమని అన్నారు.వాతావరణ ప్రతికూల పరిస్థితులు, వర్షాభావం వంటి పరిస్థి తులు ఎదురైనప్పుడు రైతులపై ప్రభావం తగ్గేలా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. రాబోయే ఏడాది కాలంలో జిల్లాలో సెరికల్చర్ సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచే లక్ష్యం తో రైతులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.సెరికల్చర్‌ను ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడంతో పాటు, జిల్లాలో ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ పట్టు పురుగు జీవిత చక్రము ప్రదర్శనను తిలకించారు. ఈ సద స్సులో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, సెరి కల్చర్ డీ డీ నాగరత్న, ఏ డీ లు విజయ్ కుమార్, మహి పాల్, మండల ప్రత్యేక అధికారి రంగారావు, సర్పంచి శ్రీశైల, వ్యవసాయ శాఖ ఏ వో రేష్మా రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పి ఆర్ టి యు నూతన కార్యవర్గం ఎన్నిక



**నారాయణపేట సెప్టెంబర్ 24;**2026 -28 సంవత్స రాలకు గాను పి ఆర్టీయు టి ఎస్ నారాయణపేట జిల్లా నూతన కార్యవర్గన్నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులు. యాద్గిర్ జనార్దన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి.పల్లె వెంకట్ రెడ్డి ,జిల్లా గౌరవ అధ్యక్షులుఎం.రఘువీర్ ,జిల్లా అసోసి యేట్ అధ్యక్షులు.పళ్ళ అనిల్ కుమార్ ,ఎస్. విశ్వ నాథు, సి.రామ్ కిరణ్ మహిళా అసోసియేట్ అధ్యక్షులు పి.మాధవి,సంధ్య ,జిల్లాఉపాధ్యక్షులు.కె.శ్రీనివాసు,బి.భాస్కర్,ఎం.అర్.అజయ్,ఎస్.అరవింద్ కుమార్, కె.శ్రీనివా సులుఎన్నికయ్యారు.అలాగే మహిళా ఉపాధ్యక్షులు చంద్రకళ ,సుభాషిణి కార్యదర్శులు బాలకృష్ణ ఎం.శ్రీనివాస్ లు ,పి రాఘ వేంద్ర ,అనంతయ్య ,వీరబాద్రప్ప, మహిళా కార్యదర్శులు సునీత నామాజీ ,పర్వీన్ బేగంఎన్నికయ్యారు.

## ఘనంగా స్వర్గీయ మంత్రి సునీల్ 57వ జయంతి వేడుకలు




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** బ్రాహ్మణ బంధువు, శ్రేయోభిలాషి నిరంతరం బ్రాహ్మణ అభ్యున్నతిని కోరుకునే స్వర్గీయ మంత్రి సునీల్ 57వ జయంతి నాగోల్ బండ్లగూడలోని వారి నివాసంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య, శ్రీ వైష్ణవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి మాతృమూర్తి సమక్షంలో నిర్వహించి, మంత్రి సునీల్ చేసిన సేవలను అందరూ కొనియాడి వారికి ఘన నివాళులు అర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు, ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్రావు, ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, కోశాధికారి ఊరే ప్రసాదరావు, సహకోశాధికారి గూడ రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, ప్రచార కార్యదర్శి గూడా జయరాం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంప రామారావు శర్మ, జిల్లా కార్యదర్శి రవికిరణ్, సునీల్ మాతృమూర్తి లీలాబాయి , సొంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## అప్పాయిగూడెంలో చేయూత పింఛన్లపై క్షేత్రస్థాయి పరిశీలన

వెరిఫికేషన్.. పాల్గొన్న ఎంపీడీవో, సర్పంచ్ దండు ప్రవీణ్




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్) :** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో చేయూత పింఛన్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వయంగా పాల్గొని లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ కార్యక్రమంలో పాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల వివరాలు, అర్హతలకు సంబంధించిన అంశాలను అధికారులు పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా సంబంధిత వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ వెరిఫికేషన్ చేపట్టారు. పింఛన్లకు అర్హత ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## అరుణమ్మ నియామకం పట్ల నందు నామాజీ హర్షం



**నారాయణ పేట సెప్టెంబర్ 24:** పాలమూరు పార్ల మెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ తమిళనాడు రాష్ట్ర సహా ఇంచార్జీగా నియామకం కావడం పట్ల పట్ల కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.అరునమ్మను నియమించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కు కృతజ్ఞతలు తెలిపారు.నియమితులైన అరుణమ్మ కు హృద యపూర్వక అభినందనలు తెలిపారు.ఆరునమ్మ నేతృత్వంలో తమిళనాడు లో బిజెపి పటిష్టం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## భక్తిని చాటుకున్న ముస్లిం యువకుడు

వేలంలో లడ్డూ పొందిన ఖజామైనొద్దీన్



**నారాయణపేట సెప్టెంబర్ 24:** మగనూరు మండలంలో ఒక ముస్లిం యువకుడు సర్వ మతాలు,ధర్మాలు ఒక్కటేనని గణేష్ నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలంలో పాల్గొని లడ్డూను సొంతం చేసుకుని ధర్మాన్ని పాటించి మన్ననలు పొందారు.బుధవారం నేరడగం గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శ్రీ వీరాంజనేయ దేవాలయం దగ్గర ప్రతిష్టించిన వినాయ కుని లడ్డు వేలంలో ముస్లిం యువకుడు చపాల్ ఖజామైనొద్దీన్26001రూపాయలకు వేలం పాడి లడ్డూను కైవసం చేసు కున్నరు.లడ్డు సొంతం చేసు కున్న ఖాజా మైనుద్దీన్ ను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డూను అందజేశారు.

## కానుకుర్తి పాఠశాలకు సిన్ టెక్స్ ఇచ్చిన లైన్స్ క్లబ్




**నారాయణపేట సెప్టెంబర్ 24:** లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఏ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ దామరగిద్ద మండ లంకనుకుర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల నీటి ఎద్దడి తీర్చేందుకు పాఠశాలకు రెండు సింటెక్స్ వాటర్ ట్యాంకులను గురువారం కనుకుర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రెండు సింటెక్స్ వాటర్ ట్యాంకులను లయన్ రవికుమార్ గౌడ్ చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నీటి సమస్య ను పరిష్కరించేందుకు సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఏ సభ్యులకు గ్రామస్తులు పాఠశాల సిబ్బంది కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ రాజేష్ పోలేపల్లి,లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ ఎస్. చక్రవర్తి,పోశప్ప మేస్త్రీ, గ్రామ యువకులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 85 వ రోజు లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 24:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట్ల ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం నాటికి 85వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది.మక్తల్ కు చెందిన లయన్ చక్రవర్తి కూతురు ప్రణీత జన్మదినం సందర్భంగా అన్నదానం స్పాన్సర్ చేశారు.అన్న దాన కార్యక్రమం స్థానిక సత్య నారాయణ స్వామి చౌరస్తా లో ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిలవడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యువత జోష్‌తో.. భీక్యాతండాలో ఉట్టి వేడుక!

20 ఏళ్ల సంప్రదాయానికి ఘన కొనసాగింపు

-- మూడు గంటల పాటు ఉత్సాహంగా సాగిన కార్యక్రమం



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్) :** సింగరేణి మండలం భీక్యాతండాలో యువత జోష్‌తో ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా జరిగింది. గత 20 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని గ్రామ యువకులు, గ్రామస్తులు కలిసి ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనానికి ముందు సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ వేడుకతో భీక్యాతండాలో పండుగ సందడి నెలకొంది. గణేష్ నవరాత్రుల తొమ్మిది రోజుల పాటు మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు, చివరి రోజు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, చిన్నారులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను ఆసక్తిగా తిలకించారు. అనంతరం గణేష్ నిమజ్జనాన్ని కూడా ఉత్సాహంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని గిరిజన నాయకులు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీక్యాతండాలో రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉట్టి కొట్టే సంప్రదాయం ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు. గ్రామ యువకులు ఐక్యంగా కలిసి గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండపంలో గణనాథుడి చేతిలోని లడ్డూను గ్రామానికి చెందిన ముఖ్య ప్రశాంత్ దంపతులు రూ.12,516కు దక్కించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భూక్యా రాజేష్తో పాటు గ్రామస్తులు, యువకులు వాంకుడోత్ బావుసింగ్, రాంకీ, నందియా, లచ్చు నాయక్, కిషోర్, రామకృష్ణ, కిరణ్, రమేష్, చంటి, వంశీ, దేవిలాల్, తరుణ్, పండు, సాయి, రాఘవేంద్ర, రామ్‌చరణ్, జగన్, పవన్, మెట్టు, సురేందర్, సురేష్, హోంబ, ధరావత్ కిరణ్, చిట్టి, అరవింద్, అఖిల్, గణేష్, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై ఎఫ్ ఎల్ ఎన్ పేరుతో అధికారులు, పర్యవేక్షణ టీంల ఒత్తిడి తగ్గించాలి!

డీ.టీ.ఎఫ్. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, చకినాల రామ్‌మోహన్ డిమాండ్.




**లోకల్ గైడ్ తెలంగాణ కరీంనగర్ సెప్టెంబర్ 24 :** ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై ఎఫ్.ఎల్.ఎన్ పేరుతో అధికారులు, పర్యవేక్షణ టీమ్‌లు వేస్తున్న ఒత్తిడిని తగ్గించాలని డీ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, చకినాల రామ్‌మోహన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తొలిమెట్టు (ఎఫ్.ఎల్.ఎన్) కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధన కొనసాగించాల్సి ఉంది. అయితే విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించలేకపోవడానికి అనేక కారణాలు ఉంటాయి. సరిపడా తరగతి గదులు లేకపోవడం, మౌలిక సదుపాయాలు లేకపోవడం, సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రాకపోవడం, తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లల చదువుపై శ్రద్ధ చూపకపోవడం వంటి కారణాల నేపథ్యంలో కనీస సామర్థ్యాలు రాకపోవడానికి ఉపాధ్యాయులను మాత్రమే దోషులుగా నిలబెట్టడానికి ప్రయత్నం జరుగుతున్నట్లుగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీ.టీ.ఎఫ్) భావిస్తోంది.గత విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎన్ పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను టీమ్‌లుగా ఏర్పరచి, ప్రాథమిక పాఠశాలల్లో బోధనను పర్యవేక్షించి, ఉపాధ్యాయులకు తగిన సలహాలు-సూచనలు ఇవ్వడం కోసం ఫ్రెండ్లీ అడ్వైజరీ టీమ్‌లుగా పిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం నుంచి ఈ టీమ్‌లకు అదనంగా ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా ఎఫ్.ఎల్.ఎన్ సెల్ ఏర్పాటు చేశారు.కొందరు పర్యవేక్షణ అధికారులు, టీమ్‌లలో ఉన్న కొందరు ఉపాధ్యాయులు సాటి ఉపాధ్యాయులపై పర్యవేక్షణ పేరుతో అజమాయిషీ చేస్తున్నారని, టీమ్ లీడర్లు, టీమ్ మెంబర్లు ఉపాధ్యాయులకు సరైన సలహాలు-సూచనలు చేయాలని, అవసరమైతే వారు వెళ్లిన పాఠశాలలో తరగతి గది బోధన చేయాలని, వారి అనుభవంలోని బెస్ట్ ప్రాక్టీస్‌ను ఉపాధ్యాయులకు తరగతి గది బోధన ద్వారా తెలియజేయాలని డీ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరారు.ఇట్టి విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి గారు వీజూలాలకు, ూజు-నవీలకు, పర్యవేక్షణ అధికారులకు, టీమ్ లీడర్లు మరియు సభ్యులకు ప్రత్యేకంగా సూచనలు చేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించాలని డీ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి చకినాల రామ్‌మోహన్ గార్లు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు కూడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, అవసరమైన మార్పులు, సూచనలు సంఘాల ద్వారా ప్రాతినిధ్యం చేసి, అంతిమంగా విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేద్దామని పేర్కొన్నారు.

## మాతా శిశు సంరక్షణకు పెద్దపీట

రిమ్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రత్యేక వార్డులు

అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

రిమ్స్‌ను సందర్శించి వైద్య సేవలు, భద్రతా ప్రమాణాలను సమీక్షించిన కలెక్టర్ రాజర్షి షా





**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** రిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల నవజాత శిశువుల వార్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఆసుపత్రిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేస్తున్నామని తెలిపారు. మాతా శిశు మరణాలను తగ్గించడంతో పాటు, నవజాత శిశువులకు అత్యుత్తమ వైద్య సేవలు స్థానికంగానే అందేలా రిమ్స్‌లో ప్రత్యేక ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.గురువారం చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులతో కలిసి రిమ్స్‌ను సందర్శించిన కలెక్టర్, క్రిటికల్ కేర్ వార్డు, పీడియాట్రిక్స్ విభాగం, మొదటి అంతస్తులోని ఐసీయూ వార్డుతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. ఎయిమ్స్ వైద్యులతో కలిసి చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, సిబ్బంది పనితీరు, అత్యవసర వైద్య సదుపాయాలను సమీక్షించారు.రిమ్స్ పీడియాట్రిక్స్ విభాగంలో నవజాత శిశువుల కోసం ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. తల్లులు, చిన్నారుల సౌకర్యార్థం మదర్ బెడ్స్‌తో పాటు ప్రత్యేక బెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆక్సిజన్ లైనింగ్, బేబీ వార్మర్లు, సిపిఏపి సపోర్ట్, వెంటిలేటర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఇన్క్యుబేటర్ వంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మొత్తం 34 బెడ్లను ఏర్పాటు చేయగా, 23 బెడ్లకు డైరెక్ట్ ఆక్సిజన్ సదుపాయం, 11 బెడ్లకు సిపిఏపి సపోర్ట్ అందుబాటులో ఉందన్నారు. మాతా శిశు వైద్య నిపుణులు, పీడియాట్రిషియన్లు, ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు నిరంతరం అందుబాటులో ఉంటూ చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తారని తెలిపారు.రిమ్స్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్రంగా పరిశీలించేందుకు ప్రత్యేక మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించి, లోపాలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కొంతమంది చిన్నారులు కోలుకుని ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని, మరికొందరు వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆరోగ్యంగా, నిలకడగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసరంగా మెరుగైన వైద్యం అవసరమైన చిన్నారులను సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. బుధవారం రాత్రి 15 మంది చిన్నారుల్లో ఏడుగురిని హైదరాబాద్‌కు సురక్షితంగా తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షిస్తున్నామని వివరించారు. మాతా శిశు సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రిమ్స్‌లో వైద్య సేవల నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.బాధిత కుటుంబాలను పరామర్శించిన చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులురిమ్స్ అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు మరిపెల్లి చందన, ప్రేమలత అగర్వాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వారు రిమ్స్‌ను సందర్శించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.ప్రమాదంలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేతను వారు ప్రస్తావించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని మహిళా కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు.అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు మహిళా కమిషన్ తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీడబ్ల్యూఓ మిల్కా, బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## RIMS ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించింది..

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం:

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

బాధిత చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి సహకారం.. ఘటనపై రాజకీయాలు చేయడం సరికాదు: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** ఆదిలాబాద్ =×మీూ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు నేడు =×మీూ ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదం అనంతరం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులకు సూచించారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని ఎమ్మెల్యే గారు తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి గారితో మాట్లాడి, వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని సీఎం గారు సూచించారని చెప్పారు. సీఎం ఆదేశాల మేరకు మంత్రి గారు కూడా =×మీూ ఆసుపత్రిని సందర్శించి ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటన జరిగిన సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సింది పోయి ప్రతిపక్షాలు అనవసరంగా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదని ఎమ్మెల్యే గారు అన్నారు. దీ=ూ మరియు ు=ూ నాయకులు నోటికి వచ్చిన విధంగా తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రి గారిపై, రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనల సమయంలో మానవతా దృక్పథంతో స్పందించి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, రాజకీయ స్వలాభం కోసం బాధితుల ఆవేదనను రాజకీయ అంశంగా మార్చడం సరికాదని ఎమ్మెల్యే గారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే అర్హత ఉన్న కుటుంబ సభ్యులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల కల్పనకు సంబంధించి మంత్రి గారితో మాట్లాడి, సాధ్యమైనంత మేరకు సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు తెలిపారు.

## డ్రైనేజీ మరిచారు.. ప్రజలను ముంచారు!

టేకులపల్లి బజారులో సీసీ రోడ్డుపై మోకాటిలోతు నీరు.. నాట్లు వేసి గ్రామస్తుల నిరసన



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్) :** మండలంలోని ఎర్రబోడు గ్రామంలోని టేకులపల్లి బజారులో డ్రైనేజీ వ్యవస్థ లేక సీసీ రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే మోకాటిలోతు నీరు చేరుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇటీవల సీసీ రోడ్డు నిర్మించినప్పటికీ వర్షపు నీరు వెళ్లేందుకు డ్రైనేజీ సౌకర్యం కల్పించకపోవడంతో సమస్య మరింత తీవ్రంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుత వర్షాలతో రోడ్డంతా నీటితో నిండిపోయి మడుగును తలపిస్తోంది. ఈ సమస్యపై పంచాయతీ అధికారులు స్పందించకపోవడంపై నిరసనగా గ్రామస్తులు సీసీ రోడ్డుపైనే నాట్లు వేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి వర్షపు నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని టేకులపల్లి బజారు ప్రజలు కోరుతున్నారు.

## మండల అభివృద్ధి, ప్రజా సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి సమీక్ష



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 (నిర్మల్) :** సోన్: సోన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులు, ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు.మండలంలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# హక్కుల పరిరక్షణకు.. రైతాంగ సమరభేరి!

## 28న చలో ఖమ్మం -- జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్) :** రైతులు, వ్యవసాయ కూలీల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించే ఏఐకేఎంఎస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈనెల 28న ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభతో పాటు 29, 30 తేదీల్లో జరిగే ఏఐకేఎంఎస్ నాలుగో జాతీయ మహాసభలకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. మహాసభల ప్రచారంలో భాగంగా సింగరేణి మండలంలోని కారేపల్లి, పేరుపల్లి, సూర్యతండా, మాదారం, మంగలితండా, పొంలపల్లి, భాగ్యనగర్ తదితర గ్రామాల్లో ఆటో ప్రచారం, గ్రూపు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భూమి, అటవీ హక్కులు, ఉపాధి, పంటలకు గిట్టుబాటు ధర తదితర సమస్యలపై రైతాంగం, వ్యవసాయ కూలీల హక్కుల కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు, ఆదివాసీలు సాధించుకున్న హక్కులు, చట్టాల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు జాతీయ మహాసభలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈనెల 28న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు, 29, 30 తేదీల్లో జరిగే జాతీయ మహాసభలకు సింగరేణి మండలం నుంచి రైతులు, కూలీలు, విద్యార్థులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వై. ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, కోయల శ్రీనివాస్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై. జానకి, బాటయ్య, రాంబాబు, గురవయ్య, బి. వీరు, డి. రామ్మూర్తి, ఎం. వెంకన్న, పుల్లన్న, లక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ నగర్ గణనాథ మండపంలో మహా అన్నసమారాధన...

### చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 2500 మందికి అన్న ప్రసాద వితరణ...





**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 2500 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చింతకింది గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలోనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించానని అన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్ గణనాథ మండపాల వద్ద వెయ్యి మంది చొప్పున ఇప్పటికే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్సాహంగా పూర్తి చేశామన్నారు. ప్రశాంత్ నగర్ కాలనీ గణనాథ మండపం వద్ద 2500 మందికి పైగా అన్న ప్రసాద వితరణకు అవకాశం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పరిసర కాలనీల ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో బటర్‌ఫ్లై హాస్పిటల్స్ నూతన ఆసుపత్రి ప్రారంభం

### మహిళలు, చిన్నారులకు సమగ్ర వైద్య సేవలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** హైదరాబాద్, సెప్టెంబర్ 24: మహిళలు, చిన్నారులకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో గచ్చిబౌలిలో బటర్‌ఫ్లై హాస్పిటల్స్ నూతన ఆసుపత్రిని ప్రారంభించింది. తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కారా వేణుగోపాల్ రావు, సినీనటి, నిర్మాత, దర్శకురాలు మంజుల ఘట్టమనేని ఆసుపత్రిని ప్రారంభించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. బటర్‌ఫ్లై హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వసంత్ కుమార్ చకిలం మాట్లాడుతూ మహిళలు, చిన్నారులకు అవసరమైన వైద్య సేవలను ఒకే చోట అందించేందుకు నూతన ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధునిక వైద్య నైపుణ్యం, నాణ్యమైన చికిత్స, అందుబాటులో ఉండే వైద్య సేవలను సమన్వయం చేసి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే తమ లక్ష్యమన్నారు. ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య సంప్రదింపుల డ్రైవ్ నిర్వహించనున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. మహిళలు, చిన్నారులు, గర్భిణులు, దంపతులు అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల నుంచి సలహాలు పొందేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొంది. నూతన ఆసుపత్రిలో ప్రసూతి వైద్యం, గైనకాలజీ, పీడియాట్రిక్స్, నియోనాటాలజీతో పాటు మహిళలు, చిన్నారులకు సంబంధించిన పలు ప్రత్యేక వైద్య విభాగాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. అధునాతన నిర్ధారణ, చికిత్స సదుపాయాలతో పాటు పేషెంట్ భద్రత, నైతిక వైద్య విధానాలు, మానవీయ దృక్పథానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు.

# పెంజర్లలో గ్యాస్ పైప్‌లైన్ కు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని డిమాండ్

### గ్రామస్తుల అభ్యంతరం గ్రామం మధ్య నుంచి పైప్‌లైన్ వెయ్యొద్దు

### పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి



**కొత్తూరు సెప్టెంబర్ 24 (లోకల్ గ్రైడ్) :** పెంజర్లలో గ్యాస్ పైప్‌లైన్ కు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామం మధ్య నుంచి గ్యాస్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయడంపై పెంజర్ల వార్డ్ సభ్యులు,గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామానికి వెలుపలగా,హైటెన్షన్ విద్యుత్ వైర్ల కిందుగా పైప్‌లైన్‌ను తీసుకెళ్లాలని గ్రామస్తులు కోరుతున్నారని ఆయన అన్నారు.వార్డ్ సభ్యులు,గ్రామస్తుల అభ్యంతరాలను పట్టించుకోకుండా గ్రామం మధ్య నుంచే గ్యాస్ పైప్‌లైన్ వేయించేందుకు సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పట్టుదలగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు."గ్రామ సర్పంచ్‌గా తాను చెప్పిందే నడుస్తుందని,ఎవరు వ్యతిరేకించినా గ్రామం మధ్య నుంచే పైప్‌లైన్ వేయిస్తానని" సర్పంచ్ చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు.గ్యాస్ పైప్‌లైన్ వల్ల భద్రతపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, భవిష్యత్‌లో ఇబ్బందులు ఏర్పడకుండా ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.ఈ అంశంపై గ్రామవాసులు ఉప సర్పంచ్ శంతన్ రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలను తెలియజేసిన గ్రామస్తులను పోలీసు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు.గ్రామస్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని,సంబంధిత అధికారులు స్థల పరిశీలన చేసి,ప్రజలకు ఇబ్బంది కలగని ప్రత్యామ్నాయ మార్గాన్ని నిర్ణయించాలని పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి కోరారు.

# రిమ్స్ పసికందుల మృత్యుఘోష..

- ఆదిలాబాద్ రిమ్స్ ఘటనలో ఐదుకు చేరిన మృతులు
- మరో ఇద్దరి మృతితో విషాదంలో బాధిత కుటుంబాలు
- ఘటనపై సమగ్ర విచారణకు అధికారుల ఆదేశాలు
- బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్
- రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** అమ్మ ఒడిలో ఉండాల్సిన పసి కందులు.. ప్రాణాలతో పోరాడుతూ చివరకు కన్నుమూయడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బిడ్డకు వైద్యం అందుతుందన్న ఆశతో రిమ్స్ కు వచ్చిన తల్లిదం డ్రులకు కన్నీళ్లే మిగిలాయి. రెక్కలు రాని ఆ పసికందులు ప్రాణాల దకోసం పోరాడుతున్న సమ యంలో ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలోని ఎస్ఎన్ సీయూలో వార్డులో ఒక్కసా రిగా చెలరేగిన మంటలు,కమ్ముకున్న పొగలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో తొలుత ముగ్గురు నవ జాత శిశువు లు మృతి చెందగా.. తాజాగా బుధ వారం మరో ఇద్దరు శిశువులు మృతి చెందారు. దీంతో ఈ ఘటనలో మృతి చెందిన చిన్నా రుల సంఖ్య ఐదుకు చేరింది. ప్రమాదం అనంత రం పొగ పీల్చిన పలువురు చిన్నారు లను రిమ్స్ లోని ఇతర విభాగాలతో పాటు సమీపం లోని ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. వారిలో ఒక శిశువు రిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందగా.. మరో శిశువును మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నిలోఫర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందిం ది. తమ బిడ్డలు క్షేమంగా తిరిగి వస్తారని ఎదురుచూసిన కుటుంబా లకు వరుస మరణాలు తీరని విషాదాన్ని మిగిల్చాయి. మరోవైపు ఘటనకు దారితీ సిన పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర తరలింపు చర్యలపై అధికారుల విచారణ కొనసాగుతోంది.అమ్మ ఒడిలో ఉండాల్సిన పసికందులు.. ప్రాణాలతో పోలాడుతూ చివరకు కన్నుమూయడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బిడ్డకు వైద్యం అందుతుందన్న అశతో రిమ్స్ కు వచ్చిన తల్లిదండ్రులకు కన్నీళ్లే మిగిలాయి. రెక్కలు రాని ఆ పసికందులు ప్రాణాల కోసం పోరాడుతున్న సమయంలో అదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలోని ఎస్ఎసీ యూలో వార్డులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు కమ్ము కున్న పొగలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో తొలుత ముగ్గురు నమూత శిశువులు మృతి చెందగా.. తాజాగా బుధవారం మరో ఇద్దరు శిశువులు మృతి చెందారు. దీంతో ఈ ఘటనలో మృతి చెందిన చిన్నారుల సంఖ్య ఐదుకు చేరింది. ప్రమాదం అనంతరం పొగ పీల్చన పలువురు చిన్నారులను రిమ్స్ ఇతర విభాగాలతో పాటు సమీపంలోని ప్రైవేట్ అన్నతులకు తకలించారు. వారిలో ఒక శిశువు రిమ్స్ చికిత్స పొందుతూ మృతి చెందగా.. మరో శిశువును మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్లోని నిలోఫర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. తమ బిడ్డలు క్షేమంగా తిరిగి వస్తారని ఎదురుచూసిన కుటుంబాలకు వరుస మరణాలు తీరని విషాదాన్ని మిగిల్చాయి. మరోవైపు పటనకు దారితీసిన పరిస్థితులు, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర తరలింపు చర్యలపై అధికారుల విచారణ కొనసాగుతోంది.

**ఐదుకు చేరిన సంఖ్య**

ఎస్ఎన్సీయూ వార్డులో అర్ధరాత్రి ఏసీ యూనిట్ మంటలు చెలరేగి దట్టమైన పొగ వ్యాపించడంతో చిన్నారు లను సిబ్బంది హుటాహుటిన సురక్షిత ప్రాంతాలకు తరలం చారు. ప్రమాదం అనంతరం ముగ్గురు విన్నారులు మృతి చెందగా.. తాజాగా మరో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. మృతుల్లో దుబ్బగూడ, లింగాపూర్ ప్రాంతాలకు చెందిన శిశువులు ఉన్నారు. ఒక చిన్నారి రెమ్స్ చికిత్స పొందుతూ మృతి చెందగా... మరో చిన్నారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్కు తరలించే క్రమంలో మృతిచెందినట్లు తెలిసింది. దీంతో ఘటన జరిగిన రెండు రోజుల వ్యవధిలోనే ఐదుగురు నవజాత శిశు వులు మృతి చెందడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. తమ బిడ్డల కోసం ఆస్పత్రుల వద్ద కుటుంబ సభ్యులు ఆందోళనతో ఎదురుచూస్తుండగా.. మిగిలిన చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**ఘటనపై కొనసాగుతున్న విచారణ....**

రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. మంగళవారం రిమ్స్ ను సందర్శించిన మంత్రి ప్రమాదం జరిగిన ఎస్ ఎన్ సీయూ వార్డును పరిశీలించి అధి కారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వివా రణలో విద్యుత్ పార్ట్ సర్క్యూట్ కారణంగా ఏసీ యూనిట్ మంటలు చెలరేగి పొగ వ్యాపించినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఘటనపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి ఎలక్ట్రి కల్. ఫైర్, సివిల్ సేఫ్టీ ఆడిట్లు నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం తేలితే నిబంధనల ప్రధారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రిమ్స్ లో 150 పడకల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ భవనాన్ని ఏర్పాటు చేసి అస్పత్రిని సుమారు 950 పడకల సూపర్ స్పెషాలిటీ అస్పత్రిగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

**పరిహారం కోసం డిమాండ్లు..**

ఘటనపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత రిమ్స్ ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఐదుగురు శిశువుల మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆరోపించారు. నిమ్స్ లో వైద్యులు, నర్సులు, శానిటేషన్ సిబ్బంది కొరతతో పాటు మౌలిక వసతుల సమస్యలు ఉన్నాయని విమర్శించారు. బాధిత కుటుయాలకు రూ. 50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరోవైపు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి జోగు రామన్న, బోడ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తదితరులు రెమ్స్ ను సందర్శించి బాధిత కుటుం బాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.25మరో ఇద్దరి మృతితో విషాదంలో బాధిత కుటుంబాలు లక్షల చొప్పున, గాయపడిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని సత్యవతి రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిమ్స్ అభివృద్ధి పనులకు సుమారు రూ.150 కోట్ల నిధులను వెటనే మంజూరు చేసి 150 పడకల ఆస్పత్రి, ఇతర మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాయల్ కంఠర్ ప్రభుత్వాన్ని కోరారు.

**ఘటనపై డీఐజీ ఆరా..**

రిమ్స్ జరిగిన ఘటనపై డీఐజ్ ఆర్.భాస్కరన్ ఐపీఎస్ కూడా ఆరా తీశారు. అస్పత్రిని సందర్శించిన ఆయన ఘటనకు దారితీసిన పరిస్థితులు, సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటన సమయంలో 27 మంచి చిన్నారులు చికిత్స పొందుతుండగా.. రెండు రోజుల వ్యవధిలో ఐదుగురు మృతి చెందడం బాధాకరమని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఘటన సమాచారం అందిన వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టిన పోలీసు, ఆస్పత్రి సిబ్బంది కృషిని అభినం దించారు. అత్యవసర పరిస్థితుల్లో సమస్వయంతో స్పందించడం ద్వారా చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టిన సిబ్బందిని ప్రశంసించారు.

**రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా..**

అదిలాబాద్ రిమ్స్ జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గేషియా అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్ షా తెలిపారు. సీఎం రేవంత్రెడ్డి ఆదేశాల మేరకు పరిహారం అందించనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రకటిం చారని పేర్కొన్నారు. చికిత్స పొందుతున్న చిన్నారులను అవ సరమైతే హైదరాబాద్లోని ప్రభుత్వ కార్పొరేట్ సూపర్ స్పెషాలిటీ అనుపత్రులకు తరలించాలని ఆదేశించినట్లు తెలిపారు. దిమ్సేలో 150 పడకల సామర్థ్యంతో మాతా శిశు ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను యుద్దమే తిపదికన ప్రారం టించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

# అక్రమ మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

### గొర్రెలు--మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 24 :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్లు 302, 304లో మైనింగ్, క్రషర్‌కు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గొర్రెలు--మేకల పెంపకందారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆమనగల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ దీక్షకు ముఖ్య అతిథిగా హాజరైన జీఎంపీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అమీర్‌పేట మల్లేష్ మాట్లాడుతూ.. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా మైనింగ్, క్రషర్‌కు అనుమతులు ఇవ్వడం సరికాదన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలో కొనసాగుతున్న నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. మైనింగ్, క్రషర్ కార్యకలాపాలతో గాలి, నీరు, శబ్ద కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. దుమ్ము, ధూళి కారణంగా శ్వాసకోశ సమస్యలు, సిలికోసిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పశువులు, గొర్రెలు, మేకలతో పాటు వన్యప్రాణులపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. మైనింగ్ వల్ల వ్యవసాయ భూములు దెబ్బతినడంతో పాటు జల వనరులు, ప్రకృతి వనరులు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందన్నారు. క్రషర్ నుంచి వెలువడే దుమ్ము పంట పొలాలు, నివాస ప్రాంతాలను ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల జీవనోపాధి, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సర్వే నంబర్లు 302, 304లో ఇచ్చిన మైనింగ్, క్రషర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కాస మల్లేష్, మండల గౌరవ అధ్యక్షుడు నిట్ట నారాయణ, మండల కార్యదర్శి నిట్టకుండల్, మండల కమిటీ సభ్యులు కృష్ణయ్య, వెంకటయ్య, బీరయ్య, సాయిలు, జంగయ్య, సోమయ్య, కృష్ణ, యాదగిరి, అశోక్, రమేష్, నరసింహ, మహేష్, చంద్రయ్య, రామస్వామి, సత్తయ్య, నారయ్య, శేఖర్, ఈదమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మామునూర్ విమానాశ్రయానికి సేవాలాల్ మహారాజ్ పేరు పెట్టాలి

### రాష్ట్రీయ గోర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు సపావట్ మహేందర్....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్24(లోకల్ గైడ్ న్యూస్) : మామునూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బంజారా జాతి ఆరాధ్య దైవమైన శ్రీ సేవ సంతులాల్ మహారాజ్ పేరు పెట్టాలని రాష్ట్రీయ గోర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు సపావట్ మహేందర్ అన్నారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఒకే సంస్కృతి సాంప్రదాయాలు బంజారాజాతుల ఆరాధ్య దైవమైన శ్రీ సేవాలాల్ సంతు మహారాజ్ సమాజం కోసం స్వాతంత్ర ఉద్యమంలో అనేక పోరాటాలు చేశారన్నార. ఈ భారత దేశం కోసం ఎందరో గోర్ బంజారా యోధులు బలిదానాలు అయ్యారని, సేవాలాల్ మహారాజ్ అఖండ భారతదేశంలో ఘన చరిత్ర కలిగిన ధైర్య సాహసాలు చేసిన మహా యోధుడన్నారు. సమాజాన్ని జాగృతి చేయడానికి పెళ్లి చేసుకోకుండా తన సంపూర్ణమైన జీవితాన్ని బడుగు బలహీన పీడిత ప్రజల పక్షాన నిలబడిన దేశ వ్యాప్తంగా ఎన్నో యుద్దాలు చేసిన మహా యోధుడన్నారు. దేశంలో అత్యధిక బంజారా జనాభా కలిగిన జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా అని, మామూనూర్ విమానాశ్రయానికి సేవాలాల్ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం అని పేరు పెట్టాలని రాష్ట్రీయ గోర్ సేనా,అన్ని గోర్ బంజారా సంఘాలు డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ గోర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు సపావట్ మహేందర్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు లోక్ నాయక్, సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు కునుసోత్ మురళి నాయక్, సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మోహన్ నాయక్, హ్యూమన్ రైట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బదావత్ రాజు నాయక్,సంగెం మాజీ జెడ్ పి టి సి వీరమ్మ, భనోత్ లలిత తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బతండా గణేశ్ నిమజ్జనంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుడిపూడి తిరుమలరావు , సర్పంచ్ మత్రు నాయక్



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్) :** సింగరేణి మండలం దుబ్బతండాలో నిర్వహించిన గణేశ్ నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు, సర్పంచ్ మత్రు నాయక్ పాల్గొన్నారు. తొమ్మిది రోజులుగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో కొనసాగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జన వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలరావు, మత్రు నాయక్ గణేష్ మండపానికి చేరుకుని విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు పలికారు. దుబ్బతండా గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి--సమృద్ధులతో జీవించాలని వారు ఆకాంక్షించారు. గణేశ్ నిమజ్జన వేడుకల్లో భక్తులు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిగీతాలు, నృత్యాలతో సందడి చేశారు. దీంతో దుబ్బతండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంగోత్ బాషా, అంగోత్ రాంబాబు, నూకల మోహన్‌రావు, తేజావత్ భావ్‌సింగ్, అంగోత్ మధులత, బానోత్ రేణుక, గుగులోత్ బాలాజీతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీఎం కుసుమ్ 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం





**ఎర్రుపాలెం: లోకల్ గైడ్ :** పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను 33/11 కేవీ వెంకటాపురం సబ్‌స్టేషన్ కు అనుసంధానం చేశారు ఈరోజు ఎర్రుపాలెం మండలం వెంకటాపురం సబ్స్టేషన్ పరిధిలో గతంలో అనుసంధానం చేసిన ఒక మెగా వాట్ సౌర విద్యుత్తు తో పాటు మరొక రెండు మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ (మొత్తం మూడు మెగావాట్లు) ఈరోజు గ్రిడ్‌కు విజయవంతంగా అనుసంధానం (సింక్రనైజేషన్) చేశామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు . సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సౌర విద్యుత్ వ్యవస్థ ద్వారా సౌరశక్తిని వినియోగించుకోవడంతో పాటు పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం లభించనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా సంస్థకు అదనపు విద్యుత్ లభ్యత పెరిగి, స్థానికంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. రైతులకు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం లభించనున్నది. ఇప్పటి వరకు పి ఎం కుసుం పథకం కింద ఏడు (7) ప్లాంట్ల ద్వారా, 11 మెగా వాట్స్ సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరిగింది.. జిల్లా వ్యాప్తంగా 55 సౌర విద్యుత్తు ప్లాంట్లకు 93.5 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక చేయగా, మిగతా ప్లాంట్స్ పనులు పురోగతిలో ఉన్నవి. ఇవి రెండు లేదా మూడు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. ఇవే కాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సబ్స్టేషన్ల దగ్గర్లో ఉన్న ప్రభుత్వ భూములు సేకరించి సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లా విద్యుత్ శాఖ సన్నాహాలు చేస్తుంది. ఇప్పటికే తిరుమలాయపాలెం, పెద్దగోపతి ,తల్లాడ సబ్ స్టేషన్ లో సంస్థ స్వయంగా ఒక్కో మెగావాట్ విద్యుత్ ప్లాంట్ల పనులు చేపట్టినది పీఎం కుసుమ్ పథకం ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ, సుస్థిర విద్యుత్ ఉత్పత్తి దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ వేగంగా అడుగులు వేస్తుందనీ పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, డిఈ ఎమ్మార్పీ కిరణ్ చక్రవర్తి, ఏడిఈ రామకృష్ణ, కన్స్ట్రక్షన్ ఏడీఈ రామకృష్ణ, మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జి. అనుష, ఏఈ సతీష్ తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పేటకు రానున్న ఎంపి డి కే అరుణ



**నారాయణపేట సెప్టెంబర్ 24:** పాలమూరు ఎంపి డి కే అరుణ ఈ నెల 25న నారా యణపేట జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఉద యం 10.30 గంటలకు స్థానిక సెంటర్ చౌక్ లో నిర్వహించే సామూహిక వందేమాతరం గీతాలా పన,గణేష్ నిమజ్జనం ఉత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండల కేంద్రం అంగన్వాడీ కేంద్రంలో అంగన్ మిలన్ సేవా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## రాజీవ్‌నగర్‌లో ముంపు ప్రాంతాల ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



**వైరా ; లోకల్ గైడ్ :** మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు రాజీవ్‌నగర్‌లో నిన్న, ఇవాళ కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన 4వ వార్డు కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్ వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ వెంటనే స్పందించి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, ఏఈ శ్రీ మాన్య , మేనేజర్ సుధీర్ తో కలిసి రాజీవ్‌నగర్‌లోని ముంపు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన ప్రాంతాలను పరిశీలించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు చేశారు ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అవసరమైతే గవర్నమెంట్ హైస్కూల్‌కు తరలించి, వారికి అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ పనితి సైదులు ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపామురళీకృష్ణ ,ముళ్ళపాటి సీతారాములు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు పాలేటి నరసింహారావు వేముల రత్నాకర్ ఉండ్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ ఉయ్యూరు రామకృష్ణ తదితరులుస్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రైతుల భూముల్లో కాంట్రాక్టర్ దౌర్జన్య కాండ

వత్తాసు పలికిన ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు

న్యాయం జరిగే వరకు సమ్మతించం

కాదంటే మాశవాలపై రోడ్డు వేసుకోండి.



**నారాయణపేట సెప్టెంబర్ 24 :** నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రం వెలుపల నుంచి నిర్మించ తలపెట్టిన భారత్ మాల రహదారి భూముల్లో కాంట్రాక్టర్, నేషనల్ హైవే అధికారులు దౌర్జన్యంగా గురువారం మాగనూరు సబ్ స్టేషన్ పక్కన కుర్వ గౌరమ్మ, కుర్వ రమేష్,రైతు పొలం వద్ద గుట్టు చప్పుడు కాకుండా పనులు చేపట్టిం దుకు సిద్ధమయ్యారు. విషయం తెలిసిన బాధిత రైతులు ముష్టి రాము, ముష్టి వెంకటయ్య, నరేందర్ రెడ్డి, నరహరి, కుర్వ మల్లేష్, రాము, వెళ్లి పనులను నిలువరిం చేందుకు ప్రయత్నించగా ఇది ప్రభుత్వ భూమి అని అడ్డుకోవడానికి వీల్లేదని అధికారులు పోలీసులను తీసుకొచ్చి భయపెట్టే ప్రయత్నం చేశారు. అయితే తమ భూములకు సరైన పరిహారం ఇవ్వకుండా పనులు ఎలా చేపడతారని రైతులు ఎదురు తిరిగారు. ఇంతలో స్థానిక తహసీల్దార్ అబ్దుల్ రహమాన్, ఎస్ డీ సి శంకర్ లు వచ్చి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న పరి హారాన్ని తీసుకోవాలని బాధిత రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ససిమేరా అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు రైతుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సరైన పరిహారం చెల్లించకుండా మా భూముల్లో పనులు నిర్వహిస్తామంటే ఒప్పుకు నేది లేదని బాధిత రైతులు అధికారులను హెచ్చరించా రు.అలాగే తమ పొలాల్లో ఎలాంటి నిర్మాణ పనులు చేయకూడదని కోర్టు నుండి స్టే ఆడర్ ఉందని ఎమ్మా ర్వో ,ఎన్ హెచ్ ఏ అధికారు లకు తెలియజేయడంతో చేసేది లేక వేనుదిరిగారు . సంబంధిత అధికారులు తమ ఇష్టానుసారంగా సరైన ధర కూడా నిర్ణ యించకుండా రైతులకు అన్యాయం చేశారని ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం మాగనూ రు చుట్టుముట్టు రహదారి వెంబడి ఉన్న పొలాలని ఓపెన్ మార్కెట్లో ఒక్క ఎకరా కోటి రూపాయలు ధర పలుకుతుందని, ప్రభుత్వం ఎకరాకు 12 లక్షల రూపాయలు ధర నిర్ణయిం చి తీరని అన్యాయం చేస్తున్నదని అన్నారు.ఈ విషయమై బాధిత రైతులు గత నాలుగు సంవత్సరాలు గా తమకు జరిగిన అన్యా యంపై కలెక్టర, ఆర్ డి ఓ ఎన్ హెచ్ ఎ ఐ కార్యాల యాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు . దీంతో రైతులు చేసేదిలేక తమకు జరిగిన అన్యాయంపై తమ పొలాల దగ్గరనే తేల్చుకుం టామని అంతేకాకుండా తమకు జరిగిన అన్యాయం పై కోర్టులో కేసు వేసి పోరాటం చేస్తమాన్నారు. భూములు కోల్పోతున్న బాధిత రైతుల అభిప్రాయా లకు విరుద్ధంగా భూముల వెల కట్టడము ఎంతవరకు సమ్మతమని ఈ సందర్భం గా పలువురు రైతులు ఆస్తులు మావైతే వాటికి ధర నిర్ణయించడానికి మీరెవరు అని ప్రశ్నించారు. 167 జాతీయ రహదారి వెంబడి ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఒక్కో ఎకరా కోట్లల్లో ధర పలుకుతుంటే మీరేమో లక్షల్లో వెల కట్టి మా ప్రాణాలను తీయాలని చూస్తున్నారా? అని దుమ్మెత్తి పోశారు. మీరిచ్చే ధరకు ఒక ప్లాట్ కూడా రాదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అధికారులను అక్కడ నుండి రైతులు పంపించేశారు.వాస్తవానికి నిబంధనలప్రకారం అయితే బాధిత రైతులనందరిను ఒకచోటకు చేర్చి వారి అభిప్రాయం మేరకు ప్రస్తు తమున్న మార్కెట్ ధరల ప్రకారము ధర నిర్ణయించి రైతులు, అధికారులు అందరూ ఏకాభిప్రాయం వచ్చిన తర్వాతే భూముల ను స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ అధికారులు మాత్రమే తమ ఇష్టానుసారంగా రైతుల అభిప్రాయాలను పరిగణ లోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయానికి రావడం రైతుల ప్రాణాల మీదకు తెస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతమున్న బహిరంగ మార్కెట్ కు అనుగుణంగా భూములు కోల్పోతున్న బాధిత రైతుల బి కు పరిహారం చెల్లిస్తేనే న్యాయం జరుగుతుంద న్నారు. ఇప్పటికీ అదే ధర ప్రకారం పరిహారం చెల్లిస్తా మంటే మా శవాల పైన రహదారి నిర్మించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా పలువురు రైతులు అధికా రులను హెచ్చరించారు.

## ప్రాథమిక పరిశోధనను ప్రజోపయోగంగా మార్చాలి

–గీతంలో పరిశ్రమ–ఆధారిత అభ్యాసానికి ప్రాధాన్యం



**పఠాన్ చేరు, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ప్రాథమిక పరిశోధనను ప్రజోపయోగంగా మార్చాల్సిన ఆవశ్యకత ఉందని, పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయాలని న్యూఢిల్లీలోని సీఐఎస్ఆర్–జాతీయ భౌతిక శాస్త్ర ప్రయోగశాల శాస్త్రవేత్త డాక్టర్ బిపిన్ కుమార్ గుప్తా అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఆత్మనిర్భర్ భారత్ కోసం కొత్తగా అభివృద్ధి చెందుతున్న నానో, క్వాంటం పదార్థాల రూపకల్పన, ఆవిష్కరణ, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి' అంశంపై గురువారం ఆతిథ్య ఉపన్యాసం ఇచ్చారు. నానో, ద్విమితీయ, క్వాంటం పదార్థాల లక్షణాలు, ఆరోగ్య సంరక్షణ, బయోమెడికల్ ఇమేజింగ్, ఫార్మాస్యూటికల్స్, కమ్యూనికేషన్స్, ప్రజాభద్రత తదితర రంగాలలో వాటి అనువర్తనాలను వివరించారు. విద్యార్థులు శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించుకుని స్వదేశీ సాంకేతికతల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంతరెడ్డి ముడిమాల అతిథిని స్వాగతించి సత్కరించగా, డాక్టర్ శాంతను సాహా కార్యక్రమాన్ని నిర్వహించారు. మరోవైపు గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో 'డేటా సైన్స్: ఆచరణాత్మక శిక్షణ' పేరిట రెండు రోజుల కార్యశాల గురువారం ప్రారంభమైంది. డేటా విశ్లేషణ, ప్రీప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్, టాబ్లో డేటా విజువలైజేషన్, వాస్తవ ప్రపంచ కేస్ స్టడీస్, పరిశ్రమ అనువర్తనాలపై విద్యార్థులకు ఆచరణాత్మక శిక్షణ అందిస్తున్నారు. హబ్ల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు, ఏజిస్ సాఫ్ట్ టెక్ టెక్ లీడ్, టాబ్లో రాయబారి దేవాంశు తాయల్ ప్రధాన శిక్షకుడిగా వ్యవహరిస్తున్నారు. బీటెక్ మూడవ, నాల్గవ సంవత్సరం, ఎంటెక్ విద్యార్థులు పాల్గొన్నారు. సీఎస్ఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ మహబూబ్ షేక్ బాషా అధ్యక్షత వహించగా, ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్, జ్యోతి బంకపల్లి, డాక్టర్ యు. శ్రీనివాస్ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు.

## గణేష్ నిమజ్జనానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ భారీ ఏర్పాట్లు

53 నిమజ్జన పాయింట్లు, 82 క్రేన్లు, 1,36,743 విగ్రహాలకు అంచనా..డైరెక్టరీ విడుదల




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** వినాయక నవరాత్రి ఉత్సవాల నిమజ్జన ఏర్పాట్లపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) సమగ్ర డైరెక్టరీని విడుదల చేసింది. 3 జోన్లు, 16 సర్కిళ్ల పరిధిలో మొత్తం 53 నిమజ్జన పాయింట్లను గుర్తించారు. ఈ ఏడాది సుమారు 1,36,743 విగ్రహాల నిమజ్జనం, 3,70,520 మంది భక్తుల రద్దీ ఉంటుందని అంచనా వేశారు. ఇందుకోసం 82 క్రేన్లు, 1,145 మంది శానిటేషన్ సిబ్బంది, 130 టాయిలెట్లు ఏర్పాట్లు చేశారు."జోన్ వారీగా వివరాలు" శేరిలింగంపల్లి జోన్: 5 సర్కిళ్లు, 30 పాయింట్లు, 63,720 విగ్రహాలు, 45 క్రేన్లు, 582 మంది సిబ్బంది. ఇందులో నెక్నంపూర్ బేబీ పాండ్ (7,000 విగ్రహాలు), కోకాపేట్ కొత్త చెరువు, కొల్లూర్ పెద్ద చెరువు, నల్లగండ్ల, గోపి, మల్కం చెరువులు ఉన్నాయి.కూకట్‌పల్లి జోన్: 4 సర్కిళ్లు, 5 పాయింట్లు, 49,000 విగ్రహాలు, 15 క్రేన్లు. కుత్బుల్లాపూర్ జోన్:7 సర్కిళ్లు, 18 పాయింట్లు, 24,023 విగ్రహాలు, 22 క్రేన్లు, ప్రతి చెరువు వద్ద జిపిఎస్ లొకేషన్, క్రేన్ సామర్థ్యం, టాయిలెట్లు, తాగునీరు, శానిటేషన్ షిఫ్టులు, పోలీస్, ట్రాఫిక్, ఫైర్, హైడ్రా, టీజీఎస్పీడీసీఎల్, మెడికల్, 108 తో సహా 19 శాఖల నోడల్ అధికారుల ఫోన్ నంబర్లతో డైరెక్టరీ రూపొందించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

## పఠాన్ చేరు ఆర్టీఏ కార్యాలయంలో అక్రమ వసూళ్ల ఆరోపణలు

–కొత్తగా వచ్చిన ఇద్దరు ఎంవిఐల ఆధ్వర్యంలోనే వ్యవహారాలంటూ విమర్శలు




**పఠాన్ చేరు, సెప్టెంబర్ 24: (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** పఠాన్ చేరు ఆర్టీఏ కార్యాలయంలో వాహనాల తనిఖీలు, రిజిస్ట్రేషన్లు, యాజమాన్య బదిలీల పేరుతో అదనపు వసూళ్లు జరుగుతున్నాయంటూ వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇద్దరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలోనే ఈ వ్యవహారాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదయం వేళల్లో హైవేపై మోటార్ వాహనాల తనిఖీలు చేపడుతున్న సమయంలోనూ వాహనదారుల నుంచి వివిధ పేర్లతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆర్టీఏ కార్యాలయ సమయాలలో కార్యాలయంలోనే ద్విచక్ర వాహనాల బదిలీ, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్, పాత బైకులు, స్కూటర్లు, కార్ల యాజమాన్య మార్పిడి వంటి పనులకు నిర్ణీత ప్రభుత్వ ఫీజులకు అదనంగా నగదు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త వాహనాలకు ఒక రేటు, పాత వాహనాలకు మరో రేటు నిర్ణయించి వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా పాత వాహనాల యాజమాన్య మార్పిడి సమయంలో ఇన్సూరెన్స్ తదితర పత్రాల విషయంలో నిబంధనలు సక్రమంగా పాటించడం లేదని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. జిరాక్స్ పత్రాలను డూప్లికేట్ చేసి వాటి ఆధారంగా రిజిస్ట్రేషన్ లేదా యాజమాన్య మార్పిడి చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాలపై ఆర్టీఏ ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించాలని వాహనదారులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చివరి దశ గణేష్ నిమజ్జనానికి సీఎంసీ సర్వసన్నద్ధం

-నల్లగండ్ల, పటేల్ చెరువుల్లో ఎస్ఎన్‌డీపీ పనుల పరిశీలన



**సైబరాబాద్, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** చివరి దశ గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సెప్టెంబర్ 23 నాటికి సైబరాబాద్ పరిధిలో మొత్తం 1,03,149 గణేష్ విగ్రహాలు నిమజ్జనం కాగా, రేపు జరగనున్న చివరి దశ నిమజ్జనానికి నిర్దేశిత కేంద్రాలలో క్రేన్లు, లైటింగ్, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, భక్తుల రాకపోకలు, భద్రత తదితర ఏర్పాట్లను సీఎంసీ కొనసాగిస్తోంది. నిమజ్జన కేంద్రాలలో పూల వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి, వాటిని అగరబత్తీలు, ధూపాలు, దీపాలు వంటి ఉపయోగకరమైన ఉత్పత్తులుగా ప్రాసెస్ చేస్తున్నారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, ఇతర శాఖలతో సమన్వయం చేస్తున్నారు. మరోవైపు సీఎంసీ కమిషనర్ నల్లగండ్ల చెరువు, పటేల్ చెరువు వద్ద కొనసాగుతున్న ఎస్ఎన్‌డీపీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జోనల్ కమిషనర్, చీఫ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్లు, సంబంధిత అధికారులు ఆయన వెంట ఉన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన కమిషనర్ మిస్సింగ్ లింకులు, కల్వర్టులు, భూసేకరణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పెండింగ్ సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన అదనపు అవసరాలకు అనుగుణంగా అదనపు బడ్జెట్ ప్రతిపాదనలు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఎస్ఎన్‌డీపీ పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.

## ప్లాస్టిక్ నివారణకు మదర్ సేవ సమితి కృషి

–టీ దుకాణాలకు స్టీల్ పాత్రల ఉచిత పంపిణీ

–మదర్ సేవా సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** జాతీయ సేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో పాపిరెడ్డినగర్‌లోని చాయ్ షాపుల నిర్వాహకులకు ఉచితంగా స్టీల్ పాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూడు చాయ్ షాపుల నిర్వాహకులకు ఒక్కొక్కరికి రెండు స్టీల్ జగ్గులు, రెండు స్టీల్ వాటర్ గ్లాసులు, 24 చొప్పున టీ గ్లాసులు అందజేశారు. ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ట్రస్టు ప్రతినిధులు కోరారు. ప్లాస్టిక్ నివారణలో భాగంగా గతంలోనూ మదర్ సేవ సమితి ఆధ్వర్యంలో 18 వేల గన్నీ బ్యాగులను ప్రత్యేకంగా తయారు చేయించి లింగంపల్లి కూరగాయల మార్కెట్, పాపిరెడ్డినగర్ కూరగాయల మార్కెట్‌తో పాటు వివిధ బస్తీలలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు లక్ష్యంగా ట్రస్టు నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తుందని బద్దం కొండల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నివారణ కోసం అందరూ కలిసి కృషి చేస్తామని కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ శివ, పారిశుధ్య కార్మికులు, బస్తీవాసులు కళ్యాణ్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచర్లలో కాంగ్రెస్ ఐక్యతా స్ఫూర్తి అన్ని కులాల సమన్వయంతో నూతన కమిటీ ఏకగ్రీవం.

గ్రామ అధ్యక్షుడిగా పోచారం వెంకన్న ఎన్నిక, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి. కురవి మండల ప్రధాన కార్యదర్శి మల్లీ నరేష్ అధ్యక్షతన గ్రామంలో నూతన కమిటీ ఎన్నిక. కురవి మండలం మొగిలిచర్ల గ్రామంలో. కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని అన్ని కులాలను, వర్గాలను కలుపుకొని ఐక్యతతో ఈ కమిటీని ఎన్నుకోవడం విశేషం.గ్రామ పెద్దలు, కాంగ్రెస్ సీనియర్ నాయకుల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు.నూతన కార్యవర్గ వివరాలు:గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు:– పోచారం వెంకన్నపాధ్యక్షులు:– నదునూరి లింగన్న యాదవ్– నలమాస పుల్లయ్య ముదిరాజ్ప్రధాన కార్యదర్శి:– చల్లగుండ్ల ప్రభాకర్ప్రచార కార్యదర్శి:– మాచర్ల నరేందర్కార్యదర్శులు:– దుస్స శీను ముదిరాజ్– షేక్ మీరా సాహెబ్ (మైనార్టీ)– బచ్చలి చైతన్య నాగరాజ– పిడుగు గోపాల్కార్యవర్గ సభ్యులు:– పిగిడిపాల రవి, పిట్టల అశోక్, బచ్చలి సురేష్, నంజల పెద్ద వెంకన్న, దిండి అశోక్, బుడిగె వెంకన్న, మచ్చ కుమారస్వామిఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పోచారం వెంకన్న మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, గ్రామ అభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు.నూతన కమిటీ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## న్యూ హఫీజ్‌పేట్ ప్రేమ్ నగర్ లో ఘనంగా అన్నదానం

–ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నేత జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ హఫీజ్‌పేట్ ప్రేమ్ నగర్ బి–బ్లాక్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సరిత, డాక్టర్ రమేష్, భారతి వెంకటేష్ యాదవ్, స్రవంతి విజయ్, పవన్ కుమార్, రూపా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మంగ అంజన్న, ప్రభావతి సింహాచలం, రామ అనిల్, కాలనీ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం నిల్వకు ప్రైవేట్ ఫంక్షన్ హాల్ పరిశీలన

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 24, లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా,ఎల్లారెడ్డి డివిజన్‌లోని లింగంపేట మండలంలోని వరి ధాన్యం నిల్వ కోసం గోదాం తాత్కాలిక నిల్వ కేంద్రంగా వినియోగించేందుకు అందుబాటులో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్‌లో అందుబాటులో ఉన్న స్థల విస్తీర్ణం, నేల పరిస్థితి, రహదారి సౌకర్యం, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్‌కు ఉన్న అవకాశాలు, వెంటిలేషన్ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వరి ధాన్యం నిల్వకు ప్రాంగణం ఎంతవరకు అనుకూలంగా ఉంటుందనే విషయంపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం సేకరణ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న ప్రాంగణంలో నిల్వ చేయగల ధాన్యం పరిమాణాన్ని అంచనా వేసి, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.అలాగే పద్ధతిలో ధాన్యం నిల్వ చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. సాంకేతిక, మౌలిక సదుపాయాలు, నిల్వ సామర్థ్యం, రవాణా సౌకర్యాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర సాధ్యాసాధ్యాల నివేదికను సిద్ధం చేసి తదుపరి చర్యల కోసం సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, సివిల్ సప్లైస్ అధికారి వెంకటేష్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ ప్రవీణ్, ఎంపీవో, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ ఇరిగేషన్, ఏఈ ఆర్అండ్‌బీ, ఏఈ మిషన్ భగీరథ, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్, పంచాయతీ కార్యదర్శి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మణికొండలో ఏసీబీ సోదాల్లో రూ.1.35 కోట్ల నగదు స్వాధీనం





**గండిపేట, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్):** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. తెలంగాణ డీజీపీ కార్యాలయం, పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్‌కు చెందిన శంకీరెడ్డి భీమ్ రెడ్డిపై అవినీతి నిరోధక చట్టం పలు సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని పంచవటి కాలనీ లో గతంలో నిర్వహించిన సోదాలకు కొనసాగింపుగా, సెప్టెంబర్ 24న హైదరాబాద్, జహీరాబాద్ పరిధిలోని 10 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు , నిందితుడైన అధికారితో ఆర్థిక, ఇతర లావాదేవీలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్న వ్యక్తుల నివాసాల్లోనూ సోదాలు పంచవటి కాలనీ బొమ్మ వెంకటేష్ నివాసంలో రూ.1.35 కోట్ల నగదు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అలాగే విదేశీ కరెన్సీ, సుమారు 14 లీటర్ల విదేశీ మద్యం కూడా లభ్యమైందని అన్నారు. లభ్యమైన విదేశీ కరెన్సీ సుమారు 14 లీటర్ల విదేశీ మద్యాన్ని కూడా ఎక్సైజ్ అధికారులు చేసుకొని కేసు నమోదు చేశారు.విదేశీ మద్యం వ్యవహారంపై తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించారు. ఈ అంశంపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు చట్ట ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉందని ఏసీబీ వెల్లడించింది.

## హార్వెస్టింగ్ పాండ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 24 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా,ఎల్లారెడ్డి మండలం మీశన్‌పల్లి గ్రామంలో నిర్మించిన హార్వెస్టింగ్ పాండ్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా హార్వెస్టింగ్ పాండ్ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం, అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలు, పాండ్ వినియోగం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నీటి సంరక్షణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.పాండ్ వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా అని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో పనిచేసే వారికి అవసరమైన తాగునీరు, ఇతర మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు, వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడేలా హార్వెస్టింగ్ పాండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణకు చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రోడ్డ ప్రభాకర్, డీఆర్‌డీఓ దామోదర్, ఎంపీడీవో తహీరా బేగమ్, తహసీల్దార్ ప్రేమ్, మండల స్పెషల్ ఆఫీసర్ నరసయ్య, సర్పంచ్ ఉప సర్పంచ్ ఏపీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# గాదెపాడు అభివృద్ధికి ఎమ్మెల్యేను కోరిన రంజిత్ కుమార్

సింగరేణి మండల అభివృద్ధి, సర్పంచుల సమస్యలపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో చర్చ



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్)** : గాదెపాడు గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు సింగరేణి మండలంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ కోరారు. ఈ మేరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మండల అభివృద్ధి పనులు, సర్పంచుల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా తన గ్రామపంచాయతీలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. రంజిత్ కుమార్ వినతిపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్పందిస్తూ సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గాదెపాడు గ్రామ పెద్దలు, నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల బాబురావు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గాంధీనగర్ గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్




**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్)** : ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గాంధీనగర్‌లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి ఈ నెల 26న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. హరికృష్ణ గురువారం తెలిపారు. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లతో పాటు జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం గణితం--భౌతికశాస్త్రం--రసాయనశాస్త్రం (ఎంపీసీ), జీవశాస్త్రం--భౌతికశాస్త్రం--రసాయనశాస్త్రం (బైపీసీ) గ్రూపుల్లోని సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష (సీఈటీ)కు హాజరై ఉండాలని సూచించారు. ప్రస్తుతం 5వ తరగతిలో 5, 7వ తరగతిలో 4, 8వ తరగతిలో 2, 9వ తరగతిలో 3 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఈ నెల 26న గాంధీనగర్‌లోని గురుకుల పాఠశాల/కళాశాలలో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరై, ఖాళీల ఆధారంగా ప్రవేశం పొందవచ్చని చెప్పారు. ప్రవేశానికి అవసరమైన ధ్రువపత్రాలను వెంట తీసుకురావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# గణేష్ నిమజ్జనాలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 24 లోకల్ గైడ్** : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టేక్రియాల్ చెరువులో జరుగుతున్నా గణేష్ నిమజ్జన తిరును జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను, భద్రతా చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని టేక్రియాల్ చెరువులో సుమారు 700కు పైగా గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే అవకాశం ఉన్నందున, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చెరువు వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అనుమతి లేని వ్యక్తులు చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసేందుకు అవసరమైన పెద్ద క్రేన్లను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చెరువు వద్ద వాటర్‌ప్రూఫ్ షామియానా ఏర్పాటు చేసి, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ వైర్లు గణేష్ విగ్రహాలకు తగలకుండా తగిన ఎత్తులో ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 24, అధిక సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున, చెరువు వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. విగ్రహాలు వరుస క్రమంలో నిమజ్జనం జరిగేలా తహసీల్దార్, పోలీస్, మున్సిపల్, ఇరిగేషన్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. భక్తులు, ప్రజలు నిమజ్జన కార్యక్రమంలో జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# హైదరాబాద్ లో సరికొత్త లెక్సస్ ఈఎస్ 350హ్ ఆవిష్కరణ...

ప్రారంభ ధర రూ.66.10 లక్షలు...




**లోకల్ గైడ్ మాదాపూర్** : లగ్జరీ కార్ల ప్రియులకు శుభవార్త.. ప్రముఖ లగ్జరీ కార్ల బ్రాండ్ లెక్సస్ ఇండియా లి తన అత్యాధునిక సెడాన్ లిసరికొత్త లెక్సస్ ఈఎస్ 350హ్ ను హైదరాబాద్ మార్కెట్లోకి విడుదల చేసింది. నగరంలోని ది వెస్టిన్ హైదరాబాద్ లో నిర్వహించిన గ్రాండ్ లాంచ్ ఈవెంట్ లో లెక్సస్ ఇండియా జోనల్ హెడ్స్ ఆశిష్ సాన్, మను శర్మ, లెక్సస్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ హర్షవర్ధన్, డైరెక్టర్ నిహారిక లు పాల్గొని కొత్త మోడల్ ను ఆవిష్కరించారు. ధర మరియు ఫీచర్లు:కొత్త లెక్సస్ ఈఎస్ 350హ్ ఎక్స్-షోరూం ధర రూ. 66.10 లక్షల నుండి ప్రారంభమవుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ లగ్జరీ సెడాన్ లి2.5 లీటర్ సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ పవర్‌ట్రెయిన్ తో రూపొందించబడింది. మెరుగైన పనితీరు, అత్యధిక ఇంధన సామర్థ్యం, విలాసవంతమైన సౌకర్యం, అత్యాధునిక సాంకేతికత మరియు లెక్సస్ ప్రత్యేకమైన క్రాఫ్ట్ మన్ షిప్ ఈ కారు ప్రత్యేకత. వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా లగ్జరీ ఇంటీరియర్, ప్రీమియం కంఫర్ట్, స్మూత్ డ్రైవింగ్ ఎక్స్ పీరియన్స్ అందించేలా ఈ మోడల్ ను తీర్చిదిద్దారు. అంతేకాకుండా ఈ మోడల్ పూర్తి ఎలక్ట్రిక్ వెర్షన్ లో కూడా అందుబాటులోకి రానున్నట్లు కంపెనీ వెల్లడించింది. టెస్ట్ డ్రైవ్ మరియు ఇతర వివరాల కోసం జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీహిల్స్ లోని లెక్సస్ హైదరాబాద్ షోరూంను సంప్రదించవచ్చు.

# అంబేద్కర్ భవనాన్ని ఎస్సీడీడీకి అప్పగించాలని కలెక్టర్ కు వినతి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 (నిర్మల్)** : నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనాన్ని ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారికి అప్పగించి, పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు సూచనల మేరకు ఆ పార్టీ నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. సుమారు రూ.5 కోట్లతో నిర్మించిన అంబేద్కర్ భవనం పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాకపోవడంతో జిల్లాలోని దళిత వర్గాల ప్రజలు భవన సేవలను పూర్తిగా పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. భవనంలో ప్రతిధ్వని నివారణ చర్యలు చేపట్టడంతో పాటు కుర్చీలు, ఏసీ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి, రంగులు వేయించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అంబేద్కర్ భవనంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని, భవన నిర్వహణ బాధ్యతలను సైతం ఎస్సీడీడీకి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. నిధులు మంజూరుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా ఉన్నందున, అధికారులు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

# హనుమకొండలో14 రాష్ట్రాల చేనేత కళా వైభవం ఒకే వేదిక పై

# ఇండియన్ సిల్క్ గ్యాలరీ ని ప్రారంభించిన గుండు సుధారాణి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్24(లోకల్ గైడ్ న్యూస్)** : హనుమకొండ, భారతీయ వస్త్ర సంప్రదాయం, కళాత్మకతకు ప్రతీకగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిలుస్తుందని, 14 రాష్ట్రాల హస్తకళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న అత్యద్భుతమైన డిజైన్లకు ఇది సరైన వేదిక అని కుడా చైర్మన్ గుండు సుధారాణి అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డు లోని అలకానంద కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటుచేసిన ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పోను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నీలిమ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు తో కలిసి గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ చేనేత, పట్టు వస్త్ర సంపదకు పుట్టినిల్లుగా నిలిచిందని, దేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన కాటన్, పట్టు వస్త్ర సంప్రదాల విశిష్టత ఉండటం భారతీయ నేత కళాకారుల అపూర్వ నైపుణ్యానికి, మన సంస్కృతి వైభవానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి చీర వెనుక నేతన్నల శ్రమ, కళాత్మకత, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం దాగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉప్పాడ, ధర్మవరం పట్టు చీరలు, తమిళనాడులోని కాంచీపురం పట్టు, కర్ణాటకలోని మైసూర్ సిల్క్, తెలంగాణలోని గద్వాల్, పోచంపల్లి ఇక్కత్, పశ్చిమ బెంగాల్‌లోని బాలుచరి, తాంతి సిల్క్, ఒడిశాలోని సంభల్పురి ఇక్కత్, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి బెనారసీ సిల్క్ వంటి దేశంలోని ప్రసిద్ధ చేనేత, పట్టు వస్త్రాలు భారతీయ నేత కళా వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని అన్నారు. ఈ అరుదైన,నాణ్యమైన వస్త్రాలను ఒకే వేదికపై నగరవాసులకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధృవీకరించిన సిల్క్ మార్క్ కలిగిన ఉత్పత్తులను మాత్రమే ప్రదర్శనలో విక్రయించడం వినియోగదారులకు నాణ్యతపై మరింత విశ్వాసాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లకుండానే భారతీయ పట్టు, చేనేత వైవిధ్యాన్ని ఒకేచోట వీక్షించి, తమకు నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేసేందుకు ఈ ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో చక్కటి అవకాశాన్ని కల్పిస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని గుండు సుధారాణి తెలిపారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఈ నెల 24వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు 5 రోజుల పాటు అలరిస్తుందని ఎక్స్‌పో నిర్వాహకులు శ్రీనివాసరావు తెలిపారు. చందేరి, మహేశ్వరి, కోట, రాజ్‌కోట్ పటోలా ఇలా వివిధ ప్రాంతాల ప్రత్యేక డిజైన్ల చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ప్రజలకు అందుబాటులో ఉంటుందని, కుటుంబ సమేతంగా వచ్చి భారతీయ చేనేత, పట్టు వస్త్రాల వైవిధ్యాన్ని వీక్షించి నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. వివాహాలు, శుభకార్యాలు, పండుగలు, ప్రత్యేక సందర్భాలకు అనువైన పట్టు చీరలు, చేనేత వస్త్రాలు, డ్రెస్సు మెటీరియల్స్, తదితర ఉత్పత్తులు విస్తృతంగా ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. అన్ని వస్త్రాలను నేరుగా నేత కళాకారులు, సహకార సంఘాలు, ప్రామాణిక తయారీదారులే ప్రదర్శిస్తుండటం వల్ల నాణ్యతతో పాటు సరసమైన ధరల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. వినియోగదారులు స్వచ్ఛమైన పట్టు వస్త్రాలను నమ్మకంగా కొనుగోలు చేసే అవకాశం కలుగుతుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగం టీపీసీసీ చేనేత విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం నాయకుడు వైద్యం రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అద్భుత అవకాశం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

కోర్టుల చుట్టూ తిరిగే పనిలేకుండా

మధ్యవర్తిత్వంతో తక్షణ న్యాయం..

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

ఆధ్వర్యంలో ఉచిత సేవలు



**పెద్దపల్లి, సెప్టెంబర్ 24 : (లోకల్ గైడ్ )** : సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం అద్భుత అవకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత పేర్కొన్నారు. గురువారం జిల్లా కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సివిల్ లేదా క్రిమినల్ కేసులైనప్పటికీ, ఇరువర్గాలు రాజీ మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవడానికి మధ్యవర్తిత్వం ఒక ఉత్తమ ప్రత్యామ్నాయ మార్గమన్నారు. పూర్వం మన పల్లెల్లో పెద్దల సమక్షంలో కూర్చుని సమస్యలను ఎలా అయితే సర్దుబాటు చేసుకునేవారో, అదే పద్ధతిలో మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను అక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కోర్టుకు వచ్చే ఇద్దరు వ్యక్తుల మనస్తత్వాన్ని, వారి సమస్యను లోతుగా అర్థం చేసుకుని, ఇరువర్గాలకు ఆమోదయోగ్యమైన రీతిలో రాజీ కుదిర్చి కేసులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యాక్సిడెంట్ కేసులకు సంబంధించి ఇన్సూరెన్స్ లేని చోట, యజమానులతో మాట్లాడి త్వరితగతిన సెటిల్మెంట్ చేసి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్యవర్తిత్వ ప్రక్రియ ద్వారా కేసులను పరిష్కరించుకోవడానికి ఎవరికీ ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఈ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. శిక్షణ పొందిన 20 మంది ప్రత్యేక అడ్వకేట్లు మధ్యవర్తులుగా అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. కోర్టుల చుట్టూ తిరిగే పనిలేకుండా మధ్యవర్తిత్వంతో తక్షణ న్యాయం పొందవచ్చని, ప్రజలందరూ సంవత్సరాల తరబడి కాలం, డబ్బు వృథా చేసుకోకుండా, న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుబాటులో ఉన్న ఈ మధ్యవర్తిత్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వంగర భవాని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్, కోర్టు సూపరింటెండెంట్ శేఖర్ తదితరులున్నారు.

# నిర్మల్ పట్టణంలోని అంబేడ్కర్ భవనాన్ని మరమ్మత్తులకు అవసరమైన నివేదికలు పంపుట గురించి

**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24** : నిర్మల్ జిల్లా కేంద్రంలో డాబిఆర్ అంబేడ్కర్ భవనాన్ని సుమారు 5 కోట్లతో నిర్మించారు. అసంపూర్తి పనులతో 2022లో ప్రారంభోత్సవం జరిపారు. సరైన వసతులు లేక ప్రారంభోత్సవం చేసినా నిర్మల్ పట్టణ, జిల్లా దళిత వర్గాల ప్రజలకు వినియోగంలోకి రాలేక, భవన సేవలను పొందలేకపోతున్నారు. భవనంలో ప్రతిధ్వని నివారణ, కుర్చీలు, ఏసీ, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించి, భవనానికి రంగులు వేయించి, తిరిగి దళిత వర్గాల ప్రజల వినియోగంలోకి తీసుకురావలసిన అవసరం ఉంది. ఇందులోనే ఎస్సీ స్టడీ సర్కిల్ను ఏర్పాటు చేయించి, నిరుద్యోగులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి, అంబేడ్కర్ భవన నిర్వహణ బాధ్యతలను సైతం ాజ ణణ గారికి అప్పగించాలని కోరుతున్నాను. ఇందుకోసం నిధులు ఇవ్వడానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు సానుకూలంగా ఉన్నందున, తమరు వెంటనే ఇందుకు ప్రణాళికలు తయారు చేయించి పంపాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

# గణనాథుడి లడ్డూకు రికార్డు ధర!

రూ.2.30 లక్షలకు దక్కించుకున్న అనూష--శరత్‌రెడ్డి దంపతులు..

వరుసగా మూడోసారి సొంతం



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 24:** ఆమనగల్లు పట్టణంలోని పోస్టాఫీస్ కాలనీలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం ఉత్కంఠభరితంగా సాగింది. గణనాథుడి లడ్డూ రూ.2 లక్షల 30 వేల రికార్డు ధర పలకడంతో వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టణానికి చెందిన కౌకుంట్ల అనూష- -శరత్‌రెడ్డి దంపతులు రూ.2.30 లక్షలకు గణేష్ లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. దీంతో వరుసగా మూడోసారి గణేష్ లడ్డూను సొంతం చేసుకున్న ఘనతను వారు దక్కించుకున్నారు. అదేవిధంగా విఘ్నేశ్వరుని ధనలక్ష్మి మాల రూ.1.71 లక్షలకు మంచుకొండ శోభారాణి--చంద్రశేఖర్ దంపతులు, ఆపిల్ కలశం రూ.70 వేలకు సారంగా అర్చన--శివకుమార్ దంపతులు వేలంలో దక్కించుకున్నారు. వేలంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, బజరంగ్ యూత్ సభ్యులు మంచుకొండ చంద్రశేఖర్, బాలస్వామి, మాకం సాయిబాబు, గుత్తి శేఖర్, శరత్‌రెడ్డి, గోరటి గిరి, చంద్రమౌళిగౌడ్, చందునాయక్, శంకర్, హరీష్, శేఖర్, రాహుల్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# కేఆర్కే కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

పెండింగ్ పనులు, మౌలిక వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** కేఆర్కే కాలనీలోని రెండు పడక గదుల ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం కేఆర్కే కాలనీలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్లలో శానిటేషన్, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, వాటిని వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట్ల తక్షణ చర్యలు చేపట్టి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 24 లోకల్ గైడ్** : కామారెడ్డి జిల్లా, బాన్సువాడలోని ఎస్.ఆర్.ఎన్.కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 29, 30 తేదీల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, శిక్షణలో చర్చించనున్న అంశాలు, జర్నలిస్టులకు అందించనున్న శిక్షణ వివరాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు, ఛైర్మన్ ఓఎస్డీ రహ్మాన్, మేనేజర్ శైలేష్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలు, అవసరాలను కూడా మీడియా అకాడమీ కార్యదర్శి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సెప్టెంబర్ 29, 30 తేదీల్లో నిర్వహించే శిక్షణలో సుమారు ఎనిమిది ముఖ్యమైన అంశాలపై నిపుణులతో జర్నలిస్టులకు శిక్షణ అందించనున్నారు. సమాచార హక్కు చట్టం, తప్పొప్పుల పరిశీలన, నేర వార్తల కవరేజ్, వార్తా కథనాల రూపకల్పన, వార్తా సేకరణ, వార్తల ప్రాధాన్యత నిర్ణయం, వాస్తవ నిర్ధారణ, మీడియా చట్టాలు--నైతిక నియమాలు, జర్నలిజంలో పాటించాల్సిన వృత్తిపరమైన ప్రమాణాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. జర్నలిజం రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని మీడియా అకాడమీ కార్యదర్శి తెలిపారు. శిక్షణ ద్వారా పొందే జ్ఞానం జర్నలిస్టులు తమ రోజువారీ వృత్తి విధుల్లో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు రోజున నిర్వహించనున్న ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మీడియా అకాడమీ కార్యదర్శి ఆహ్వానించారు. ముగింపు కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడేందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు.

# వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ రాజర్షి షా





**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24** : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం మావల మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయకుడిని జిల్లా కలెక్టర్ రాజర్షి షా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మావల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి జిల్లా కలెక్టర్ చేరుకోగా నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటేలా జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం, నిమజ్జన కార్యక్రమాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వినాయక ఉత్సవాల నిర్వాహకులు, స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: బలకమర్రి రాంరెడ్డి


# యూపీఐ ఛార్జీల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలి..సీపీఐ

-చిన్న వ్యాపారులపై భారం మోపడం తగదు..టి రామకృష్ణ




**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బందులు పడుతున్న వేళ డిజిటల్ చెల్లింపులపై అదనపు భారం మోపడాన్ని కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి టి.రామకృష్ణ డిమాండ్ చేశారు. రూ. 2 వేల పైబడిన వ్యాపార లావాదేవీలకు ఎండీఆర్ విధించడం వల్ల చిన్న, చిరు, వీధి వ్యాపారులపై అదనపు భారం పడుతుందన్నారు. ఇప్పటికే ధరలు, పన్నులతో సతమతమవుతున్న వ్యాపారులపై మరో భారం మోపడం సరికాదని, చివరకు ఈ భారం వినియోగదారులపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ ఇండియా పేరుతో ప్రజలను భారాల బాట పట్టించవద్దని, యూపీఐ వ్యవస్థను పూర్తిగా ఉచితంగా కొనసాగించాలని, చిన్న వ్యాపారులకు ఎలాంటి ఎండీఆర్ భారం లేకుండా స్పష్టమైన హామీ ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశం

-విధివిధానాలకు కసరత్తు ప్రారంభం.. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనానికి హైలెవల్ కమిటీ

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, ప్రీతం






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** తెలంగాణలో భూ పరిపాలన సంస్కరణల్లో భాగంగా అసైన్డ్ భూముల రైతులకు శాశ్వత భూ హక్కు కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగు వేశారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, యూత్ ఐకాన్ మిరియాల ప్రీతం తెలిపారు. సెక్రటేరియట్ లో జరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం హైలెవల్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ..కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అసైన్డ్ లబ్ధిదారులకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు కల్పించాలని, ఇందుకోసం కసరత్తు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారని వారు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలలో అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేయడానికి హైలెవల్ కమిటీ వేయాలని, రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ భూములు ఎవరి అనుభవంలో ఉన్నాయో తేల్చడానికి ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాలని సీఎం సూచించారన్నారు. రాష్ట్రంలో సుమారు 24.25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, అత్యధికంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 2.05 లక్షల ఎకరాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారన్నారు. ఈ నిర్ణయం అమలైతే లక్షలాది మంది పేద రైతులకు భూమిపై పూర్తి హక్కు, బ్యాంకు రుణ సౌకర్యం లభిస్తుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి రాబోయే రెండు టర్మ్ లు ముఖ్యమంత్రిగా ఉంటారని వారు ధీమా వ్యక్తం చేశారు.

# నేడు తాండూర్‌కు తీన్మార్ మల్లన్న రాక

- రాజ్యాధికారమే లక్ష్యంగా కొనసాగుతున్న పాదయాత్ర
- బీసీలకు సమాన హక్కులు దక్కాలన్నదే ప్రధాన ఎజెండా.
- పాదయాత్రలో భాగంగా తాండూర్‌లో పర్యటన



**లోకల్ గైడ్/తాండూర్:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న నేడు(శుక్రవారం )తాండూర్‌లో పర్యటించనున్నారు. తెలంగాణలో రాజ్యాధికారమే లక్ష్యంగా ఆయన చేపట్టిన పాదయాత్రలో భాగంగా తాండూర్‌కు రానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీసీలకు దక్కాల్సిన సమాన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలనే డిమాండ్‌తో పాదయాత్ర కొనసాగిస్తున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. బీసీల సమస్యలు, హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు రాజ్యాధికార సాధన లక్ష్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే పాదయాత్ర ఉద్దేశమని తెలిపారు.తీన్మార్ మల్లన్న తాండూర్ పర్యటన నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో మరింత జోష్ పెరగనుంది.

# గవర్నర్ చే విద్యార్థికి రూ.2 లక్షల నగదు అందజేత..

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పురస్కారం..

సర్కారు బడి ఎస్ఎస్సీ జిల్లా టాపరు.

**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గత ఎస్ఎస్సీ టెన్త్ విద్యార్థిని లసెట్టి శ్వేత రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.2 లక్షల నగదు పురస్కారాన్ని అందుకున్నారు. చదువుకో తెలంగాణ బహుమానం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లోని సెంచరీ కన్వెన్షన్ సెంటర్లో గురువారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నిర్వహించిన కార్యక్రమంలో ఆ విద్యార్థికి పురస్కారం డబ్బులు అందజేసి, ప్రశంసాపత్రం గవర్నర్ గురువారం మధ్యాహ్నం అందజేశారు.అరుదైన అవకాశం రావడం పట్ల జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి పి చంద్రయ్య,మండల విద్యాధికారి, బి.రాజేందర్,పాఠశాల హెచ్.ఎం గుండ రాజన్న, గ్రామ సర్పంచి వాసాల నరేష్, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ మంగ, పాఠశాల ఉపాధ్యాయులు జాడి మురళి,దాముక కమలాకర్,గోవర్ధన చారి, కొట్టే రాజన్న, ప్రకాష్ బానవత్, నరహరి శర్మ, అభినందించారు.

# ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ నూతన శాఖ ప్రారంభం

పశ్చిమ హైదరాబాద్‌లో విస్తరణకు మరో అడుగు

ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ చైర్మన్ కిరణ్ మై చేతుల మీదుగా ఘన ప్రారంభం

మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాకేష్ హాజరు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** రియల్ ఎస్టేట్ రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ పశ్చిమ హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించే దిశగా కొత్త శాఖను ప్రారంభించింది. బీహెచ్ఈఎల్ లో ఏర్పాటు చేసిన నూతన శాఖ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం సెప్టెంబర్ 22న ఘనంగా నిర్వహించారు.బీహెచ్లోని పి ఎస్ ఆర్ ప్లాజాలో, రాయల్ డైక్ బోరెంగూస్ క్యాంప్ సమీపంలో ఉదయం 10 గంటలకు జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ ప్రతినిధులు, సిబ్బంది, శ్రేయోభిలాషులు, ఆహ్వానితులు హాజరయ్యారు.పశ్చిమ హైదరాబాద్‌లో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని కొత్త శాఖను ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువగా సేవలు అందించడంతో పాటు, కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా శాఖను ప్రారంభించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, కొత్త బి హెచ్ఈఎల్ శాఖ ప్రారంభం సంస్థ ప్రస్థానంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న కస్టమర్లు, సిబ్బంది, భాగస్వాములు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు."కలిసి ఎదుగుదాం.. కలిసి సాధిద్దాం" అనే లక్ష్యంతో ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ మరింత విస్తరణ దిశగా ముందుకు సాగుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు

# మోదుగ ఆకుల విస్తర తయారీ కేంద్రం ప్రారంభం

మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. గురువారం గుడిహత్నూర్ మండలం ధారమడుగు గ్రామంలో ఓ ఎస్ ఎఫ్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మోదుగ ఆకుల విస్తర తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన యంత్రాలు, తయారీ ప్రక్రియ, మహిళా సంఘాల సభ్యులకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను ఆయన పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా లభించే మోదుగ ఆకులను సేకరించి వాటితో విస్తరాలు తయారు చేయడం ద్వారా మహిళలకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఇలాంటి ఉపాధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. మోదుగ ఆకులతో తయారు చేసే విస్తరాలు పర్యావరణహితమైనవని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ వాటిని జీవనోపాధికి అనుసంధానం చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ధారమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కుంటను సందర్శించి పరిశీలించారు. నీటి కుంట ద్వారా నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయానికి నీటి లభ్యత వంటి అంశాలపై సంబంధిత అధికారులు, గ్రామస్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టేలా నీటి వనరులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరుల సంరక్షణతో పాటు వాటి నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను వ్యవసాయ అవసరాలకు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ రవీందర్ రాథోడ్, ఈపీఆర్ శివరామ్, తహశీల్దార్ కవితారెడ్డి, స్థానిక సర్పంచ్ సీతాబాయి, సంబంధిత అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఒఖరీఫ్ సీజన్ లో జిల్లాలోని రైతులకు ధాన్యం కొనుగోలుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.శుక్రవారం జిల్లా సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు,జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని సుమారు1లక్ష 80వేల మంది రైతులకు సంబంధించి రైతు నమోదు,డిజిటల్ క్రాప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని,రైతు నమోదు ప్రక్రియను క్లస్టర్ల వారీగా చేపట్టాలని తెలిపారు.ఈ అంశాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి,ఎలాంటి పొరపాట్లు లేకుండా రైతుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు,గన్నీ సంచులు,తూకం యంత్రాలు,టార్పాలిన్లు,హమాలీలు,రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు,తేమ శాతం,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేసి,రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ,కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం,ధాన్యం సేకరణ,నిల్వలు,మిల్లులకు తరలింపు అంశాలను సమన్వయం చేయాలని,రైతులకు ధాన్యం నాణ్యత,తేమ శాతం,ప్రమాణాలు,నిబంధనలు,కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని,రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో తూకం,ధాన్యం రాక,నిల్వ,రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని,ధాన్యం లోడింగ్,అన్‌లోడింగ్,బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు,కార్మికుల లభ్యతను నిర్ధారించి,కార్మికుల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి,ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఓటరు జాబితా సమగ్ర సవరణ 2026 లో భాగంగా మ్యాపింగ్ కాని,అనామలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువపత్రాలను భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి ప్రక్రియ త్వరగా పూర్తి చేసేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లా సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా,అనర్హులు,మరణించిన వారు,ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను నిబంధనల ప్రకారం గుర్తించి అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటరు జాబితాలను పరిశీలించి,అభ్యంతరాలు,సవరణలు ఉంటే నిర్ణీత గడువులో సంబంధిత ఎన్నికల అధికారులకు తెలియజేయాలని సూచించారు.భారత ఎన్నికల సంఘం సవరించిన కార్యాచరణను రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టిలో ఉంచుకుని నిర్ణీత గడువులోగా ప్రక్రియను వేగవంతంగా,నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి,అర్హులైన ఓటర్ల పేర్లు,చిరునామా మార్పులు,మరణించిన ఓటర్లు,డూప్లికేట్ నమోదు తదితర అంశాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని,ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పార్టీల తరపున బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు.ఎస్ఐఆర్ 2026 ప్రక్రియలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు,అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు,బూత్ స్థాయి అధికారుల సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి..

ఏ.ఈ.ఓ.హరీష్.



**వాజేడు,లోకల్ గైడ్ :-** ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి గ్రామపంచాయతీ లో పార్మర్ రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ చేపట్టారు ఈ సందర్భంగా ఏ.ఈ. ఓ హరీష్ మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని దీని ద్వారానే ఎరువులు విక్రయలు,పంట కొనుగోలు పి.ఎం కిషాన్ మొదలగు ప్రతి పధకాలు దీని ద్వారానే జరుగుతాయాని ఈ సందర్భంగా రైతులకు అయన వివరించారు.ఈ కార్యక్రమం లో ఏ.ఈ.ఓ హరీష్, కార్యదర్శి గుండెబోయిన వేణు,రైతులు పాల్గొన్నారు..

## వినాయక మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పిట్టలగూడ,ధర్మియ తండా,చాకలిదాని గుట్ట తండా, మల్లాపూర్ తండాలో ప్రతిష్టించిన వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్: షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు గురువారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని పిట్టలగూడ గ్రామంలో యువ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చాకలిదానిగుట్ట తండా,ధర్మియ తండా, కొత్తూరు మండలంలోని కొత్తూరు తండాలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. యువత ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు కుమార స్వామి గౌడ్, శేఖర్ రెడ్డి,రాయికల్ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నేతలు చంద్రపాల్ రెడ్డి, జంగా నర్సింహులు, కొమ్ము కృష్ణ,తుపాకుల శేఖర్,సాలయ్య, గబ్రు నాయక్, రవి కుమార్, రాజు నాయక్, చాకలి నర్సింహులు, భాస్కర్, దయానంద్ గుప్త, అగీర్ రవి గుప్తా, జ్ఞానేశ్వర్, విఘ్నేష్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సుఖ్య నాయక్, శ్రీనివాస్, సాయిలు,వెంకట చారి,నరేష్,శ్రీను నాయక్, రూప్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# భరత్ నగర్ లో మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం

-వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తుమ్మల సునీత-పాండురంగారెడ్డి దంపతులు



**పఠాన్ చేరు, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ డివిజన్ భరత్ నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, తుమ్మల సునీత దంపతుల ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. కాలనీవాసులు, పరిసర ప్రాంతాల భక్తులు భారీగా తరలివచ్చారు. అనంతరం ఉత్సవ కమిటీ, కాలనీ పెద్దలు తుమ్మల దంపతులను శాలువా, పూలమాలల తో ఘనంగా సత్కరించారు. అన్నదానం చేసిన దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ, విఘ్నేశ్వరుని ఆశీస్సులు వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు తలారి రాములు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళగూడ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** నందిగామ మండలంలోని తాళ్ళగూడ గ్రామ సర్పంచ్ గోవింద్ గౌడ్ ఇటీవల అస్వస్థతకు గురై కోలుకున్న విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా గోవింద్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయనకు భవిష్యత్తులో సంపూర్ణ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుమార స్వామి గౌడ్, శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నేతలు చంద్రపాల్ రెడ్డి, జంగా నర్సింహులు, కొమ్ము కృష్ణ, సాలయ్య, రవి కుమార్, చాకలి నర్సింహులు, భాస్కర్, దయానంద్ గుప్త, వెంకట్ రెడ్డి, మల్లాపూర్ సాయిలు, వెంకమ్మగూడ వేణు, వెంకట చారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## 2పంటలకు సాగునీరు విడుదల చేయాలని బిఆర్ఎస్ ధర్నా.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తు,2పంటలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో గురువారం జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో 1200మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బొగ్గు సరఫరాలో నిర్లక్ష్యం చేస్తు విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తోందని ఆరోపించారు.రైతులకు సాగు సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో పాటు,2 పంటలకు అవసరమైన సాగునీటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని,పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించడం,సాగునీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి,అనిల్ జాదవ్,మాజీ మంత్రి జోగు రామన్న,మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఖానాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్,కౌశిక్ హరి,మూల రాజిరెడ్డి,నాయకులు,ప్రజాప్రతినిధులు,రైతులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యవారపేటలో ఘనంగా 'పోషణ్ మాసం' అవగాహన సదస్సు..



**వాజేడు,లొకల్ గైడ్ ప్రతినిధి :- వాజేడు మండలం :** అయ్యవారపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఈరోజు 'పోషణ్ మాసం' (జాతీయ పోషణ మాసం) అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్ వైజర్ అంజమ్మ గారి అధ్యక్షతన జరిగింది.?ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ సూపర్ వైజర్ అంజమ్మ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, మరియు కిశోర బాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు మరియు పిల్లల ఆరోగ్యానికి వాటిల్లే నష్టాల గురించి తెలియజేశారు. జంక్ ఫుడ్ మరియు బేకరీ వస్తువులకు దూరంగా ఉండాలని, ఇంట్లోనే వండిన పౌష్టికమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో అయ్యవారపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి మడకం బెనిని, మరియు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. అనిల్ కుమార్ గారు పాల్గొన్నారు. సుమారు 10 మంది గర్భిణీలు, బాలింతలు, 15 మంది అంగన్‌వాడీ టీచర్లు మరియు ఆశా వర్కర్లు (శ్రీమతి పి. శశికుమార్, శ్రీమతి ఎ. సుజాత, శ్రీమతి ఎ. సంధ్య, శ్రీమతి బి. పద్మావతి, శ్రీమతి జి. శకుంతల, శ్రీమతి టి. కృపావతి, శ్రీమతి టి. పద్మలక్ష్మి) ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ?కార్యక్రమంలో భాగంగా, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు వివిధ ఆటల పోటీలు నిర్వహించబడ్డాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయబడ్డాయి

## గణపయ్యకు ఘన వీడ్కోలు... సర్పంచ్ రంజిత్ కుమార్ ఉత్సాహం!

గాదెపాడు బొడ్రాయి సెంటర్‌లో యాదవ యూత్ ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్) :** సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని బొడ్రాయి సెంటర్‌లో యాదవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ నిమజ్జన వేడుకలు గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకల్లో గాదెపాడు గ్రామ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ పాల్గొని భక్తులతో కలిసి గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. వరసిద్ధి వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో ప్రజలు ఐకమత్యంతో పండుగలను ఆనందంగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. నిమజ్జన వేడుకల్లో యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని డోలు వాయిద్యాలు, డీజే సౌండ్ల నడుమ ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. భక్తుల జయజయధ్వానాలతో బొడ్రాయి సెంటర్ సందడిగా మారింది. నిమజ్జన కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన మార్గంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. యాదవ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో టి ఆర్ పి జెండా ఎగురావేస్తాం...



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** తెలంగాణలో ఎన్నో సంవత్సరాలుగా అగ్రవర్ణాల రెడ్డీ,రావుల పాలన సాగుతుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి అన్నారు.తెలంగాణ బహుజన రాజ్యాధికారం కొరకు తీన్మార్ మల్లన్న చేస్తున్న పాదయాత్రకు మద్దతుగా శుక్రవారం కోణంపేట నుండి నెన్నెల,బెల్లంపల్లి,తాండూరు మండల కేంద్రాల్లో బైక్ యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతు బెల్లంపల్లిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవడం వలన ప్రజలకు ఒరిగిందేం లేదని,ఎమ్మెల్యేపై స్వంత నాయకులు,కార్యకర్తలే తిరుగుబాటు చేయడం విడ్డురంగా ఉందని విమర్శించారు.మండలాల్లో ఎమ్మెల్యే పేరుతో అగ్రవర్ణాల నాయకులు దోచుకుంటున్నారని,రానున్న రోజుల్లో టీఆర్పీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధ్యక్షులు అనిల్,నెన్నెల అధ్యక్షులు మహేష్,సోషల్ మీడియా ఇంచార్జి లతీఫ్,నాయకులు నరేష్,బానేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గంగారం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ

**-చందానగర్ సీఐ, ఎస్సైలు, సిబ్బందితో కలిసి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు సైబరాబాద్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ బుధవారం చందానగర్ లోని గంగారం చెరువుకు విచ్చేశారు. ఈ సందర్భంగా చెరువు వద్ద చేసిన బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు, భక్తుల రద్దీ నియంత్రణ, లైటింగ్, క్రేన్లు, గజ ఈతగాళ్ల సన్నద్ధత తదితర ఏర్పాట్లను సీపీ స్వయంగా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట చందానగర్ సిఐ శ్రీధర్ కుమార్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి.

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు.

ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత

పెండింగ్ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** జిల్లాలో ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన అన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. గురువారం కొంగరకలాన్ లోని జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్.సి.,ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, అదనపు కలెక్టర్లు కె.కిరణ్మయి, చంద్రా రెడ్డి, డిసిపి కె.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్.సి.,ఎస్.టి అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలపై నమోదైన అట్రాసిటీ కేసుల పురోగతిని కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సమీక్షించారు. కేసుల దర్యాప్తు, బాధితులకు న్యాయం, పరిహారం చెల్లింపు తదితర అంశాల్లో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారంలో అనవసర జాప్యం జరగకుండా పోలీసు, రెవెన్యూ, సంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.



జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల నుంచి అందే ఫిర్యాదులను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలు, ఆవాస ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, విద్యా సంస్థలు తదితర మౌలిక వసతుల పరిస్థితిని అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.

అట్రాసిటీ నిరోధక చట్టం, ఇతర సంబంధిత చట్టాల అమలుపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బాధితులకు తక్షణ సహాయం, న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం, ఓవర్సీస్ స్కాలర్షిప్, కులాంతర వివాహాల ప్రోత్సాలకు సంబంధించి వివరాలను వెంటనే అందించాలన్నారు. నివేదికల ఆధారంగా నష్టపరిహారాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సంబంధించి అమలు చేస్తున్న కార్యక్రమాలు, అట్రాసిటీ కేసుల పురోగతి, పెండింగ్ సమస్యలు, పరిష్కరించిన అంశాలపై కమిషన్ చైర్మన్‌కు వివరాలు అందించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి మరియు హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని అధికారులు తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, జిల్లా డీఎంసీ సభ్యులు విజయ్ కుమార్, బి.రాజు, లక్పతి నాయక్, యాదగిరి, పి.నర్సిములు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామరావ్, ఎస్.సి డెవలప్మెంట్ అధికారి పద్మావతి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుపట్ల ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్స్, షూస్ అందజేత



**వాజేడు, లొకల్ గైడ్ ప్రతినిధి :-** వాజేడు మండలం చంద్రుపట్ల ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే యూనిఫార్మ్ మరియు షూస్ సాక్సులు, బెల్టులను గురువారం చంద్రుపట్ల సర్పంచ్ సంధ్యారాణి చేతులమీదుగా పాఠశాల కమిటీ చైర్మన్ లలిత చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచితంగా యూనిఫామ్స్,షూస్ లాంటివి అందించడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించడం అనేది విద్యార్థుల్లో పేద,ధనిక అనే భేదాలు లేకుండా సమానత్వ భావనను సూచిస్తుందని కొత్త యూనిఫార్మ్, షూస్,సాక్షులు, బెల్టులు ఇవ్వడం వల్ల విద్యార్థుల్లో నూతన ఉత్సాహం కలుగుతుందని పాఠశాలకు వెళ్లాలని ఆసక్తిని పెంచుతుందని పాఠశాల ఆవరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న సంక్షేమ పథకాలని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ విద్యా ఫలితాలను సాధించాలని సూచించారు.మా ఆహ్వానం మేరకు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న పాఠశాల కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్స్ కు , గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, గ్రామ పెద్దలకు,యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్ ఉపాధ్యాయులు నజీమ్ పాఠశాల కమిటీ చైర్మన్ గట్టి లలిత,సర్పంచ్ అనుముల సంధ్యారాణి,వార్డు మెంబర్స్ ఉషారాణి,నాగభూషణం,సమ్మయ్య,ప్రభాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగారం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ

చందానగర్ సీఐ, ఎస్సైలు, సిబ్బందితో కలిసి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు సైబరాబాద్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ బుధవారం చందానగర్ లోని గంగారం చెరువుకు విచ్చేశారు. ఈ సందర్భంగా చెరువు వద్ద చేసిన బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు, భక్తుల రద్దీ నియంత్రణ, లైటింగ్, క్రేన్లు, గజ ఈతగాళ్ల సన్నద్ధత తదితర ఏర్పాట్లను సీపీ స్వయంగా పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట చందానగర్ సిఐ శ్రీధర్ కుమార్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని సీపీ ఆదేశించారు.ဝ

## ఎమ్మెల్యే పిఎస్ఆర్ పై వ్యాఖ్యలు చేయడం అవివేకం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** గత 2రోజుల క్రితం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుపై నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురిమిల్ల వేణు,సుధమల్ల అశోక్ తేజ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత సంఘం నాయకులు తెలిపారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో గురువారం దళిత సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మంచిర్యాల ఎమ్మెల్యే 2020 సంవత్సరంలో మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సురిమిల్ల వేణుకు 2023లో మున్సిపల్ చైర్మన్ పదవి దక్కేలా సహకరించారని పేర్కొన్నారు.ఒక సాధారణ కార్యకర్తగా ఉన్న సమయంలో రాజకీయంగా ప్రోత్సహించి పదవి దక్కేలా చేసిన వ్యక్తిపైనే ఆయన విమర్శలు చేయడం సరికాదని అన్నారు.వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి,రాజకీయ భేదాలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తపరచాలని సూచించారు.తమ ఎమ్మెల్యేపై భవిష్యత్తులో ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేయకుండా సంయమనం పాటించాలని వారు హెచ్చరించారు..

మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ నూతన కార్యవర్గం..

గతంలో జరిగిన నియామకాన్ని రద్దు చేస్తు తాజాగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.మంచిర్యాల ఎమ్మెల్యే సిఫార్సు మేరకు జిల్లా అధ్యక్షులు మినహా మిగతా కమిటీని పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్ పర్సన్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా కొంగల నవీన్,కుంటాల శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శులుగా అడ్లూరి తిరుపతి,చిలుక మల్లేష్,మహంతి రంజిత్,జిల్లా కార్యదర్శులు బత్తుల వెంకటస్వామి,ఆర్నకొండ నరేష్,గజ్జెల్లి దయాకర్,శాతరాజు రమేష్,చిప్పకుర్తి లచ్చయ్య జిల్లా సంయుక్త కార్యదర్శులు లంకా భార్గవ్,అవునూరి రమేష్,జిల్లా అధికార ప్రతినిధి మడిపెల్లి స్వామి,సోషల్ మీడియా ఇంఛార్జి సిర్రా దివాకర్,దండేపల్లి మండల అధ్యక్షులు ఆరేపల్లి రమేష్,లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు లింగంపల్లి వెంకటేశం,లక్షెట్టిపేట్ టౌన్ అధ్యక్షులు గుత్తికొండ శ్రీధర్,మంచిర్యాల అధ్యక్షులు పత్తి తిరుపతి,హాజీపూర్ మండల అధ్యక్షులు,జాడి విజమ్,నస్పూర్ అధ్యక్షులు పండుగ శ్రీనివాస్ లను నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఎస్సీ సెల్ కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## రాగం సుజాత యాదవ్ పుణ్యస్మరణ కార్యక్రమానికి ఆహ్వానం

-సెప్టెంబర్ 27న నల్లగండ్లలో పెద్దలకు బియ్యం పంపిణీ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రముఖ సామాజిక సేవకురాలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితమైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్ పర్సన్ దివంగత రాగం సుజాత యాదవ్ పుణ్యస్మరణ సందర్భంగా పెద్దలకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. 2026 సెప్టెంబర్ 27, ఆదివారం, ఉదయం 11:30 గంటలకు, సహపంక్తి భోజనం మధ్యాహ్నం 12:30 గంటలకు, స్థలం: క్లబ్ హౌస్, వర్టెక్స్ కింగ్సన్ పార్క్ విల్లాస్, నల్లగండ్ల, శేరిలింగంపల్లి, నా సహధర్మచారిణి పవిత్ర ఆత్మకు నివాళులు అర్పించే ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని కోరుతున్నానని రాగం నాగేందర్ యాదవ్, కుటుంబ సభ్యులు ఆత్మీయ ఆహ్వానం పలికారు.

## రిమ్స్ అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా

రూ.5 లక్షల పరిహారం, ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాలు



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** ఇంద్రవెల్లి మండలం గిన్నెర గ్రామానికి చెందిన షేకు భాయి దంపతుల శిశువు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందడం పట్ల ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విషాదకర ఘటనతో తీవ్రంగా కలత చెందిన బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం చెక్కు అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు ఆదేశించారు. రిమ్స్ ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని, బాధిత కుటుంబాలకి అండగా ఉంటామని ఎమ్మెల్యే గారు తెలిపారు.

## గణేష్ నిమజ్జనోత్సవానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారికి ఆహ్వానం



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు నిర్మల్: నిర్మల్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు (24-09-2026) బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారిని సాదరంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా (25-09-2026) నిర్వహించనున్న గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమానికి హాజరై, కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారిని ఆహ్వానించారు.గణేష్ నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు, తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసేలా అధికారులను సూచించాలని ఎమ్మెల్యే గారికి కమిటీ సభ్యులు కోరారు.

## పోరాట వీరుడు పోతుగంటి పోశెట్టి నివాళి గీతం ఆవిష్కరణ.




**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** కమ్యూనిస్టు నాయకుడు,స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సాయుధ పోరాట వీరుడు పోతుగంటి పోశెట్టి నివాళి గీతాన్ని గురువారం స్థానిక సీపీఐ పట్టణ కార్యాలయంలో ఆయన కుమారుడు పోతుగంటి అశోక్ ఆవిష్కరించారు.పోశెట్టి 45వ వర్ధంతిని పురస్కరించుకుని తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతు బెల్లంపల్లిలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాది వేయడంలో పోశెట్టి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.పార్టీని బెల్లంపల్లికి తీసుకురావడంతో పాటు నాయకులను తీర్చిదిద్ది,కార్యకర్తలను సమీకరించి పార్టీని బలోపేతం చేశారని తెలిపారు.ఆయన నాయకత్వంలో బెల్లంపల్లిలో సీపీఐ కంచుకోటగా ఎదిగిందన్నారు.ఆసిఫాబాద్ సమితికి 3సార్లు ఉపాధ్యక్షుడిగా,ఒకసారి అధ్యక్షుడిగా,చాకేపల్లికి వరుసగా 4సార్లు ఏకగ్రీవ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించి ప్రజల మనిషిగా వారి గుండెల్లో నిలిచిపోయారని గుర్తుచేశారు.ఆయన పోరాట జీవితం,ప్రజా సేవ,కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన చేసిన కృషిని భావితరాలకు పరిచయం చేసే ఉద్దేశంతో ఈ నివాళి గీతాన్ని రూపొందించినట్లు గీత రచయిత పోతుగంటి భరత్ రుషి తెలిపారు.పోరాట యోధుడిగా ఆయన ప్రదర్శించిన స్ఫూర్తి,ప్రజా నాయకుడిగా అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి,పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్,గుండా చంద్రమాణిక్యం,అక్కెపల్లి బాపు,దాసరి తిరుపతిగౌడ్,బొంకురి రామచందర్,స్వామిదాస్,ఇనుముల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.'

## మృతుల కుటుంబాలను పరామర్శించి, బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** ఇంద్రవెల్లి మండలం ముత్తునూర్ గ్రామానికి చెం దిన గంటలవారు గణేశ్ గారు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇంద్రవెల్లి గ్రామ సర్పంచ్ రాథోడ్ మోహన్ గారు కంటి ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమైకుంట గ్రామానికి చెందిన వికాస్ పవర్ గారు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఝర్సన్‌పటార్‌కు చెందిన సీనియర్ నాయకులు సోంకాంబ్లే గారి భార్య మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే గారు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## నగల కోసంవృద్ధురాలిని హత్య చేసిన నిందితుడి అరెస్ట్..




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** నగల కోసంవృద్ధురాలిని హత్య చేసిన నిందితుడితో సహా బంగారు ఆభరణాలు విక్రయించేందుకు సహకరించిన మరో ఇద్దరి అరెస్ట్ చేసి,నిందితుల నుండి 4 గ్రాముల బంగారు ఆభరణాలు,1500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్ తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామానికి చెందిన మేకర్తి మల్లక్క తన ఇంట్లో ఒంటరిగా నివసించేదని,మృతురాలు ఒంటరిగా నివసిస్తున్న విషయాన్ని ఆమెకు సమీప బంధువైన మేకర్తి ధనుంజయ్ గమనించాడు.మద్యం సేవించడంతో పాటు తన వ్యక్తిగత అవసరాల కోసం డబ్బు అవసరం కావడంతో మృతురాలి వద్ద ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలించాలని నిందితుడు పథకం వేసినట్లు దర్యాప్తులో వెల్లడైందని పేర్కొన్నారు.అయితే మృతురాలు తనకు బంధువు కావడంతో తనను గుర్తించే అవకాశం ఉందని భావించి ఆమెను హత్య చేసి బంగారు ఆభరణాలు దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు.ఈ క్రమంలో ఆగష్టు 30రాత్రి సుమారు10:30గంటల సమయంలో మృతురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ప్రధాన నిందితుడు ఆమె ఇంట్లోకి ప్రవేశించి,అక్కడ ఉన్న బండరాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడని,అనంతరం మృతురాలి వద్ద ఉన్న బంగారు చెవి కమ్మలను తీసుకుని,బీరువాను పగలగొట్టి ఇతర విలువైన వస్తువుల కోసం వెతికాడు.మృతురాలి మృతదేహాన్ని ఎవరు గుర్తించకుండా ఉండేలా మరో గదిలో వంట చెరకు కోసం మృతురాలు తెచ్చుకున్న కర్రలతో కప్పి అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు.ఈ మేరకు బూరుగూడ గ్రామానికి చెందిన మేకర్తి ధనుంజయ్,నామేవత్ ప్రవీణ్,రాపర్తి మహేష్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.ఈ కేసును వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఆసిఫాబాద్ డీఎస్పీ బి అశోక్,ఆసిఫాబాద్ టౌన్ సిఐ బి రవికుమార్,ఏఎస్ఐ భోజ గౌడ్,కానిస్టేబుల్ లు ప్రేమ్ కుమార్ ,శేషారావు,సాగర్ లను ఎస్పి అభినందించారు.

## వికారాబాద్ ఎంఎస్‌పి (మాదిగ సమైక్య) జిల్లా అధ్యక్షురాలిగా కేశపల్లి సునీత రాములు మాదిగ నియామకం

– నూతన అధ్యక్షురాలిని శాలువాతో ఘనంగా సన్మానించిన మాజీ అధ్యక్షురాలు పుష్పారాణి మాదిగ



**లోకల్ గైడ్ వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవన్ లో మాదిగ సమైక్య (ఎంఎస్‌పి) వికారాబాద్ జిల్లా నూతన అధ్యక్షురాలిగా కేశపల్లి సునీత రాములు నియమితులయ్యారు. ఎంఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆశయాలకు అనుగుణంగా, మాదిగ సమైక్య జిల్లా మాజీ అధ్యక్షురాలు పుష్పారాణి ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు పుష్పారాణి, నూతన అధ్యక్షురాలు సునీత రాములును శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ--- సమాజంలో ఎంఎస్‌పి ఆశయాల సాధనకు, మాదిగ సామాజిక వర్గ హక్కుల పరిరక్షణ మరియు సాధనకు సునీత రాములు నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఎస్‌పి, మహిళా సమైక్య నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షురాలు సునీత రాములుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పద్మా రెడ్డి సులోచన మంజుల రెడ్డి సువర్ణ సుశీల యాదమ్మ లలిత లక్ష్మమ్మ లక్ష్మి హేమలత స్వరూప నిర్మల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందుబాటులో వసతి గృహం ఏర్పాటు

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** విద్యారంగ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ఇందులో భాగంగా విద్యార్థుల సౌకర్యార్థం షెడ్యూల్ కులాల సంక్షేమ వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డిసిపి ఎ భాస్కర్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,మండల తహసిల్దార్ వనజా రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు,డిసిసి ప్రతినిధి రఘునాథ్, చెన్నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తివారి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు షెడ్యూల్ కులాల విద్యార్థుల సంక్షేమం దిశగా 1కోటి 81లక్షల



రూపాయల సిఎస్ఆర్ నిధులతో వసతి గృహ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.చెన్నూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని,1కోటి 50లక్షలలతో జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.అదేవిదంగా మండలంలోని సోమనపల్లి గ్రామంలో 200కోట్లతో 2వేల 500మంది విద్యార్థులకు వసతి కల్పించేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా చెన్నూరు ప్రాంతంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,కోటపల్లి మండలంలో సైతం షెడ్యూల్ కులాల వసతి గృహ ఏర్పాటుకు చర్యలు తీసుకు ంటున్నామని తెలిపారు.మందమర్రి ప్రాంతంలోని భూములలో సింగరేణి సంస్థ సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,రామకృష్ణాపూర్ సమీప ప్రాంతాల ప్రజల కోసం మందమర్రి మండల కేంద్రంలో 50పడకలతో ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఆర్ కె ఓసి లో నూతన గని ఏర్పాటుకు కృషి చేస్తున్నామని,మండల కేంద్రంలోని సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో జర్మనీ భాష నేర్పించి విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 70కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ముందుగా జిల్లా కలెక్టర్,మండల తహసిల్దార్ తో కలిసి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు,విద్యా బోధన పరిసరాలను పరిశీలించారు.ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి వసతుల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు బ్యాగులు,షూస్ పంపిణీ చేశారు.

## చిమిర్యాలలో ఘనంగా గణనాథుని నిమజ్జనం

రూ.1.51 లక్షలకు లడ్డూ వేలం.. దక్కించుకున్న ధోనురు సంజీవరెడ్డి--పూలమ్మ దంపతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24, నారాయణపూర్, (లోకల్ గైడ్) :** యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం చిమిర్యాల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన శ్రీ దోనూరు సంజీవరెడ్డి--పూలమ్మ దంపతులు రూ.1,51,000లకు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. వేలం కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు సుర్వి కిరణ్, ఆరుట్ల రాజు, కేసని రమేష్, సుర్వి నరేష్, ఆరుట్ల కిరణ్, మండల్లోజు శ్రీకృష్ణాచారి, పెంబళ్ల వెంకటేష్, మరి సాయి, మల్లేపల్లి సతీష్‌రెడ్డి, మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల భక్తిశ్రద్ధలు, యువత ఉత్సాహంతో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి.

## పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో 'పెరటి కోళ్ల పెంపకం'పై మూడు రోజుల శిక్షణ ముగింపు.

గ్రామీణ యువత, మహిళలకు పెరటి కోళ్ల పెంపకం మంచి ఆదాయం -విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ ఎం. కిషన్ కుమార్.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): గ్రామీణ యువత, మహిళలకు పెరటికోళ్ల పెంపకంతో మంచి ఆదాయం పొందవచ్చునని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్ విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ ఎం. కిషన్ కుమార్ తెలిపారు. రాజేంద్ర నగర్ విస్తరణ విభాగం, రైతు శిక్షణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 'పెరటి కోళ్ల పెంపకం' పై మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఘనంగా గురువారం ముగిసింది. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన 'విజయ వాహిని ఛారిటబుల్ ట్రస్ట్' సమన్వయంతో ఎంపిక చేసిన సుమారు 30 మంది ఎస్సీ, ఎస్టీ మహిళా యువ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు ఈ శిక్షణ అందించారు. ?ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విస్తరణ విభాగ సంచాలకులు డాక్టర్ ఎం. కిషన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువత, మహిళలకు పెరటి కోళ్ల పెంపకం ఒక చక్కటి ఆదాయ వనరులన్నారు. శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయాన్ని ఆర్జించవచ్చునన్నారు. కుటుంబానికి ఆర్థిక భరోసాతో పాటు పోషకాహార భద్రత కూడా లభిస్తుందని ఆయన తెలిపారు. పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. మాధురి మాట్లాడుతూ గ్రామీణ మహిళలు సరికొత్త నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం సమృద్ధి సాధించడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రశంసా పత్రాలను (సర్టిఫికెట్లు) అందజేశారు. గత మూడు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కోళ్ల విభాగ శాస్త్రవేత్తలు డా. దైద కృష్ణ, డా. హనుమంతరావు, డా. అనిల్ పవన్, డా. పురుషోత్తం, డా. శ్రీలత తదితరులు అభ్యర్థులకు కోళ్లలో మేలైన జాతులు ఆధునిక యాజమాన్య పద్ధతులు, దాణా తయారీ, వ్యాధి నిరోధక టీకాలు, జీవ భద్రతా చర్యలపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. ?ఇక్కడ నేర్చుకున్న శాస్త్రీయ మెళకువలతో సొంతంగా కోళ్ల పెంపకం యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదుగుతామని, అలాగే తమ గ్రామంలోని ఇతర రైతులకు కూడా వీటిపై అవగాహన కల్పిస్తామని శిక్షణార్థులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రైతు శిక్షణ కేంద్రం అధికారిణి డా. పి. అమరేశ్వరి సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

## భూక్తాపూర్ గ్రామంలోని గణేష్ మండల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పంచాయతీ కార్యాలయం ఆవరణలోనీ పంచాయతీ రాజ్ గణేష్ మండల్, భుక్తాపూర్ లోని యువశక్తి గణేష్ మండల్ లలో ప్రతిష్టించిన వినాయకుడినీ దర్శించుకొని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, డీపీఓ రమేష్, డిఎల్పిఓ ఫణిందర్, పంచాయతీ కార్యదర్శులు, నిర్వాహకులు, భక్తులు, ఇతర అధికారులు, తదితరులు.

## గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకున్న

బినిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 (నిర్మల్)నిర్మల్, :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్మల్ పట్టణంలోని వివిధ గణేష్ మండపాలను శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ప్రశాంతంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు....ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వయోవృద్ధుల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ విడుదల



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 24 :** ఈ నెల 24 నుండి అక్టోబర్ 1 వరకు నిర్వహించనున్న వయోవృద్ధుల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను, వయోవృద్ధుల చట్టం - 2007 కు సంబంధించిన పుస్తకాలను గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, వయోవృద్ధుల సమైక్య ప్రతినిధులు దేవిదాస్ దేశ్పాండే, రామ్ కులకర్ణి, నర్సింలు, సత్యనారాయణ, జగదీష్, సత్యనారాయణ, తదితరులు.

## ఈ నెల 26న ఐలమ్మ జయంతి వేడుకలు

చాకలి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రావుల సుదర్శన్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్24(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ,బహుజన చాకలి ఐలమ్మ ఫౌండేషన్, రజక మిత్రమండలి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో భద్రకాళి చెరువు సమీపంలో లక్ష్మీనరసింహస్వామి గుడి వద్ద వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలను ఈనెల 26 శనివారం రోజున నిర్వహించడం జరుగుతుందనీ రావుల సుదర్శన్ తెలిపారు. గురువారం హనుమకొండ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాకలి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రావుల సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సమాజంలో అన్ని వర్గాల వారిని ఐక్యం చేసి బడుగు బలహీన వర్గాలను సంఘటితం చేసి ఉద్యమ పోరాటంలో ముందు నిలిచిన మహా వనితగా చాకలి ఐలమ్మ ప్రసిద్ధి గాంచిందన్నారు. భద్రకాళి దేవస్థానం ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందు వరుసలో పోట్లాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, భూమికోసం భుక్తి కోసం రజాకారుల నుండి విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఈనెల 26న ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. పాలడుగుల ఆంజనేయులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట అటి మనస్ఫూర్తిగా తీసుకొని బీసీ హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి చేయాలి అన్నారు. ఈనెల నిర్వహించే చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలలో బీసీ వాదులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, కూరపాటి వెంకట్ నారాయణ, కుడా మాజీ చైర్మన్ ఎస్ సుందర్ రాజు యాదవ్, మాజీ కార్పొరేటర్ తోట వెంకన్న, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్పొరేటర్లు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమానికి బీసీ సంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీకటి వీరస్వామి, నాగపురి సంతోష్ కుమార్, మాజీ కార్పొరేటర్ కానుగంటి శేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా ఇన్‌చార్జ్‌గా తులసి కళ్యాణి



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్24 (లోకల్ గైడ్ న్యూస్) :** జనగామ జిల్లా బిజెపి మహిళా మోర్చా ఇన్చార్జిగా తులసి కళ్యాణి ని నియమించినట్లు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా తులసి కళ్యాణి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, మహిళలను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేస్తూ, పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.తన పై నమ్మకంతో బీజేపీ మహిళా మోర్చా జనగామ జిల్లా ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించిన మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డికి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కి, తన నియామకానికి సహకరించిన హనుమకొండ బీజేపీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డికి,రాష్ట్ర నాయకురాలు రావు పద్మ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గురవయ్య మృతికి పువ్వాడ సంతాపం



**కారేపల్లి, సెప్టెంబర్ 24 (లోకల్ గైడ్ న్యూస్ ) :** జిల్లా రవాణా శాఖ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వల్లభనేని రామారావు తండ్రి వల్లభనేని గురవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం విశ్వనాథపల్లిలోని గురవయ్య నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గురవయ్య భార్య తులిశమ్మ, కుమారులు వల్లభనేని రామారావు, వల్లభనేని చందర్‌రావు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వెంయ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, నాయకులు కూరాకుల వలరాజు, తాతా వెంకటేశ్వర్లు, సూరపురెడ్డి రవీందర్‌రెడ్డి, వీరు నాయక్, లక్ష్మణ్ నాయక్, దేవభక్తిని కిషోర్, వెంకయ్య, శ్రీనివాసరావు, సురేష్, వీరేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## మద్దలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు

గర్భిణీలు, బాలింతలు మునగాకు, పోషకాహారం తీసుకోవాలి

చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు అంగన్‌వాడీ విద్యే లెస్స : సూపర్‌వైజర్ సునాలిని



**నార్పల,సెప్టెంబర్ 24 :** నార్పల మండలం మద్దలపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి (సీడీపీఓ) భారతి ఆదేశాల మేరకు 'పోషణ మాసోత్సవాలు' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునాలిని హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన తల్లులను ఉద్దేశించి సూపర్‌వైజర్ మాట్లాడుతూ.. పోషణ మాసోత్సవాల సందర్భంగా "మన అంగన్‌వాడీ – మన బాధ్యత" అనే ప్రధానాంశంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్త, పాఠశాల ఉపాధ్యాయులు, పొదుపు సంఘాల సభ్యులు మరియు పాఠశాల పిల్లల తల్లులతో కలిసి 'అంగన్‌వాడీ మేనేజ్‌మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కమిటీ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి గర్భవతి, బాలింత సరైన పోషకాహారం తీసుకోవాలని, ముఖ్యంగా నిత్యం మునగాకును ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పూర్వ ప్రాథమిక విద్యా (ప్రీస్కూల్) పిల్లలకు ప్రతిరోజూ తాజాగా వండిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ.. ప్రతి బిడ్డా మానసికంగా, శారీరకంగా బలంగా ఎదగాలంటే అంగన్‌వాడీ కేంద్రంలో ఆటపాటలతో నేర్పించే విద్య ఎంతో దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుహాసిని, శైలజ, సహాయకురాలు (హెల్పర్) కిష్టమ్మతో పాటు గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు, కిశోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొడి చెత్త ఇవ్వండి.. అదనపు ధరతో నిత్యవసర సరుకులు, బహుమతులు పొందండి!

విజయదశమి సందర్భంగా నార్పల మండలంలో ప్రత్యేక ఆఫర్

సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 22 వరకు అవకాశం: ఎంపీడీవో పిలుపు




| వరుస సంఖ్య | వస్తువు పేరు | మొత్తము (ఒక కిలో) | పెంచిన మొత్తము (ఒక కిలో) |
|---|---|---|---|
| 1 | ఇనుము | 20 | 25 |
| 2 | పేపర్లు | 15 | 20 |
| 3 | పుస్తకములు | 10 | 15 |
| 4 | అట్టపెట్టెలు | 10 | 15 |
| 5 | ప్లాస్టిక్ బాటిల్స్ | 20 | 25 |
| 6 | గాజు బాటిల్స్ | 2 | 7 |
| 7 | స్టీల్ వస్తువులు | 40 | 45 |
| 8 | అల్యూమీనియం | 120 | 125 |
| | ఇతరములు | | |

పంచాయతీ అభివృద్ధి అధికారి ..................... గ్రామ పంచాయతీ

ఐ. మమతాదేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నార్పల మండలం, మండల ప్రజా పరిషత్, నార్పల

**నార్పల,సెప్టెంబర్ 24 :** నార్పల మండల వ్యాప్తంగా ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడంతో పాటు వారిని ప్రోత్సహించేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ప్రతిరోజూ 'స్వచ్ఛ రథం' ఒక గ్రామ పంచాయతీకి వెళుతుందని,ఆ రథంలో నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.గ్రామాల్లోని ప్రజలు తమ ఇళ్లలో చేరిన పొడి చెత్తను ఆ రథానికి అమ్మి, దానికి బదులుగా అంతే విలువ గల నిత్యవసర సరుకులను తీసుకోవచ్చని వివరించారు.దసరా పండుగను పురస్కరించుకుని సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 22వ తేదీ వరకు ఒక ప్రత్యేక ఆఫర్ అమలు చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఈ నిర్ణీత కాలంలో ప్రతి పొడి చెత్తపై కిలోకు 5 రూపాయలు అదనంగా పెంచి దానికి సమానమైన విలువ గల సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ ప్రత్యేక రాయితీ ఆఫర్ నార్పల మేజర్ పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న 'గ్రీన్ షాప్' (హరిత దుకాణం) లో కూడా వర్తిస్తుందని స్పష్టం చేశారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 10 కిలోల కన్నా ఎక్కువ పొడి చెత్తను అమ్మిన వారిని ప్రత్యేకంగా గుర్తించనున్నారు.వారి పేర్లతో లక్కీ డిప్ (డ్రా) నిర్వహించి, ప్రతి పంచాయతీలో ముగ్గురు విజేతలను ఎంపిక చేస్తారు. ఆ ముగ్గురికి గ్రామ పంచాయతీ వారి తరపున ఆకర్షణీయమైన బహుమతులను అందజేయడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు.మండలంలోని గ్రామ ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,తమ గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చుకోవాలని ఎంపీడీవో కోరారు.

## బద్వేల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ, ముగ్గురికి తీవ్ర గాయాలు



వైఎస్సార్ కడప జిల్లా, బద్వేల్: జాతీయ రహదారి-67పై మడకలవారిపల్లె సమీపంలో గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బండల లోడుతో నెల్లూరు వైపు వెళుతున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ పట్నం భాస్కర్ (40), తండ్రి కొండన్న, ప్రొద్దుటూరు మండలం చౌడూరు గ్రామానికి చెందినవాడు. అదే గ్రామానికి చెందిన తలసారి రమణయ్య (50) కూడా తీవ్రంగా గాయపడ్డాడు. అలాగే లారీ డ్రైవర్ యు. గురవయ్య, చాపాడు మండలం పల్లవోలు గ్రామానికి చెందినవాడు కూడా గాయపడ్డాడు.గాయపడిన ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్లోబల్ దిగ్గజాలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ ఫోకస్.. పెట్టుబడుల కోసం వ్యూహాత్మక అడుగులు



మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో గ్లోబల్ దిగ్గజ కంపెనీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఉన్న అపారమైన వనరులు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సానుకూల విధానాలను వివరిస్తూ గురువారం పలు పెద్ద పెద్ద కంపెనీల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు సాధించేందుకు ఆయన కృషి చేస్తున్నారు. సంస్థల ప్రతినిధులతో జరిగిన ఈ చర్చలు పాజిటివ్‌గా ముగియడంతో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌కు భారీ ఎత్తున ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏపీని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చడమే ధ్యేయంగా ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటన చురుగ్గా సాగుతోంది. రాష్ట్రంలో ఉన్న అపారమైన వనరులు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సానుకూల విధానాలను వివరిస్తూ గురువారం పలు దిగ్గజ కంపెనీల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. అగ్రికల్చర్, ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఆగ్రో కెమికల్స్ రంగాలకు చెందిన పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. సిస్కో: విశాఖలో ఇంజనీరింగ్ సెంటర్ డేటా సెంటర్ల వాల్యూ చైన్‌ను రాష్ట్రానికి ఆకర్షించే దిశగా సిస్కో ఇండియా ఎండీ హరీశ్ కృష్ణన్‌తో కూడా మంత్రి నారా లోకేశ్ చర్చించారు. రాష్ట్రంలో ఖజూ సర్వర్లు, రౌటర్ల తయారీ కేంద్రంతో పాటు విశాఖలో గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అయితే హరీశ్ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామన్నారు.

## దసరా సంబరం - స్వచ్ఛత అంబరం: సెప్టెంబర్ 24 నుండి స్వచ్ఛ రథం ప్రత్యేక డ్రైవ్!

**పొడి చెత్తపై కేజీకి రూ. 2 అదనపు ధర; లక్కీ డ్రా ద్వారా ఆకర్షణీయ బహుమతులు**

**అనంతపురం జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్చాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పిలుపు**

**నార్పల,సెప్టెంబర్ 24 :** విజయదశమి పండుగను పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 24 వరకు "దసరా సంబరం – స్వచ్ఛత అంబరం" పేరుతో స్వచ్ఛ రథం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుండి అన్ని మండలాల్లో స్వచ్ఛ రథాల ద్వారా పొడి చెత్తను సేకరించి,ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించే వినూత్న కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు.గ్రామాలను శుభ్రంగా,ఆరోగ్యంగా,కాలుష్య రహితంగా ఉంచడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.ప్రజలు తమ ఇళ్లలో వచ్చే పొడి చెత్తను భద్రపరిచి,నెలకు ఒకసారి వచ్చే స్వచ్ఛ రథానికి ఇచ్చి లబ్ధి పొందుతున్నారు.స్వచ్ఛ రథం వచ్చే రోజును గ్రామాల్లో దండోరా ద్వారా తెలియజేస్తున్నారని,ప్రజలు పంచాయతీ కార్యదర్శి లేదా హరిత రాయబారులను (గ్రీన్ అంబాసిడర్) అడిగి కూడా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. పొడి చెత్తను బయట గుజరీ అంగళ్లలో ఇస్తే కేవలం డబ్బులు మాత్రమే వస్తాయని,కానీ స్వచ్ఛ రథానికి ఇస్తే నాణ్యమైన సరుకులు రావడంతో పాటు గ్రామం శుభ్రపడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఇప్పుడు స్వచ్ఛ రథాల ద్వారా థర్మాకోల్, పాత చెప్పులు, చిన్న ప్యాకెట్లు (సాచెట్స్), ప్లాస్టిక్ కవర్లు, పాత బట్టలు, ఇనుము మొదలైన 30కి పైగా రకాల పొడి చెత్తను సేకరించి, వాటిని శాస్త్రీయ పద్ధతిలో విసర్జించే (డిస్పోజల్) ఏర్పాట్లు చేస్తోంది.దసరా పండుగ సందర్భంగా ప్రజలు తమ ఇళ్లు,దుకాణాలు,సంస్థలను శుభ్రం చేసుకొని, పనికిరాని వస్తువులను స్వచ్ఛ రథానికి ఇవ్వాలని సీఈవో కోరారు.ఈ ప్రత్యేక డ్రైవ్ నెల రోజులలో ప్రతి కేజీ పొడి చెత్త పరిమాణంపై 2 రూపాయలు అదనంగా ఇవ్వాలని స్వచ్ఛ రథం నిర్వాహకులను ఆదేశించారు.అంతేకాకుండా,ఎక్కువ పొడి చెత్త ఇచ్చిన వారిని గుర్తించి ప్రతి గ్రామ పంచాయతీలో లక్కీ డ్రా ద్వారా ప్రత్యేక బహుమతులు అందజేస్తామన్నారు.పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కమిషనర్ ఆదేశాలు,జిల్లా కలెక్టర్ మార్గదర్శకాల మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), డిప్యూటీ ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు,స్వచ్ఛ రథం నిర్వాహకుల ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో విద్యా సంస్థలు, వాణిజ్య సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు (ఎన్జీవోలు), ప్రభుత్వ కార్యాలయాలు, స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు,యువత, ప్రజాప్రతినిధులు,ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ దసరా సంబరాలు స్వచ్ఛతతో అంబరాన్ని తాకేలా విజయవంతం చేసి,అనంతపురం జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పిలుపునిచ్చారు.

## అమెరికా ద్వంద్వ ప్రమాణాలు.. రష్యా విషయంలో భారత్‌పై ఆంక్షలు.. బెలారస్‌తో పొటాష్ ఒప్పందం




అమెరికా చెప్పే మాటలకు.. చేతలకు పొంతనే ఉండదు. అగ్రరాజ్యానికి దాని ప్రయోజనాలే ముఖ్యం. బెదిరింపులు, బ్లాక్ మెయిల్ ద్వారా అన్ని దేశాలను తన దారికి తెచ్చుకునే ప్రయత్నాల్లో అమెరికాది అందవేసిన చేయి. తాజాగా, ఇది మరోసారి నిరూపితమైంది. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేసే భారత్ వంటి దేశాలపై భారీగా సుంకాలు విధించే బిల్లుకు అమెరికా ఆమోదం వేసింది. ఇదే సమయంలో రష్యాకు మిత్రదేశమైన బెలారస్ నుంచి ఎరువుల కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద్వంద్వ వైఖరి మరోసారి బట్టబయలైంది. రష్యా చమురు కొనుగోలుచేయొద్దని భారత్‌కు చెబుతోన్న ట్రంప్.. మాస్కో మిత్రదేశమైన బెలారస్‌తో ఎరువుల ఒప్పందం చేసుకోవడం గమనార్హం. రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించే బిల్లుపై ట్రంప్ సంతకం చేసిన విషయం తెలిసిందే. దీంతో డొనాల్డ్ ట్రంప్, ఆయన యంత్రాంగం ద్వంద్వ ప్రమాణాలు, కపటత్వం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా వ్యవసాయ రంగానికి అత్యంత కీలకమైన పొటాష్ అవసరాలలో 85 శాతం కెనడా నుంచి దిగుమతి చేసుకుంటోంది. అయితే, కెనడాతో ఇటీవల ట్రంప్ విభేదాల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.కెనడా కంటే చాలా తక్కువ ధరకే బెలారస్ నుంచి పొటాష్‌ను కొనుగోలు చేయడానికి ఒక భారీ ఒప్పందం దిశగా తాము పనిచేస్తున్నామని, ఇది అమెరికా రైతులకు గొప్ప శుభవార్త అని ట్రంప్ తనదైన శైలిలో గొప్పగా ప్రకటించారు. కానీ, భారత్‌కు కూడా బెలారస్ పొటాష్ ప్రధాన సరఫరాదారు కావడంతో అమెరికా ఒప్పందం న్యూఢిల్లీపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ రకమైన ద్వంద్వ ప్రమాణాలపై దౌత్య వర్గాల్లో ఇప్పటికే తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. రష్యా ఇంధనం విషయంలో భారత్‌పై ఒత్తిడి తెస్తూ.. మరోవైపు బెలారస్‌తో పొటాష్ ఒప్పందానికి సిద్ధపడటంలో వైరుధ్యాన్ని అమెరికా మాజీ అధికారి, ఆసియా విశ్లేషకుడు ఇవాన్ ఫీగెన్‌బామ్ ఎత్తిచూపారు.

## చట్టాల నుంచి జవాబుదారీతనం వరకు.. దేశ పాలనలో పార్లమెంటు పాత్ర ఏంటి



భారత పార్లమెంట్ చట్టాల రూపకల్పన, ప్రభుత్వ జవాబుదారీతనం, రాజ్యాంగ సవరణలకు విస్తృత ఏకాభిప్రాయం అవసరమని వివరిస్తుంది. 2026లో లోక్‌సభ స్థానాల పెంపు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు సాధారణ మెజారిటీతో ఆమోదం పొందలేదని, రాజ్యాంగ సవరణకు (ఆర్టికల్ 368) 2/3వ వంతు మెజారిటీ తప్పనిసరని ఉదాహరణగా చూపింది. కేవలం స్వల్ప మెజారిటీ ప్రభుత్వాలు దేశ మౌలిక వ్యవస్థను మార్చకుండా పార్లమెంట్ ఎలా రక్షిస్తుందో ఇది స్పష్టం చేస్తుంది.భారత పార్లమెంట్ అంటే కేవలం బిల్లులపై ఓటింగ్ జరిగే వేదిక కాదు. ప్రజల తరఫున చట్టాలను రూపొందించడం, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, దేశంలోని భిన్న ప్రాంతాలు-వర్గాల అభిప్రాయాలకు ప్రాతినిధ్యం కల్పించడం, ముఖ్యంగా దేశ మౌలిక నిబంధనల్లో మార్పులు చేసేటప్పుడు విస్తృతమైన అంగీకారాన్ని నిర్ధారించడం దాని కీలక ఉద్దేశాల్లో భాగం.2026 ఏప్రిల్‌లో జరిగిన ఒక కీలక పరిణామం ఈ విషయాన్ని స్పష్టంగా చూపించింది. లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్యను 543 నుంచి 850కి పెంచడంతో పాటు, నియోజకవర్గాల పునర్విభజన (ఐవశ్రీఅఎఖ్‌అశీఅ), మహిళల రిజర్వేషన్‌ను అమలు చేయడానికి మార్గం సుగమం చేసే రాజ్యాంగ 131వ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ప్రస్తుతం లోక్‌సభలో 543 మంది సభ్యులు ఉన్నారు. ప్రతిపాదన ఆమోదమైతే గరిష్ఠ సంఖ్య 850కి చేరేలా రాజ్యాంగంలో మార్పు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు.

298 ఓట్లు వచ్చినా ఎందుకు ఓడిపోయింది?

ఏప్రిల్ 17న లోక్‌సభలో బిల్లుపై ఓటింగ్ జరిగింది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా.. 298 మంది అనుకూలంగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. సాధారణ బిల్లు అయితే అనుకూల ఓట్లు ఎక్కువగా ఉండటంతో అది ఆమోదం పొందే అవకాశం ఉండేది. కానీ ఇది సాధారణ బిల్లు కాదు. రాజ్యాంగ సవరణ బిల్లు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ప్రకారం ఇలాంటి బిల్లుకు సభలో హాజరై ఓటు వేసిన సభ్యుల్లో కనీసం మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. 528 మందిలో ఆ సంఖ్య 352. అయితే అనుకూలంగా 298 ఓట్లు మాత్రమే రావడంతో బిల్లు అవసరమైన సంఖ్య కంటే 54 ఓట్లు తక్కువగా ఉండి ఓడిపోయింది. ఇదే ఘటన పార్లమెంటరీ వ్యవస్థలోని ఒక ముఖ్యమైన అంశాన్ని తెలియజేస్తుంది: మెజారిటీ ఉండటం, రాజ్యాంగాన్ని మార్చేందుకు అవసరమైన మెజారిటీ ఉండటం రెండూ ఒకటే కాదు.

పార్లమెంట్‌లో రెండు సభలు ఎందుకు?

భారతదేశానికి సంబంధించిన చట్టాలు తయారయ్యే ప్రదేశమే పార్లమెంట్. దీనికి రెండు సభలు ఉంటాయి. ఒకటి లోక్‌సభ; ఇందులో సభ్యులను సాధారణ పౌరుల ప్రత్యక్ష ఓట్ల ద్వారా ఎన్నుకవుతారు. మరొకటి రాజ్యసభ. ఇందులో సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎంపిక చేయబడతారు. తద్వారా రాష్ట్రాలకు కూడా తమ గళాన్ని వినిపించే అవకాశం ఉంటుంది. అందువల్ల కేంద్ర స్థాయిలో తీసుకునే నిర్ణయాల్లో ప్రజలతో పాటు రాష్ట్రాల ప్రయోజనాలు కూడా ప్రతిబింబించేలా వ్యవస్థ రూపొందించడం జరిగింది.సాధారణ చట్టాల విషయంలో మామూలుగా అయితే సాధారణ మెజారిటీ సరిపోతుంది. అయితే రాజ్యాంగ సవరణ వంటి కీలక అంశాలకు అధిక స్థాయి అంగీకారం అవసరం. దీనివల్ల ఒక ప్రభుత్వం తక్కువ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వెంటనే దేశ మౌలిక రాజ్యాంగ వ్యవస్థను సులభంగా మార్చకుండా అడ్డుకట్ట పడుతుంది.

ఈ బిల్లు వెనుక అసలు అంశం ఏమిటి?

2026లో ప్రతిపాదించిన ప్యాకేజీలో మూడు కీలక అంశాలు ఉన్నాయి. లోక్‌సభ గరిష్ఠ సభ్యుల సంఖ్యను 850కి పెంచడం, తదుపరి నియోజకవర్గాల పునర్విభజనకు జనాభా ఆధారాన్ని మార్చడం, 2023లో ఆమోదించిన మహిళల కోసం 33 శాతం రిజర్వేషన్ అమలుకు మార్గం సుగమం చేయడం ఇందులో ఉన్నాయి. ప్రతిపాదిత పునర్విభజనలో జనాభా ఆధారంగా రాష్ట్రాల మధ్య సీట్ల పంపిణీలో మార్పులు రావచ్చని విశ్లేషణలు సూచించాయి. ఉదాహరణకు, ప్రస్తుత సంఖ్యే కొనసాగితే తమిళనాడు సీట్లు 39 నుంచి 32కు, కేరళ సీట్లు 20 నుంచి 15కు తగ్గే అవకాశం ఉండగా.. ఉత్తరప్రదేశ్ 80 నుంచి 89కు, బిహార్ 40 నుంచి 46కు పెరగవచ్చని నిపుణులు విశ్లేషించారు. దీంతో దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధిత్వం, జనాభా నియంత్రణకు చేసిన ప్రయత్నాలకు రాజకీయ ప్రాతినిధ్యంలో ఎలాంటి ప్రభావం ఉంటుందనే అంశంపై చర్చ జరిగింది. మరోవైపు, జనాభా ప్రాతిపదికన సీట్లను పునర్విభజించడం ప్రతి ఓటుకు సమాన ప్రాతినిధ్య విలువ ఉండేలా చేయడంలో భాగమని ప్రతిపాదనకు మద్దతుదారులు వాదించారు.

పార్లమెంట్ పని ఓటింగ్‌తోనే ముగియదు

పార్లమెంట్‌లో బిల్లులు ఆమోదించడం ఒక ముఖ్యమైన పని మాత్రమే. ప్రశ్నోత్తరాల సమయం, చర్చలు, పార్లమెంటరీ కమిటీలు, ప్రభుత్వ ఖర్చుల పరిశీలన వంటి అనేక మార్గాల ద్వారా ప్రభుత్వం తన నిర్ణయాలను వివరించాల్సి ఉంటుంది. పార్లమెంటరీ కమిటీలు బిల్లులను మరింత లోతుగా పరిశీలించి సూచనలు చేయగలవు. సభలో జరిగే చర్చలు, ప్రశ్నలు, సమాధానాలు అధికారిక రికార్డులోకి వస్తాయి. అంటే ప్రజల తరఫున ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించే వ్యవస్థ కూడా పార్లమెంటే. అందుకే 298 ఓట్లు వచ్చినా రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడం కేవలం ఓటింగ్‌లో వచ్చిన సంఖ్యల కథ కాదు. దేశ రాజ్యాంగ వ్యవస్థలో మార్పు చేయాలంటే సాధారణ మెజారిటీకి మించిన విస్తృత అంగీకారం అవసరమనే సూత్రానికి ఇది ఒక ఉదాహరణ.కానీ కొన్ని నిర్ణయాలు రోజువారీ వ్యవహారాల కంటే చాలా పెద్దవిగా ఉంటాయి. రాజ్యాంగ సవరణ అటువంటి వాటిలో ఒకటి. రాజ్యాంగం అనేది కేవలం మరొక సాధారణ చట్టం మాత్రమే కాదు. ఇది ప్రతీ ఇతర చట్టం తప్పనిసరిగా పాటించాల్సిన నియమావళి. ఒక ప్రభుత్వం కేవలం స్వల్ప మెజారిటీతో ఆ నియమావళిని తిరగరాయగలిగితే, అతి కష్టం మీద ఎన్నికల్లో గెలిచిన ఒక పార్టీ దేశ మౌలిక స్వరూపాన్నే మార్చేయగలదు. ఆ తర్వాత వచ్చే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని తిరిగి యథాతథ స్థితికి తీసుకురాగలదు. ఏదీ ఎప్పటికీ స్థిరపడినట్లుగా అనిపించదు.మొత్తానికి, పార్లమెంట్ ఉద్దేశం ప్రభుత్వం కోరుకున్న ప్రతి నిర్ణయాన్ని వేగంగా ఆమోదించడం కాదు. చిన్న మెజారిటీతో వచ్చిన ప్రభుత్వం కూడా పెద్ద నిర్ణయం తీసుకునే ముందు విస్తృతమైన రాజకీయ అంగీకారాన్ని ఎదుర్కోవాల్సిందే అన్నది భారత పార్లమెంటరీ వ్యవస్థలోని ముఖ్యమైన రక్షణ వ్యవస్థ.

## 11ఏళ్ల తర్వాత అమెరికాలో అడుగుపెట్టిన షీ జిన్‌పింగ్‌కు డొనాల్డ్ ట్రంప్ అరుదైన స్వాగతం..!



చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అమెరికా పర్యటనకు ట్రంప్ అరుదైన స్వాగతం పలికారు. సాధారణ ప్రొటోకాల్‌కు భిన్నంగా విమానాశ్రయానికే వచ్చి జిన్‌పింగ్‌ను ఆహ్వానించారు. వాణిజ్యం, తైవాన్ వంటి అంశాలపై ఉద్రిక్తతలు కొనసాగుతున్నా, ఈ ఉన్నత స్థాయి స్వాగతం అమెరికా-చైనా సంబంధాలపై అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోంది. టెక్ దిగ్గజాలతో విందు, మెలానియా పాత్ర ఈ పర్యటనకు ప్రాముఖ్యతనిస్తున్నాయి.చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మూడు రోజుల అధికారిక పర్యటన కోసం అమెరికా చేరుకున్నారు. వాషింగ్టన్ సమీపంలోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో ఆయనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ స్వయంగా స్వాగతం పలికారు. సాధారణంగా విదేశీ నేతలకు వైట్‌హౌస్‌లో స్వాగతం పలికే అమెరికా అధ్యక్షుడు.. ఈసారి విమానాశ్రయానికే వెళ్లి జిన్‌పింగ్‌ను ఆహ్వానించడం అరుదైన ప్రొటోకాల్‌గా నిలిచింది.11 ఏళ్లకు పైగా విరామం తర్వాత షీ జిన్‌పింగ్ అమెరికాలో అధికారిక పర్యటనకు వచ్చారు. అమెరికా-చైనా సంబంధాల్లో వాణిజ్యం, కృత్రిమ మేధస్సు, తైవాన్, భద్రత, ఇరాన్ తదితర అంశాలపై ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ పర్యటన జరుగుతోంది. జిన్‌పింగ్‌తో పాటు ఆయన భార్య పెంగ్ లియువాన్ కూడా అమెరికాకు వచ్చారు. రన్‌వేపై రెడ్ కార్పెట్, సైనిక గౌరవ వందనం, మిలిటరీ బ్యాండ్‌తో ఘన స్వాగత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సెప్టెంబర్ 24న వైట్‌హౌస్‌లో అధికారిక స్వాగత కార్యక్రమం, రోజ్ గార్డెన్‌లో సైనిక గౌరవ కార్యక్రమం, సాయంత్రం స్టేట్ డిన్నర్ జరగనుంది. ఈ పర్యటనలో మెలానియా ట్రంప్ పాత్ర కూడా ప్రత్యేకంగా కనిపిస్తోంది. వైట్‌హౌస్ విడుదల చేసిన వివరాల ప్రకారం, జిన్‌పింగ్--పెంగ్ దంపతుల పర్యటనకు సంబంధించిన కార్యక్రమాల్లో మెలానియా నేరుగా భాగస్వామ్యం అయ్యారు. ఆమెతో పాటు పెంగ్ లియువాన్‌కు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. కాగా, గురువారం (సెప్టెంబర్ 24) జరిగే విందుకు టెక్ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. జెఫ్ బెజోస్, సుందర్ పిచాయ్, ఎలాన్ మస్క్, సామ్ ఆల్ట్‌మన్, జెన్సన్ హువాంగ్, మైఖేల్ డెల్ తదితరుల పేర్లు అతిథుల జాబితాలో ఉన్నాయి. అమెరికా-చైనా మధ్య కీలక అంశాలపై చర్చలు జరగనున్న నేపథ్యంలో షీ పర్యటనకు ఈ స్థాయిలో స్వాగతం, అధికారిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\